



ESTD: 1999
www.voodayam.com

# వుదయం




హైదరాబాద్ | 18-04-2026 శనివారం | సంపుటి : 27 | సంచిక : 46 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal
Follow us on

# హోర్ముజ్ ఓపెన్



● అన్ని వాణిజ్య నౌకల రాకపోకలను అనుమతిస్తాం : ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ
● కాల్పుల విరమణ అమలులో ఉన్నంత వరకు జల సంధి తెరిచే ఉంటుందని ప్రకటన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 :** ప్రపంచంలోని చమురు, వంటగ్యాస్ తదితర ఇంధనాల రవాణా నౌకల్లో గణనీయమైన భాగం ప్రయాణం చేసే అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ పూర్తిగా తెరిచింది. ఇజ్రా యెల్, లెబనాన్ మధ్య కాల్పుల విర మణ ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతోనే ఇరాన్ ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకొని ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెను ముప్పును తొలగించినట్లైంది. ఇప్పటికే హోర్ముజ్ దిగ్బంధనం వల్ల దేశ దేశాల్లోని చమురు, వంటగ్యాస్ నిల్వలు అడుగంటిపోయి ప్రజలు హాహాకారాలు చేస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు తొలగిపోయాయి. అమెరికా, ఇజ్రాయెల్ లు తనపై ఏకపక్షంగా యుద్ధం ప్రకటించడంతో వాటిని ధీటుగా ఎదురుకునే

మిగతా 2లో

# వీగిన 131వ సవరణ బిల్లు

● మిగతా రెండు బిల్లులను కూడా వెనక్కి తీసుకున్న ఎన్‌డిఎ ప్రభుత్వం ● మహిళల కోటాకు సంబంధించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై జరిగిన ఓటింగ్ ● అవసరమైన మూడింట రెండు వంతుల (326) ఓట్లు సాధించుకోలేకపోయిన బిల్లు ● డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల బిల్లుల ఉపసంహారణ ● మహిళల కోటా బిల్లును పార్లమెంట్ గతంలోనే ఆమోదించినందున కొత్తగా మరో బిల్లు అవసరం లేదని భావించిన కాంగ్రెస్ తదితర ప్రతిపక్షాలు ● 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ కు, మహిళల కోటాకు ససేమిరా అన్న విపక్షానికి విజయం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (వుదయం బ్యూరో) :** శుక్రవారం నాడు రాత్రి 8 గంటల వరకు జరిగిన లోక్ సభ సమావేశాల్లో ఎన్ డిఎ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళ కోటాకు సంబంధించిన 131 వ రాజ్యాంగ సవరణ బిల్లు ఓటింగ్ లో వీగిపోయింది. బిల్లుపై 528 మంది సభ్యులు ఓటు వేయగా అనుకూలంగా 298, ప్రతికూలంగా 230 ఓట్లు పడ్డాయి. అయినా రాజ్యాంగ సవరణ నిబంధనల ప్రకారం మూడింట రెండు

మిగతా 2లో



# మహిళల బిల్లు మళ్లీ ఎందుకు?

● ఇంతకు ముందు ఆమోదించిన దానినే అమలు చేయొచ్చు
● లేదా పాత బిల్లును రద్దుచేసి కొత్త దానిని తీసుకురండి
● ఈ బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్ర పటాన్ని మార్చివేసే ప్రయత్నం జరుగుతోంది
● కులగణన జరుగుతోందని అమిత్ షా చెప్పారు, దాంతో సంబంధం లేకుండా డీలిమిటేషన్ ఎందుకు చేస్తున్నారు ● న్యాయ వ్యవస్థలో ఇతర కీలక రంగాల్లో ఒబిసిలు, దళితుల ప్రాతినిధ్యం ఎక్కడ ఉంది? ● దేశ అత్యున్నత బ్యూరోక్రసీలో వీరి పాత్ర స్వల్పం
● ఒబిసిలకు అధికారం ఇచ్చేందుకు బిజెపి సిద్ధంగా లేదు
● దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలను అది గౌరవించడం లేదు

లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (వుదయం బ్యూరో) :**

మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే మహత్తర ఆశయంతో మరో బిల్లును తీసుకవచ్చిన ప్రధాని మోడీ ప్రభుత్వం ఆ ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్నే మార్చివేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అందుకోసమే మహిళల బిల్లుతోపాటు నియోకవర్గాల పునర్విభజన బిల్లుకుకూడా ఆమోదం పొందే ఆలోచన చేశారు. వాస్తవానికి మహిళల బిల్లు ఇంతకముందే పార్లమెంట్ ఆమోదం పొందింది. దానిని అమలు చేస్తే సరిపోతుంది అని లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విమర్శించారు. 131వ రాజ్యాంగ సవరణ, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై చర్చ సందర్భంగా లోక్ సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ విమర్శ చేశారు. ఈ సందర్భంగా డీమానిటైజేషన్ ఇంద్రజాలికుడు, ఆపరేషన్ సిందూర్ ఇంద్రజాలికుడు అని ప్రధాని మోడీని పరోక్షంగా విమర్శించినందుకు రాహుల్ గాంధీపై బిజెపి సభ్యులు తీవ్రంగా విమర్శించారు. రాహుల్ వ్యాఖ్యలను సభ రికార్డుల నుంచి తొలగిస్తున్నట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ప్రధానిని రాహుల్ అవమానిస్తున్నాడని వెంటనే క్షమాపణ చెప్పాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మరో మంత్రి కిరణ్ రిజుజు డిమాండు చేశారు. బిజెపి ప్రభుత్వం ఒబిసిలకు అన్యాయం చేస్తున్నదని వారికి అధికారంలో భాగం ఇచ్చేందుకు అది సిద్ధంగా లేదని కుల గణన వల్ల తన ప్రాబల్యం తగ్గిపోతుందన్న భయం ఆ పార్టీకి పట్టుకున్నదని రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే దక్షిణాది రాష్ట్రాలను, ఈశాన్య రాష్ట్రాలను, ఇతర చిన్న రాష్ట్రాలను బిజెపి గౌరవించడం లేదని రాహుల్ అన్నారు.

# కాళేశ్వరం పర్యవేక్షణ కమిటీ

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మరమ్మతులు పరిష్కార మార్గాల అన్వేషణ కోసం కల్నల్ పరీక్షిత్‌మెహ్రా కన్వీనర్ గా ఏర్పాటు



**హైదరాబాద్, ఏప్రిల్17 (వుదయం ప్రతినిధి) ;** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని కీలక బ్యారేజీల పునరుద్ధరణపై తెలంగాణ ప్రభుత్వం వేగం పెంచింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు, శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు భారీ కసరత్తును ప్రారంభించింది. ఇందులో భాగంగా పనుల సమన్వయం, పర్యవేక్షణ కోసం ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. నీటిపారుదల, టన్నెలింగ్ నిపుణుడు, రిటైర్డ్ ఆర్మీ అధికారి కల్నల్ పరీక్షిత్ మెహ్రా కన్వీనర్‌గా ఈ కమిటీని ఏర్పాటు చేశారు. మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులను సమన్వయం చేయడం, నిర్ణీత కాలవ్యవధిలో ప్రాజెక్టును తిరిగి వినియోగంలోకి తీసుకురావడం ఈ కమిటీ పని. వారానికి రెండుసార్లు సమావేశమై పురోగతిని ఈ కమిటీ సమీక్షిస్తుంది. ప్రతిరోజూ జరిగే పనులపై రోజువారీ పురోగతి నివేదికలను సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది.

**ఈనెల 30 లోపు కసరత్తు పూర్తి..** వర్షాకాలం ప్రారంభం కాకముందే కీలకమైన పరీక్షలు పూర్తి చేయాలని ప్రభుత్వం డెడ్ లైన్ విధించింది. బ్యారేజీల పునాదుల పటిష్టతను తెలుసుకోవడానికి మే 30వ తేదీ లోపు జియో టెక్నికల్, జియో ఫిజికల్ పరీక్షలు పూర్తి చేయాలని ఆదేశించారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సిడ్బ్యూసి), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సూచనలు, అనుమతుల మేరకు మాత్ర మే ఈ మరమ్మతు పనులు సాగనున్నాయి. ముందుగా అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి, మేడిగడ్డను పాక్షికంగానైనా వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది.

# 30 లక్షల టన్నుల బియ్యం సేకరించండి

**5 శాతం నూకతో బాయిల్డ్ రైస్ సరఫరాకు సిద్ధం**
**పాత బకాయిలు రూ.1,468.96 కోట్లు విడుదల చేయండి**
**పోషకాహార బియ్యం పంపిణీని పునఃప్రారంభించండి**
**కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి**



బాయిల్డ్ రైస్ సరఫరాకు సంబంధించి సీఎం, రాష్ట్ర మంత్రి చేసిన ప్రతిపాదనకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి సూత్రప్రాయంగా ఆమోదం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (వుదయం బ్యూరో) :** యాసంగి పంటకు సంబంధించి తెలంగాణ నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటీ) బాయిల్డ్ రైస్ సేకరించాలని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో ధాన్యం యాసంగి పంట బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుకూలమని వారు కేంద్ర మంత్రికి తెలియజేశారు. గత ఆరు యాసంగి సీజన్లలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుందన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం, రాష్ట్ర మంత్రి, కేంద్ర మంత్రి జోషిని ఆయన నివాసంలో శుక్రవారం ఉదయం కలిశారు. దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్‌కు భారీ డిమాండ్ ఉన్నందున సరఫరా పెంచాలని ఇటీవల కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం అధికారులు సూచిం చిన విషయాన్ని రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. తెలంగాణలో ఈ యాసంగి సీజన్‌లో 90 ఎల్ఎంటీ ధాన్యం ఉత్పత్తి అవుతుందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. తెలంగాణలో పండే యాసంగి ధాన్యం బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుకూలంగా ఉంటుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఈ నేపథ్యంలో యాసంగి పంటకు సంబంధించిమొత్తం 30 ఎల్ఎంటీ బాయిల్డ్ రైస్ (5 శాతం నూకతో), 5 ఎల్ఎంటీ రా రైస్ (10 శాతం నూకతో) సరఫరా చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలియజేశారు. 2014–15 వర్షాకాలం పంట అదనపు లెవీ సేకరణకు సంబంధించిన రూ.1,468.94 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశంలోనే వరి ధాన్యం ఉత్పత్తి, సేకరణలో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు తాము చెల్లింపులు చేస్తున్నామని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలియజేశారు.

మిగతా 2లో

# జూన్ 2లోగా పీఆర్సీ అమలు చేయాలి

● ప్రభుత్వానికి ఉద్యోగుల జేఏసీ అల్టిమేటం
● ఎంప్లాయిస్ టీచర్స్ అండ్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 17 (ఎఎంఎస్) :** తెలంగాణ ఉద్యోగులందరికీ జూన్ రెండో తేదీ నాటికి పీఆర్సీ అమలు చేయాలని ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వోడ్నాల రాజశేఖర్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ అండ్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మండల, డివిజన్ కేంద్రాల్లో వినతి పత్రాలు సమర్పించారు. ఈ క్రమంలో జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆర్డీవో రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులను వెంటనే అమలు చేయాలన్నారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలని, పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 ఏండ్లు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలని, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# విద్యుత్ శాఖలో సమ్మె విరమణ

**ఆర్టిజన్ల జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి వెల్లడి**
**ప్రజలను మెప్పించే పనులు చేయాలి: డిప్యూటీ సీఎం భట్టి**



**హైదరాబాద్, ఏప్రిల్17 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్రంలో ఆర్టిజన్లు సమ్మె విరమించుకున్నారు. ట్రాన్స్కో సీఎండి తో మా సమస్యల పై చర్చించేందుకు డిప్యూటీ సీఎం ఆదేశించిన నేపథ్యంలో వెంటనే సమ్మె విరమించాలని నిర్ణయించినట్టు ఆర్టిజన్ల జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ఆర్టిజన్ల జేఏసీ నాయకులు డిప్యూటీ సీఎంతో సమావేశమయ్యారు.

మిగతా 2లో

# కొత్తగా 79 డయాలసిస్ కేంద్రాలు

● అదనంగా 416 పడకలు
● ప్రతి 25 కిమీకు ఒక సెంటర్ ఉండేలా ప్రణాళిక

**హైదరాబాద్, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్రంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మెరుగైన చికిత్స అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 79 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అలాగే ప్రస్తుతం ఉన్న డయాలసిస్ కేంద్రాల్లో పడకల సంఖ్యను పెంచనుంది.మారుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాల నుంచి కిడ్నీ రోగులు డయాలసిస్ కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయి. అందుకే తెలంగాణ ప్రభుత్వం ప్రతి 25 కిలోమీటర్ల దూరానికి ఒక కేంద్రం ఉండేలా ప్లాన్ చేస్తోంది. కొత్త డయాలసిస్ కేంద్రాలకు సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కొత్త డయాలసిస్ సెంటర్లను పీపీపీ (ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో) పద్ధతిలో 'హబ్ అండ్ స్పోక్' మోడల్‌లో నిర్వహించనున్నారు. ఈ డయాలసిస్ కేంద్రాలకు హైదరాబాద్‌లోని నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులు మెయిన్ హబ్‌లుగా ఉంటాయి. క్లినికల్ రివ్యూ, టెక్నికల్ గైడెన్స్ అందిస్తాయి. కొత్త డయాలసిస్ కేంద్రాలు ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ఆసిఫాబాద్ వంటి మారుమూల ప్రాంతాలలో ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 416 బెడ్‌లు అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు. ఇలా ఒక్కో కేంద్రంలో 5 నుంచి 10 వరకు డయాలసిస్ యంత్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ 79 డయాలసిస్ సెంటర్లను బోధనాసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్నారు.

మిగతా 2లో



ఢిల్లీలో శుక్రవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్న ఎపికి చెందిన టిడిపి ఎమ్మెల్యే పరిటా సునీత సహా ఆ పార్టీకి చెందిన ఇతర మరికొంత మంది మహిళ ఎమ్మెల్యేలు, ఎంపిలు

# తేజస్విపై కేసుకు అవకాశం లేదు

**ఈ విషయంలో న్యాయపరమైన సలహా తీసుకుంటాం**
**ఆయనపై చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం నుంచి ఫిర్యాదు అందింది : డీజీపీ శివధర్ రెడ్డి**



2

# కాళేశ్వరం బ్యారేజీ పునరుద్ధరణ పనులు వేగవంతం

**నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ తో**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ**

**వానాకాలం నాటికి పరీక్షలు**

**న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) :** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ పునరుద్ధరణ పనులను పూర్తిగా శాస్త్రీయ విధానంలో, పారదర్శకంగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ అనిల్ జైన్ తో భేటీ అయ్యారు. బ్యారేజీల రిపేర్లు, పునరుద్ధరణకు సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న కార్యాచరణ ప్రణాళిక ను చర్చించారు. గతంలో జరిగిన లోపాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తీసుకుంటున్న ముందు జాగ్రత్తలు వివరించారు. అన్ని కోణాల్లో నిపుణుల ఆధ్వర్యంలో ప్రస్తుత పరీక్షలు చేపడుతున్న తీరుపై ఎన్ డీఎస్ ఏ ఛైర్మన్ సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలోనే తాను స్వయంగా బ్యారేజీలను సందర్శన కు వస్తానని చెప్పారు. బ్యారేజీల పునరుద్ధరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే నిపుణుల సంస్థలను ప్రభుత్వం నియమించిందని వివరించారు. డిజైనింగ్, టెస్టింగ్ సంస్థలు రంగంలోకి దిగాయి. డిజైన్లకు ముందు అవసరమైన పరీక్షలు, అధ్యయనాలను సీడబ్ల్యూపీఆర్ఎస్ సంస్థ చేస్తున్నారు. ఇందులో భాగంగా బ్యారేజిల పునరుద్ధరణ కోసం జీపీఆర్ (గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్)స్కానింగ్, డ్రోన్ సర్వేలు, బోర్ హోల్స్ , జియోటెక్నికల్ , జియోఫిజికల్ పరీక్షలతో భూమి, అక్కడ నిర్మాణాల సామర్థ్యం ఎలా ఉందో తెలుసుకో నున్నారు.

**సమన్వయం కోసం ప్రత్యేక కమిటీ**

వివిధ సంస్థల మధ్య సమన్వయం కోసం ప్రభుత్వం సెంట్రల్ కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో ఇరిగేషన్ శాఖ అధికారులు, సీడబ్ల్యూపీఆర్ఎస్ ప్రతినిధులు , డిజైనింగ్ సంస్థ ప్రతినిధులు, ఇతర టెక్నికల్ ఏజెన్సీల సభ్యులు ఉన్నారు. పరీక్షలు సకాలంలో జరిగేలా చూడడం.. అవసరమైన డేటా సమయానికి అందించడం, అన్ని ఏజెన్సీలతో సమన్వయం చేసుకోవడం ఈ కమిటీ చూసుకుంటుంది. ఈ ప్రక్రియ అంతా సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా కొనసాగేందుకు, కేంద్ర స్థాయి నిపుణుల పర్యవేక్షణ కూడా ఉండే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అవసరమైతే ప్రత్యేక సాంకేతిక నిపుణుల బృందాన్ని కూడా ఇందులో చేర్చే అవకాశముంది.

**అన్ని కోణాల్లో విశ్లేషణ..** ప్రస్తుతం బ్యారేజీల ఫౌండేషన్, కట్ ఆఫ్ వాల్ పరిస్థితులు ఎలా ఉన్నాయో అంచనా వేయనున్నారు. అన్ని రకాల పరీక్షల ఫలితాలు వచ్చిన తర్వాత, ఇప్పుడున్న నిర్మాణ లోపాలు గుర్తించి... పూర్తి సమాచార విశ్లేషణ ఆధారంగా వాటికి అనుగుణంగా పునరుద్ధరణ పనులకు డిజైనింగ్ సంస్థ కొత్త డిజైన్లు సిద్ధం చేస్తారు. ఈ డిజైన్లను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కి పంపించి.. వాళ్ళు ఇచ్చే సూచనలు మార్గదర్శకాలకు అనుగుణంగా పునరుద్దరణ పనులకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.

**వానాకాలం ముందే పరీక్షలు ..** రానున్న మూడు నాలుగు నెలల్లో (వర్షాకాలం ముందు) అన్ని పరీక్షలు పూర్తి చేసి, డిజైన్లు సిద్ధం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. వర్షాకాలం తర్వాత పునరుద్ధరణ పనుల ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుంది.

**దీర్ఘకాలిక మనుగడ లక్ష్యం..** పునరుద్ధరణ పనులు పూర్తిగా శాస్త్రీయ ప్రమాణాల ప్రకారం అమలు చేసి, భవిష్యత్తులో 50 నుంచి 100 ఏళ్ల పాటు బ్యారేజీలు సురక్షితంగా భద్రంగా ఉండేలా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**బ్యారేజీలను శాస్త్రీయ పద్ధతుల్లో**

**బాగు చేస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

గత ప్రభుత్వం లోపాల వల్ల దెబ్బతిన్న మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను శాస్త్రీయ పద్ధతుల్లో బాగు చేయడమే తమ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకోసం ఎన్ డీఎస్ ఏ, సీడబ్ల్యూపీఆర్ఎస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ఐఐటీ ముంబయిలోని నిపుణుల సహ కారంతో అత్యాధునాతన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ నెలాఖరులోగా భూసార పరీక్షలు పూర్తి చేసి, వర్షాకాలం తర్వాత శాశ్వత మరమ్మతులు చేపట్టేలా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. పారదర్శకత కోసం ప్రత్యేక కో ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేశామన్న ఉత్తమ్... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా బ్యారేజీలను క్షేత్రస్థాయిలో పర్యటి స్తారని వెల్లడించారు.

# విద్యుత్ శాఖలో సమ్మె విరమణ

మొదటి పేజీ తరువాయి

తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులతో చర్చలకు అనుమతించిన డిప్యూటీ సీఎంకు ఆర్టిజన్ల జేఏసీ కన్వీనర్ సాయిలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలను మెప్పించే పనులు చేయాలి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఉద్యోగులు ప్రజలను మెప్పించే పనులు చేయాలి**

సమ్మెపై బ్యాన్ ఉన్నదని తెలిసి, వేసవిలో విద్యుత్తు డిమాండ్ పీక్ స్థాయిలో ఉంటుంది ఈ సమయంలో అకస్మాత్తుగా సమ్మెకు వెళ్లడం సరైనది కాదని డిప్యూటీ సీఎం తెలిపారు. చర్చల ద్వారానే సమస్యల పరిష్కారం జరుగుతుందని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా తెలిపారు. ఆర్టిజన్ల సమస్యలపై మానవీయ కోణంలో ప్రజా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలిపారు. విద్యుత్ సంఘాల నేతలు ఎప్పుడు వచ్చినా ప్రభుత్వం చర్చలు చేస్తుంది, వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు పోతుందని జేఏసీ నాయకులకు డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఆర్థిక భారం లేకుండా మానవీయ కోణంలో పరిష్కరించగలిగే సమస్యలపై ఆర్టిజన్ల జేఏసీతో ట్రాన్స్కో సిఎండి చర్చలు జరుపుతారు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా తెలిపారు. ఈ చర్చల్లో ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఆర్టిజన్ల కో చైర్మన్లు చంద్రారెడ్డి, శ్రీధర్ గౌడ్, చందర్ సింగ్ ఠాకూర్, వైస్ చైర్మన్ సంతోష్, కోశాధికారి ప్రశాంత్ పాల్గొన్నారు.

# కొత్తగా 79 డయాలసిస్ కేంద్రాలు

మొదటి పేజీ తరువాయి

అలాగే ఇప్పటికే ఉన్న 67 డయాలసిస్ సెంటర్లలో అదనంగా మరో 155 మెషిన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న డయాలసిస్ సెంటర్లతో పాటుగా, బెడ్లు అదనంగా ఏర్పాటు చేస్తే రోగులు నిరీక్షణ సమయం తగ్గుతుందని, ఎమర్జెన్సీ కేసుల్లో త్వరగా వైద్యం అందించే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. కొత్త డయాలసిస్ సెంటర్ల ఏర్పాటుకు టీజీఎంఎస్ఐడీసీ ద్వారా టెండర్ల ప్రక్రియను వెంటనే చేపట్టాలని అధికారుల్ని ఆదేశించారు. తెలంగాణలో డయాలసిస్ సెంటర్లు హబ్, స్పోక్ విధానంలో కొనసాగుతున్నాయి. మొత్తం మీద కొత్త డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుతో కిడ్నీ రోగులకు ఊరట దక్కనుంది. అలాగే సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పనిలేకుండా దగ్గరలోనే డయాలసిస్ చేయించుకోవచ్చు.



# ఉస్మానియా యూనివర్సిటీ పాలక మండలి సభ్యురాలిగా ప్రొఫెసర్ నీరజ

**హైదరాబాద్, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) :** చారిత్రాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులుగా సిటీ కళాశాల ఐక్యూయేసి కోఆర్డినేటర్ ప్రొఫెసర్ జె.నీరజ ఎంపికయ్యారు. నీరజ సిటీ కళాశాల తెలుగు శాఖ ఆచార్యులుగా సేవలందిస్తున్నారు. సిటీ కళాశాలకు దేశంలోనే అత్యున్నతంగా ఎ++గ్రేడ్ సాధించటంలో ప్రొఫెసర్ నీరజ కీలక పాత్ర పోషించారు. కళాశాల విద్యాశాఖలో అకడమిక్ ఆఫీసర్ గా కూడా ప్రొఫెసర్ నీరజ విశేషమైన సేవలందించి ఉన్నతాధికారుల, అధ్యాపకుల ప్రశంసలందుకున్నారు. విద్యార్థుల సర్వతోముఖ వికాసానికి దోహదపడే అనేక విద్యావిషయక ప్రణాళికలను రూపొందించటంలో, డిగ్రీ కళాశాల అభివృద్ధి విధానాల రూపకల్పనలో అకడమిక్ ఆఫీసర్ గా ఎంతో నిబద్ధతతో అంకిత భావంతో నీరజ కృషి చేశారు. ఆధునిక సాంకేతిక పద్ధతులను, సమకాలీన అవసరాలను దృష్టిలో ఉంచుకొని సృజనాత్మక బోధనా నైపుణ్యంతో అధ్యాపకురాలిగా కూడా నీరజ బృహత్తరమైన పాత్ర పోషించారు. గత సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం వారి రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కారం కూడా నీరజ అందుకున్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, అంబేద్కర్ విశ్వవిద్యాలయ పాఠ్య ప్రణాళిక సభ్యులుగా వ్యవహరించారు. విమర్శకురాలిగా, పరిశోధకురాలిగా అనేక పరిశోధన పత్రాలను ప్రచురించారు. సంపాదకురాలిగా, అనువాదకురాలిగా మరెన్నో విలువైన గ్రంథా లను వెలువరించారు. కేంద్ర సాహిత్య అకా డమీ, వివిధ విశ్వవిద్యాలయాలు నిర్వహించిన జాతీయ అంతర్జాతీయ సదస్సులో 30కి పైగా పరిశోధనా పత్రాలను సమర్పించారు. సంచాలకులుగా ప్రతిష్టాత్మకమైన జాతీయ సదస్సులు నిర్వహించారు. విశేషమైన బోధనానుభవంతో పాటు సమర్ధవంతమైన పాలనానుభవం ఉన్న ప్రొఫెసర్ నీరజ పాలక మండలిసభ్యులుగా ఎంపిక కావటం పట్ల సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రసాద్ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# తేజస్విపై కేసుకు అవకాశం లేదు

**ఈ విషయంలో న్యాయపరమైన**

**సలహా తీసుకుంటాం**

**ఆయనపై చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం నుంచి ఫిర్యాదు అందింది**

**డీజీపీ శివధర్ రెడ్డి**



**కరీంనగర్, ఏప్రిల్17 (వుదయం ప్రతినిధి) :** లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్ విభజనను ఇండియా–పాకిస్థాన్‌తో పోల్చిన ఎంపీ తేజస్వీ సూర్యపై ప్రస్తుతానికి కేసు పెట్టే అవకాశం లేదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో న్యాయపరమైన సలహా తీసుకుంటామని స్పష్టం చేశారు. శుక్రవారం కరీంనగర్‌లో రవాణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రతకు సంబంధించి 'అరైవ్–అలైవ్' కార్యక్రమంలో డీజీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ తేజస్వీ సూర్యపై చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ నుంచి తనకు లేఖ అందిందని చెప్పారు. తేజస్వీపై చర్యల విషయంలో న్యాయ సలహాలు పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు. రోడ్డు భద్రతను ఒక సామాజిక బాధ్యతగా భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. గత పదేళ్లలో రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలతో సుమారు 1.74 లక్షల మంది ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకరమని శివధర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం తీసుకున్న కఠిన చర్యల వల్ల గత మూడు నెలల్లోనే రోడ్డు ప్రమాద మరణాలు 330 వరకు తగ్గాయని వెల్లడించారు. ఈ కార్యక్రమాలను డిసెంబర్‌లో ప్రారంభించి, జనవరిలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా మరింత వేగవంతం చేశామన్నారు. గ్రామాల్లో ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసినట్లు డీజీపీ తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులు, వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇది ప్రతి ఒక్కరి ప్రాణాలకు సంబంధించిన విషయమని ఆయన కోరారు. అన్ని ప్రభుత్వ విభాగాల భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు సేఫ్టీ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

## శంషాబాద్ ఎయిర్ పోర్టులో 3 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి స్వాధీనం

**థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ నుంచి**

**అక్రమంగా తరలిస్తూ కస్టమ్స్ అధికారులకు చిక్కిన మహిళ**

**హైదరాబాద్, ఏప్రిల్17 (వుదయం ప్రతినిధి) ;** శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం కేంద్రంగా జరుగుతున్న అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్ ముఠాల ఆటను కస్టమ్స్ అధికారులు కట్టించారు థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ నుంచి అక్రమంగా తరలిస్తున్న భారీ డ్రగ్స్ నిల్వలను శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అధికారులు శుక్రవారం ఉదయం స్వాధీనం చేసుకున్నారు. థాయ్ ఎయిర్‌వేస్‌లో విమానంలో బ్యాంకాక్ నుంచి హైదరాబాద్ వచ్చిన ఓ మహిళా ప్రయాణికురాలి ప్రవర్తనపై అనుమానం వచ్చిన కస్టమ్స్ అధికారులు ఆమెను నిలిపివేసి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఆమె లగేజీలో దాచి ఉంచిన సుమారు 3 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి బయటపడింది. సాధారణ గంజాయితో పోలిస్తే దీని మత్తు తీవ్రత, అంతర్జాతీయ మార్కెట్లో దీని ధర చాలా ఎక్కువగా ఉంటుందని అధికారులు తెలిపారు. పట్టుబడిన డ్రగ్స్‌ను సీజ్ చేసిన అధికారులు, సదరు మహిళను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆమెను రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు. ఆమె కేవలం డ్రగ్స్ చేరవేసే కొరియర్' మాత్రమేనా..? లేక అంతర్జాతీయ డ్రగ్స్ మాఫియాతో ఆమెకు నేరుగా సంబంధాలు ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. నగరంలోని ఎవరికి ఈ డ్రగ్స్ చేరవేసేందుకు ఆమె వచ్చిందనే అంశంపై అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా, ఇటీవల కాలంలో బ్యాంకాక్, దుబాయ్ వంటి ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ అక్రమ రవాణా పెరుగుతున్న నేపథ్యంలో, ఎయిర్‌పోర్టులో కస్టమ్స్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సీబీ) అధికారులు నిఘాను మరింత కఠినం చేశారు.

## మెట్రో స్టేషన్ కు బాంబు బెదిరింపు

**పోలీసుల ఆధీనంలో మెట్రో స్టేషన్స్**

**ఇరువైపులా రెండు ఫ్లాట్ ఫామ్‌ల్లోనూ సోదాలు**

**ఫేక్ కాల్ అని నిర్ధారించిన పోలీసులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 17 (ఎఎంఎస్) :** హైదరాబాద్ మెట్రో స్టేషన్ లో ప్రయాణికులంతా ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురయ్యారు. మెట్రో స్టేషన్‌లో బాంబు పెట్టినట్లు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి చెప్పారు. దీంతో సిబ్బంది అప్రమత్తమైంది. వెంటనే బాంబ్ స్క్వా డ్ సిబ్బందికి సమాచారం అందించారు. ఈ మేరకు ఉప్పల్ మెట్రో స్టేషన్‌కు బాంబ్ స్క్వాడ్ సిబ్బంది చేరుకుంది. స్టేషన్ మొత్తాన్ని ఆధీనంలోకి తీసుకుంది. అనుమానం వచ్చిన ప్రతి చోట క్షుణ్ణంగా పరిశీలన చేసింది. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తనిఖీలు చేసింది. ఇరువైపులా రెండు ఫ్లాట్ ఫామ్‌ల్లోనూ సోదాలు చేసింది. ప్రయాణికులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సి అవసరం లేదని తెలిపింది. అయితే బెదిరింపు కాల్ చేసింది ఎవరనే కోణంలో పోలీసులు, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది విచారణ చేపట్టింది. నిందితులెవరైనా సరే ఇలాంటి కాల్స్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

## హోర్ముజ్ ఓపెన్

మొదటి పేజీ తరువాయి

వ్యూహంలో భాగంగా ఇరాన్ తన ఆధీనంలోని హోర్ముజ్ జలసంధిని పూర్తిగా మూసివేసింది. దీనిని తెరిపించడానికి తన యుద్ధ నౌకలతో బయట నుంచి దిగ్బంధనం చేయాలని అమెరికా పన్నిన ఎత్తుగడ ఫలించలేదు. అందుచేత ఇప్పట్లో ఈ మార్గం తెరుచుకోబోదని దేశ దేశాలు నిరాశ చెందాయి. ఇప్పుడు దానిని ఇరాన్ స్వయంగా తెరవబోవడం ప్రపంచానికి అతిపెద్ద శుభవార్త.

# సోనియాగాంధీని రేవంత్ రెడ్డి బలిదేవత అనలేదా?

**సోనియా చేసిన నీచపనులవల్లే తెలంగాణలో వెయ్యి మంది**

**బలిదానమయ్యారని చెప్పలేదా?**

**తెలంగాణ ఉద్యమాన్ని కించపర్చింది రేవంత్ రెడ్డి కాదా?**

**తెలంగాణ ఉద్యమకారులకు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి ఆనాడు తుపాకీ పట్టుకువెళ్ల లేదా?**

**అలాంటి సీఎం కేబినెట్ లో మీరు మంత్రులుగా ఎందుకు ఉన్నారు?**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర**

**హైదరాబాద్, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణ ఉద్యమకారులను దేశభక్తులతో పోలుస్తూ బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య దేశ విభజన అంశాన్ని ప్రస్తావిస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు వివాదం చేయడమేంటని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి ఆనాడు సోనియాగాంధీని బలిదేవత అంటూ తూలనాడిన విషయాన్ని మర్చిపోయారా? అని ప్రశ్నించారు. సోనియాగాంధీ చేసిన నీచమైన పనులతోనే ఆనాడు వెయ్యి మందికిపైగా తెలంగాణ యువకులు చనిపోయారని రేవంత్ రెడ్డి చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి గా ఉంటే... ఆ కేబినెట్ లో మీరెలా మంత్రులుగా ఉన్నారని కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి నిలదీశారు. శుక్రవారం న్యూఢిల్లీలోని తన నివాసంలో బండి సంజయ్ మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై దేశమంతా ఎదురు చూస్తోందని చెప్పిన ఆయన బీజేపీకి ఎక్కడ క్రెడిట్ వస్తుందనే భయంతోనే ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి కుట్రలకు తెరదీశారని విమర్శించారు. బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య నిన్న పార్లమెంట్ లో మాట్లాడుతూ రాష్ట్ర విభజన విషయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పిదాలతోనే వందలాది మంది తెలంగాణ యువకులు బలిదానం చేశారని చెబుతూ దేశ విభజన అంశాన్ని ప్రస్తావించారన్నారు. అంతే తప్ప ఆయన తెలంగాణను అవమానించలేదన్నారు. ఎందుకంటే దేశ విభజన విషయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పిదాలతోనే లక్షల మంది చనిపోయిన మాట నిజం కాదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ తప్పిదాలతోనే 1400 మంది యువకులు బలిదానమైంది ముమ్మాటికీ వాస్తవం అన్నారు. 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి... సీమాంధ్ర నేతల ఒత్తిడితో కాంగ్రెస్ పార్టీ యూ టర్న్ తీసుకున్నది నిజం కాదా? అని నిలదీశారు. ప్రణబ్ ముఖర్జీ కమిటీ పేరుతో కాంగ్రెస్ పార్టీ ఐదేళ్లు కాలయాపన చేసింది నిజం కాదా? తెలంగాణపై పిల్లిమొగ్గలు వేస్తూ... తెలంగాణ ఉద్యమాన్ని అపహాస్యం చేస్తూ కాంగ్రెస్ నేతలు చేసిన ప్రకటనలతోనే 1400 మంది యువకులు తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసింది నిజం కాదా? కాంగ్రెస్ తప్పిదాలను ఎండగడితే బీఆర్ఎస్ నేతలు ఎందుకు ఉలికిపడుతున్నారు? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కొందరు మంత్రులు ఇష్ట మొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. వాళ్లను నేన డుగుతున్నా. . . అసలు మీరు ఎవరి కేబినెట్ లో ఉన్నారు? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ లోనే



కదా?.... ఆ రేవంత్ రెడ్డే సోనియాగాంధీని బలిదేవత అనలేదా? సోనియాగాంధీ చేసిన నీచమైన పనులతోనే తెలంగాణలో వందల మంది చనిపోయారని అనలేదా? అన్నారు. ఎంపీ తేజస్వీని పట్టుకుని మీరంతా వెధవ, మూర్ఖుడు, లంగా, దొంగ, ద్రోహి అంటూ మాట్లాడారు కదా? ఎంపీ పదవికి రాజీనామా చేయాలని అన్నారు కదా? మరి ఇప్పుడు మీ ముఖ్యమంత్రిని ఏమంటారు? కాంగ్రెస్ నాయకులు ఏమని సమాధానం చెబుతారు? సోనియాను నీచురాలని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టిన రేవంత్ రెడ్డి కేబినెట్ లో మీరు మంత్రులుగా ఎలా ఉన్నారు? అసలు మీ నిజాయితీ ఏమిటి? తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన నాయకుడి కేబినెట్ లో మీరు పనిచేస్తున్నారు. ఆనాడు తెలంగాణ రణభేరి నిర్వహిస్తుంటే అందుకు వ్యతిరేకంగా తుపాకీ పట్టుకుని నిలబడ్డ నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. మీరా బీజేపీ గురించి మాట్లాడేది? అని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమకారులను దేశభక్తులుగా చెబుతూ... కాంగ్రెస్ వ్యవహరించిన తీరుతోనే వారు చనిపోయారని తేజస్వీ చెబితే దానిని కూడా వక్రీకరిస్తారా? అని ప్రశ్నించారు.

# 30 లక్షల టన్నుల బియ్యం సేకరించండి

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మీద ఉన్న ఒత్తిడిని గుర్తించి వెంటనే పాత బకాయిలు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపాల నివారణకు గానూ పోషకాహార బియ్యాన్ని పాఠశాలలు, వసతిగృహాలు, ఐసీడీఎస్‌ల పరిధిలో పంపిణీ చేసేవారని... ఇటీవల దానిని నిలిపివేసినందున వెంటనే దానిని పునః ప్రారంభించాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ సింగ్, కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వీగిన బిల్లు

మొదటి పేజీ తరువాయి

వంతుల ఓట్లు అనుకూలంగా పడనందున బిల్లు వీగిపోయింది. దీంతో ఈ బిల్లు కు అనుబంధంగా ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) బిల్లును, కేంద్ర పాలిత ప్రాంతాల బిల్లును ప్రభుత్వం ఉప సంహరించుకున్నది. 2026 లో చేపట్టిన జనగణన పూర్తైన తరువాత తేలే జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని ఇంతకముందే సంకల్పం చెప్పుకున్నారు. అలాగే అప్పుడే మహిళలకు లోక్ సభలో, శాసన సభల్లో సీట్ల రిజర్వేషన్ జరగాలని 2023లో రాజ్యాంగ సవరణ చట్టాన్ని కూడా పార్లమెంట్ లో ఆమోదింప చేసుకున్నారు. అందుచేత బిజెపి తన ఇష్టం వచ్చినట్టు డీలిమిటేషన్ ను జరిపించుకోవానికి 2011 జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజనను మహిళలకు కోటా కేటాయింపును జరిపంచాలని రెండింటిని లింకు చేసిందని ప్రతిపక్షం భావించింది. అందుచేత మహిళలకు సీట్ల కేటాయింపు బిల్లును కొత్తగా తీసుకరావల్సిన అవసరం లేదని భావించి 131 వ సవరణ బిల్లును విపక్షం ఓడించింది. ఐతే ఈ ఓటమి వల్ల డీలిమిటేషన్ కుట్ర భగ్నమవుతుందే కానీ, మహిళల కోటాకు ఎటువంటి అవాంతరం కలగదని బోధపడుతున్నది

# ఏరోస్పేస్ కు కేంద్రంగా తెలంగాణ

**అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, సర్టిఫికేషన్**

**అంశాలు అనుసంధానం : మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) :** భవిష్యత్తు ఏరోస్పేస్ రంగ అవసరాలకు అనుగుణంగా తెలంగాణను దేశానికే వ్యూహాత్మక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఆర్ అండ్ డీ), అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, సర్టిఫికేషన్ అనే మూడు అంశాలను అనుసంధానించడం ద్వారా ఏరోస్పేస్ రంగంలో గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని రాష్ట్రం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.గచ్చిబౌలిలో జరిగిన 'ది ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా' జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.దేశంలో అత్యధిక సంఖ్యలో సైంటిస్టులు ఉన్నప్పటికీ, ల్యాబ్‌లలో జరిగే పరిశోధనలు కేవలం 30 శాతం మాత్రమే వాణిజ్య ఉత్పత్తులుగా మారుతున్నాయని చెప్పారు, ఆ అంతరాన్ని తగ్గించడమే తమ ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్ బాబు అన్నారు. రాబోయే 20 ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా 42 వేల కొత్త ఎయిర్‌క్రాఫ్ట్‌ల అవసరం ఉంటుందని అన్నారు. ఈ భారీ డిమాండ్‌ను అందుకోవడానికి హైదరాబాద్‌లోని 1,500కు పైగా ఎంఎస్ఎంఈలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు, 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయని కొనియాడారు. ప్రస్తుతం ఏరోస్పేస్ టెస్టింగ్, సర్టిఫికేషన్ కోసం విదేశాలపై ఆధారపడటం వల్ల సమయం, ఖర్చు పెరుగుతున్నాయని చెప్పారు. హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి సర్టిఫికేషన్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి కేంద్రం చొరవ చూపాలని మంత్రి కోరారు. డ్రోన్లు, ఏఐ ఏవియానిక్స్, 3డీ ప్రింటింగ్, రీయూజబుల్ రాకెట్లు వంటి అధునాతన అంశాల్లో తెలంగాణను ముందంజలో ఉంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ వీకే సారస్వత్, డీజీ సీఎస్ఐఆర్ డీ.ఎన్ కళైసెల్వి, ప్రముఖ శాస్త్రవేత్తలు డాక్టర్ సతీష్ రెడ్డి, డాక్టర్ సోమనాథ్, తదితరులు పాల్గొన్నారు. ఏరోస్పేస్ రంగంలో విశేష కృషి చేసిన పలువురు శాస్త్రవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు సత్కరించారు.

# అన్ని వర్గాలకు అధికారమే ధ్యేయం

**సామాజిక, సర్వోదయ**

**తెలంగాణ కోసం పోరాటం చేస్తా**

**అందరికీ అధికారం అనగానే నాకు కష్టాలు మొదలయ్యాయి***

**ప్రతి కష్టాన్ని పాఠంగా నేర్చుకుంటూ కసిగా లక్ష్యం వైపు నడుస్తున్న**

**సామాజిక న్యాయం కోసం కుల సంఘాలు ఏర్పాటు చేసింది మారోజు వీరన్నే**

**జాగృతి అధ్యక్షురాలు కవిత**





**హైదరాబాద్, ఏప్రిల్17 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణలో అన్ని వర్గాలకు అధికారం దక్కాలన్నదే తన ధ్యేయమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ సాధించుకొని 12 ఏళ్లు గడిచినప్పటికీ ఇప్పటికీ కనీసం గ్రామ వార్డు పదవి కూడా పొందని కులాలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జాగృతి ఈ నెల 25 న ఏర్పాటు చేయబోతున్న పార్టీకి మారోజు వీరన్న అనుచరులు, సీపీయూఎస్ఐ, దళిత బహుజన రాజ్యాధికార సంస్థ మద్దతు ప్రకటించింది. శుక్రవారం జాగృతి కార్యాలయంలో సీపీయూఎస్ఐ కేంద్ర కమిటీ కార్యదర్శి కోదండం, రాష్ట్ర కార్యదర్శి వెంకన్న, దళిత బహుజన రాజ్యాధికార కన్వీనర్ గుడిపల్లి రవన్న, మారోజు వీరన్న సహచరులు కిషన్ నాయక్ సహా పలువురు నాయకులు కవితను కలిసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నప్పటికీ సామాజిక తెలంగాణ మాత్రం తెచ్చుకోలేకపోయామన్నారు. ఉద్యమ సమయంలోనే ఈ అంశాన్ని ప్రొఫెసర్ జయశంకర్ సార్ దగ్గర ప్రస్తావించిన విషయాన్ని కవిత గుర్తు చేసుకున్నారు. భారత్ కు స్వాతంత్రం వచ్చిన సమయంలోనూ గాంధీ, అంబేద్కర్ ముందు కూడా ఇదే సమస్య వచ్చిందని...భారత కుల వ్యవస్థలో ఈ అంశం నిరంతరం మన ముందుంటుందని జయశంకర్ సార్ అన్నారని చెప్పారు. ముందు మనం భౌగోళిక తెలంగాణ సాధించుకొని ఆ తర్వాత సామాజిక తెలంగాణ కోసం పోరాటం చేయాలని సూచించారన్నారు. కానీ దురదృష్టవశాత్తు తెలంగాణ వచ్చి 12 ఏళ్లు గడుస్తున్న ఇప్పటికీ ఎన్నో కులాలు అధికారానికి దూరంగా ఉన్నాయని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు అధికారం కోసం జాగృతి నిరంతరం పోరాటం చేస్తుందని ఆమె చెప్పారు. బీఆర్ఎస్ లో తాను ఎప్పుడైతే అన్ని వర్గాలకు అధికారం రావాలని కోరానో అప్పటి నుంచే తనకు కష్టాలు మొదలయ్యాయని కవిత చెప్పారు. కానీ ఆ కష్టాలు తన లక్ష్యం కోసం పనిచేసేందుకు తనలో కసి పెంచాయని చెప్పారు. ప్రతి కష్టాన్ని పాఠంగా నేర్చుకుంటూ సామాజిక తెలంగాణ కోసం ముందుకు కదులుతానని అన్నారు. ఈ నెల 25 న తాము నూతన రాజకీయ శక్తిగా వస్తున్నామని చెప్పారు. తెలంగాణ తత్వం, సామాజిక కోణం రంగరించి తమ పార్టీ ముందుకు వెళ్తుందని కవిత స్పష్టం చేశారు. కులాలు బలంగా ఉన్నప్పుడే వారికి రాజకీయ అధికారం దక్కుతుందని బలంగా నమ్మిన వ్యక్తి మారోజు వీరన్న అని కవిత చెప్పారు. రాష్ట్రంలో కుల సంఘాలకు కర్త, కర్మ, క్రియ ఆయనేనని గుర్తు చేశారు. కులాల అస్తిత్వాన్ని, విప్లవ ఉద్యమాలకు జత చేసి సామాజిక న్యాయం కోసం వీరన్న కృషి చేశారని కవిత చెప్పారు. ఆయన మన ముందు పెట్టిన బాధ్యతను మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరముందన్నారు. తాము పార్టీ పెట్టబోయే ముందు మీరిచ్చిన ధైర్యం మామూలుది కాదన్నారు. మారోజు వీరన్న అనుచరులంటే ఎంతో నైతికత ఉన్న వారని చెప్పారు. వీరన్న అనుచరుల మద్దతుతో రాష్ట్రంలో ఇక మనల్ని ఆపే శక్తే లేదని కవిత ధీమా వ్యక్తం చేశారు. అందరం కలిసి సమన్వయంతో పనిచేసుకుందామని పిలుపునిచ్చారు. మీరిచ్చిన ధైర్యంతో సర్వోదయ తెలంగాణ కోసం ముందుకు కదులుతానని అన్నారు.

**మాజీ మావోయిస్టుల కోసం పోరాడుతాం**

తెలంగాణ ఉద్యమంలో మాజీ మావోయిస్టులు లక్ష మంది వరకు పాల్గొన్నారని కవిత గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో వారంతా బీఆర్ఎస్ లో చేరి ఆ పార్టీ బలంగా మారేందుకు చోదక శక్తి అయ్యారన్నారు. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వారెవరికీ కూడా మేలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులు, తెలంగాణ అమరవీరుల కోసం ఏ విధంగా భూపోరాటం చేస్తున్నామో...మాజీ మావోయిస్టుల కోసం కూడా అదే విధంగా పోరాడుతామని కవిత హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులను కాంగ్రెస్ దారుణంగా వంచిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పీఆర్సీ అమలు చేస్తామని నమ్మబలికి...ఇప్పుడు ఆ ఊసే ఎత్తటం లేదని మండిపడ్డారు. ఎన్నికల హామీలైన సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ స్కీం పునరుద్ధరణను గాలికి వదిలేసి కాంగ్రెస్ తన నైజాన్ని బయటపెట్టుకుందని విమర్శించారు. ఉద్యోగుల హెల్త్ స్కీం కేవలం కాగితాలకే పరిమితం చేశారని...రిటైర్మెంట్ బకాయిలు చెల్లించకుండా ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇది ఉద్యోగ లోకాన్ని ఘోరంగా మోసం చేయటమేనని కవిత అన్నారు. కనీసం వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వటం లేదన్నారు.

# ఢిల్లీలో రేవంత్ రెడ్డి తో టీడీపీ మహిళా నేతల భేటీ

**రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ**

**ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసిన పరిటాల సునీత, ఇతర నేతలు**

**బిన్న రాజకీయ కూటముల నేతల కలయికపై చర్చ**

**హైదరాబాద్, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) :** న్యూ ఢిల్లీలో ఒక ఆసక్తికర రాజకీయ పరిణామం చోటు చేసుకున్నది. సీఎం రేవంత్ రెడ్డిని, ఏపికి చెందిన టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత సహా పలువురు మహిళా ఎంపీలు, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీకి సంబంధించిన ఫోటోలను పరిటాల సునీత తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేయడంతో అవి వైరల్ అయ్యాయి. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాలపై చర్చించేందుకు ఏప్రిల్ 16 నుంచి 18 వరకు జరుగుతున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల కోసం వివిధ పార్టీల నేతలు ఢిల్లీకి చేరుకున్నారు. ఈ నేపథ్యంలోనే పార్లమెంట్ ప్రాంగణంలో రేవంత్ రెడ్డి, టీడీపీ మహిళా ఎమ్మెల్యేల మధ్య ఈ సమావేశం జరిగింది.ఈ భేటీకి సంబంధించిన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. ప్రస్తుతం టీడీపీ కేంద్రంలో ఎన్డీఏ కూటమిలో ప్రధాన భాగస్వామిగా ఉండగా, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమిలో కీలకపాత్ర పోషిస్తోంది. ఇలా భిన్న రాజకీయ ధ్రువాలకు చెందిన నేతలు కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, రేవంత్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ ఫైర్ బ్రాండ్ ఎమ్మెల్యేగా కొనసాగిన నేపథ్యంలో పాత పరిచయాల కారణంగానే మర్యాదపూర్వక భేటీ అని భావిస్తున్నారు.

## ఎంపి తేజస్విపై ఢిల్లీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు**

**నాంపల్లి బీజేపీ కార్యాలయం ముట్టడి**

**హైదరాబాద్, ఏప్రిల్17 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఇండియా–పాకిస్తాన్ విభజనతో పోలుస్తూ.. ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఉద్యమాన్ని తీవ్రంగా అవమానపరిచారని బీఆర్ఎస్ ఆరోపించింది. ఆయనపై కఠిన, చట్టపర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు శుక్రవారం న్యూఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. రాజ్యాంగబద్ధ హోదాలో కొనసాగుతూ తేజస్వీ రాజ్యాంగాన్నే అవమానించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన్ను అరెస్ట్ చేసి విచారించాలని కోరారు. మరోవైపు తేజస్వి సూర్య వ్యాఖ్యలపై తెలంగాణ వ్యాప్తంగా నిరసన జ్వాలలు వ్యక్తమవుతున్నాయి.



"డీలిమిటేషన్ 2016 నాటి డీమానిటైజేషన్ వంటిది. అందుచేత దీనిని అమలులోకి తీసుకరావద్దు. కేంద్రం పునరాలోచన చేయాలి. సహకార సమాఖ్య (కోపరేటీవ్ ఫెడరలిజం) కు ఏమి ముప్పు వాటిల్లింది? నాడు పెద్ద నోట్ల రద్దు (డీమానిటైజేషన్) విషయంలో మాదిరిగానే కేంద్రం ఇప్పుడు తొందర ప్రదర్శిస్తున్నది. మహిళల రిజర్వేషన్లకు అనుకూలంగా రాజకీయ సర్వ సమ్మతి కుదిరింది. మహిళల విషయంలో నోటి తుంపరల సానుభూతి వాక్యాలకు స్వస్తి పలికాము. నారీ శక్తికి న్యాయ బహుమతిని ఇచ్చామని ప్రధాని మోడీ చెప్పుకున్నారు. కానీ ఆ బహుమతి 2011 జనాభా లెక్కల ప్రకారం పార్లమెంట్‌లో సీట్లు పెంచాలనే ముళ్ల కంచెలో ఉన్నది."

* కాంగ్రెస్ ఎంపి, శశిథరూర్


## వేమన పద్యం

**పాముకన్న లేదు పాపిష్టిజీవంబు**

**అట్టిపాము చెప్పినట్టు వినును**

**ఖలుని గుణము మాన్ప ఘనులెవ్వరునులేరు**

**విశ్వదాభిరామ! వినురవేమ**



## సంపాదకీయం

# కులప్రస్తావన లేకపోతే అది పోతుందా?

కులం ఒక క్లిష్టమైన అంశం. సకల శ్రామిక, సేవక వృత్తులు చేసి ఉత్పాదక బాధ్యతలు వహించేలా మెజారిటీ ప్రజలను కింది కులాలుగా వాటి ఉపకులాలుగా విభజించారు. వృత్తికి నైచ్యాన్ని ఆపాదించార. ఆ విధంగా 4 వేల కులాలు, ఉపకులాలు పుట్టుకొచ్చాయి. ఈ రోజున దేశ వర్తమానం, భవిష్యత్తు కుల వ్యవస్థ మీదనే ఆధారపడి ఉన్నాయి. దళిత, బహుజనుల్లోని కొన్ని కులాలయితే డ్రైనేజీ పారిశుద్ధ్య పనులకు కేటాయించారు. కింది కులస్థులను ప్రేమించినా, పెళ్లి చేసుకున్నా సొంత పిల్లలను కూడా నరికి వేస్తున్నారు. ఎక్కడికక్కడ కులపరంగా జనాన్ని విభజించిన వ్యవస్థ ను ప్రగతిశీలురు గట్టిగా వ్యతిరేకిస్తున్నారు. కుల మత విభేదాలు లేకుండా దేశ ప్రజలంతా సమాన హక్కులు కలిగి ఉండేలా రాజ్యాంగాన్ని నెలకొల్పుకున్నాం. కులవ్యవస్థ కుళ్ళు ఉక్కు పాదాల కింద శతాబ్దాలుగా చెప్పరాని బాధలు పడిన వర్గాలకు సానుకూల వివక్ష కింద రిజర్వేషన్ల కేటాయింపుకీ రాజ్యాంగం ద్వారా అవకాశం కల్పించుకున్నాం. అయితే ఇంత దూరం వచ్చిన తర్వాత కూడా కులం మన సమాజాన్ని వీడడం లేదు. ఇందుకు కలత చెందుతున్నవారు అధికారిక, అనధికారిక పత్రాల్లో తమ కులాన్ని రికార్డు చేసుకోవడం లేదు.2024 లో తెలంగాణ ప్రభుత్వం సేకరించిన తెలంగాణ సామాజిక ఆరిక విద్యా, ఉద్యోగ, రాజకీయ, కులపరమైన సర్వే (ఏస్ ఇ ఇ ఇ పి సి )లో 12 లక్షల మంది తమ కులం చెప్పడానికి నిరాకరించారని వెలువడిన వార్త ఎంతో సంతోషించదగిన పరిణామం. అయితే వీరిలో 43.3 శాతం మంది వద్ద కుల ధ్రువీకరణ పత్రాలున్నాయని ఆ వార్త తెలియజేసింది. కులం శ్రమ విభజన చేయడానికి బదులు శ్రామికులను విభజించిందన్నది వాస్తవం. కులం నిర్మూలన అయితేగాని సమాజం బాగు పడదు. అయితే అన్ని కులాల మధ్య నిజమైన సమానత్వం వచ్చే వరకు ఆ వ్యవస్థ కింద ద గాప డిన దారుణంగా దెబ్బతిన్న మెజారిటీ వర్గాలు తమ కులాలకు ఆపాదించినఅంటరాని తనం వంటి అవలక్షణాల ప్రాతిపదికగానే సంఘటితం కావాలి, పోరాడాలి. విష సర్పం లాంటి కులాన్ని వందల సంవత్సరాలుగా పాలు పోసిన సమాజమే దానిని జాగ్రత్తగా వదిలించాలి.

## రచనలు పంపండి


వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# మానవత్వపు మహాకావ్యం

మానవ చరిత్రలో యుద్ధాలు జరిగినప్పుడు ఆయుధాలు శబ్దం చేశాయి. కానీ, ఒక మౌన యోధుడు మాత్రం కేవలం తన సైగలతో, నవ్వుతో ప్రపంచాధిపత్య కాంక్షను, నియంతృత్వాన్ని గడగడలాడించాడు. ఆయనే చార్లీ చాప్లిన్. ఏప్రిల్ 16న ఆయన పుట్టినరోజు. ప్రపంచం దుఃఖంలో ఉన్నప్పుడు నవ్వించడం ఒక ఎత్తైతే, ఆ నవ్వు ద్వారా ఆలోచింపజేయడం చాప్లిన్ ప్రత్యేకత. ఒక నల్లని టోపీ, చేతిలో కర్ర, వింతైన నడక.. ఇవి కేవలం ఒక వేషధారణకు సంబంధించిన గుర్తులు కావు. అవి ఒక నిరుపేద ఆర్తికి, ఒక సామాన్యుడి ధిక్కారానికి చిహ్నాలు. శతాబ్దపు నిశ్శబ్ద గళం చార్లీ చాప్లిన్ పుట్టినరోజు సందర్భంగా, ఆయన నవ్వుల వెనుక దాగిన సామాజిక సత్యాలను ఎంతోకొంత తరిమిచూడాల్సిన అవసరం ఉంది".

చాప్లిన్ జీవితం ఒక తెరిచిన పుస్తకం, కానీ అది కన్నీళ్లతో తడిసిన పుటలు కలిగినది. లండన్‌లోని మురికివాడల్లో కటిక పేదరికం, మానసిక స్థితి సరిగా లేని తల్లి, ఇవన్నీ ఆయనను కుంగదీయలేదు. బదులుగా, సమాజంలోని అట్టడుగు వర్గాల కష్టాలను అర్థం చేసుకునేలా చేశాయి. ఆయన సృష్టించిన 'ది ట్రాంప్' పాత్ర కేవలం ఒక బఫూన్ కాదు. అది ఆకలికి, ఆశకు, ఆత్మాభిమానానికి నిలువుటద్దం. చాప్లిన్ సృష్టించిన " ది ట్రాంప్' పాత్రలో ఒక విచిత్రమైన వైరుధ్యం కనిపిస్తుంది. అతను కోటు వేసుకుంటాడు



కానీ అది చిరిగిపోయి ఉంటుంది. చేతిలో కర్ర పట్టుకుంటాడు. అది ఒక హోదాకు సంకేతం, కానీ అతను ఒక యాచకుడు. సమాజం ఎంతగా తృణీకరించినా, తన ఆత్మాభిమానాన్ని వదులుకోని ఒక మధ్యతరగతి లేదా పేదవాడి మనస్తత్వానికి ఆ పాత్ర ప్రతిబింబం. నడకలో తడబాటు ఉన్నా, మనసులో దృఢత్వం కలిగిన ఈ పాత్ర ద్వారా, "గౌరవం అనేది ధనంలో లేదు, వ్యక్తిత్వంలో ఉంది" అని చాప్లిన్ నిరూపించారు. చాప్లిన్ కేవలం హాస్యనటుడు మాత్రమే కాదు, గొప్ప రాజకీయ విమర్శకుడు కూడా. ది గ్రేట్ డిక్టేటర్ తో హిట్లర్ రాక్షస పాలనను ఎండగడుతూ ఆయన తీసిన ఈ చిత్రం అప్పట్లో ఒక సంచలనం. అడాల్ఫ్ హిట్లర్ ఎదుగుతున్న సమయంలో, ప్రపంచ దేశాలు మౌనంగా ఉన్నప్పుడు, చాప్లిన్ తన సొంత ఖర్చుతో ఈ సినిమా తీశారు. హిట్లర్, చాప్లిన్ ఇద్దరూ ఒకే నెల, ఒకే ఏడాది (ఏప్రిల్ 1889) పుట్టారు. హిట్లర్ తన మీసాలను భయం పలకడానికి ఉపయోగిస్తే, చాప్లిన్ అవే మీసాలను హాస్యం ద్వారా నియంతృత్వాన్ని ఎండగట్టడానికి ఉపయోగించారు. మోడరన్ టైమ్స్ లో పారిశ్రామిక విప్లవం మనిషిని ఒక యంత్రంలా ఎలా మార్చేస్తుందో ఈ సినిమా అద్భుతంగా చూపిస్తుంది. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ మనిషి తన అస్తిత్వాన్ని ఎలా కోల్పోతున్నాడో చాప్లిన్ ముందే హెచ్చరించారు."అద్దం నా ఉత్తమ స్నేహితుడు, ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది ఎప్పుడూ నవ్వదు". "ఈ ప్రపంచంలో ఏదీ శాశ్వతం కాదు, మన కష్టాలతో సహా". "నువ్వు కిందికి చూస్తూ ఉంటే, ఎప్పటికీ ఇంద్రధనస్సును చూడలేవు". "నేను వర్షంలో నడవడానికి ఇష్టపడతాను, ఎందుకంటే నా కన్నీళ్లు ఎవరికీ కనిపించవు". అన్న చార్లీ చాప్లిన్ మాటలు నేటి సమాజానికి సందేశంగానే చూడాలి. నేడు ద్వేషం, యుద్ధం, అసహనం రాజ్యమేలుతున్న కాలంలో చాప్లిన్ 'మార్గం' అత్యంత అవసరం. ఆయన మార్గం కేవలం నవ్వించడం కాదు. మనిషిని ప్రేమించడం. కన్నీళ్లను తుడుస్తూనే, అన్యాయం పై మౌనంగానే గొంతెత్తడం. ఆయన దృష్టిలో నవ్వు అంటే కేవలం సరదా కాదు. "నిజమైన హాస్యం అనేది తీవ్రమైన బాధ నుండి పుడుతుంది" అని ఆయన నమ్మేవారు. తన వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న పేదరికాన్ని, తల్లి అనారోగ్యాన్ని ఆయన తెరపై హాస్యంగా మార్చారు. అంటే, సమస్యలను చూసి కుంగిపోవడం కంటే, వాటిని చూసి నవ్వగలిగే శక్తిని సంపాదించుకోవడమే చాప్లిన్ మనకు చూపిన మార్గం. కమ్యూ నిజం ఆరోపణలతో అమెరికా ఆయనను దేశం నుండి వెళ్లగొట్టినప్పుడు కూడా ఆయన తన సిద్ధాంతాలను వదులుకోలేదు. తన పుస్తకంలో "నేను ఏ వర్గానికీ చెందినవాడిని కాను, నేను కేవలం మానవత్వానికి మద్దతుదారుడిని" అని స్పష్టం చేశారు. టాకీ సినిమా లు (మాటలు వినిపించే సినిమాలు) వచ్చాక కూడా చాప్లిన్ చాలా కాలం మూకీ సినిమాలకే మొగ్గు చూ పారు. భాష అనేది మనుషులను విడదీస్తుందని, కా నీ భావం ప్రపంచ వ్యాప్తంగా అందరికీ ఒకటేనని ఆయన నమ్మారు. అందుకే ఆయన సినిమాలు అమె రికా నుంచి ఆసియా లోని పల్లెల వరకు అందరికీ అర్థమయ్యాయి. మాటలు లేని చోట ఆయన కళ్లు, చేతు లు సామాజిక అన్యాయాలపై గొంతెత్తాయి. ఇది ఒక అంతర్జాతీయ భాషను సృష్టించిన గొప్ప ప్రయో గం. బ్లాక్ అండ్ వైట్ తెరపై రంగుల కలలను పండిం చిన ఆ మహానుభావుడికి నివాళి అర్పించడమంటే.. మన చుట్టూ ఉన్న వారి కళ్లల్లో ఆనందాన్ని నింపడమే. చార్లీ చాప్లిన్ భౌతికంగా లేకపోయినా, ఒక సామా న్యుడు వ్యవస్థను ప్రశ్నించిన ప్రతిసారీ ' ది ట్రాంప్' రూపంలో ఆయన జీవించే ఉంటారు. నేటి ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, యాంత్రిక జీవనం వైపు వేగంగా వెళ్తోంది. సరిగ్గా వందేళ్ల క్రితమే చాప్లిన్ 'మోడరన్ టైమ్స్' ద్వారా హెచ్చరించారు "మనుషులు యంత్రాలు కాకూడదు. "ఏప్రిల్ 16న మనం చాప్లి న్‌ను గుర్తుచేసుకోవడమంటే.. మనలోని మనిషిని, సాటి మనిషి పట్ల ఉండే కరుణను గుర్తుచేసుకోవడమే. ఆయన చిరునవ్వు వెనుక ఉన్న కన్నీటిని అర్థం చేసుకున్నప్పుడే, ఆయన కళకు ఇచ్చే అసలైన గౌరవం.



రాజేందర్ దామెర

# ప్రమాదంలో వారసత్వ కట్టడాలు

అంతర్జాతీయ మానవాళిని ఆకర్షిస్తున్న సహజ సిద్ధమైన లేదా మానవ నిర్మిత కట్టడాలు లేదా ప్రదేశాలను "వారసత్వ కట్టడాలు (హెరిటేజ్ స్ట్రక్చర్స్)" లేదా "స్మారక చిహ్నాలు (మాన్యుమెంట్స్)" లేదా" ప్రదేశాలు (సైట్స్)" అని పిలుస్తారు. అత్యంత పురాతన దేవాలయాల నుంచి అత్యద్భుత కట్టడాల వరకు అన్ని ప్రదేశాలు అనాదిగా మానవ నాగరికత చిహ్నాలుగా, గత వారసత్వ సంపద పునాదులుగా కొనసాగుతూనే ఉన్నాయి. వారసత్వ కట్టడాలు, ప్రదేశాలు మానవ సమాజ మానసిక ఆరోగ్య ప్రదాతలుగా, మానవాళి గత చరిత్రకు సాక్షాలుగా గంభీరంగా నిలబడి ఉన్నాయి. మన పునాదులను పటిష్ట పరుచుకోవడం, వాటి భద్రతకు నడుం బిగించడం నేటి ఆలోచనాపరమైన మానవాళి కర్తవ్యం. మనం నివసిస్తున్న ప్రదేశానికి ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. వాటిలో పురాతన కట్టడాలు, గత వైభవం కలిగిన దేవాలయాలు, అద్భుత సహజ ప్రకృతి ప్రదేశాలు, మనం సగర్వంగా చెప్పుకునే వారసత్వ కట్టడాలు ఉంటాయి.

మన వారసత్వ కట్టడాలు, ఆకర్షణీయ స్థలాల మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారడం, విపత్తులు/సంక్షోభాల విష వలయంలో చిక్కి విధ్వంసానికి గురి కావడం జరుగుతున్న వేళ, మన వారసత్వ నిర్మాణాలను కాపాడుకోవాలనే సదుద్దేశంతో "ఇంటర్నేషనల్ కైన్సిల్ ఆఫ్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్" సంస్థ చొరవతో పాటు యునెస్కో సౌజన్యంతో ప్రతి ఏట 18 ఏప్రిల్ రోజున ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ స్మారక చిహ్నాలు-ప్రదేశాల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్)" లేదా " ప్రపంచ వారసత్వ దినోత్సవం (వరల్డ్ హెరిటేజ్ డే)" పాటించుట 1983 నుంచి కొనసాగుతున్నది. వారసత్వ కట్టడాలు, ఇతర ప్రజాదరణ పొందిన కట్టడాలు తరతరాలుగా మానవాళి విజ్ఞానాన్ని, వినోదాన్ని, మానసిక ప్రశాంతతను, పర్యాటకాన్ని అందిస్తూనే ఉన్నాయి. వీటిని అపురూపంగా కాపాడుకోవడం, వాటి పరిరక్షణకు అవసరమైన చర్యలను సత్వరమే తీసుకోవడం, మన సాంస్కృతిక వైభవ చిహ్నాలను సంరక్షించుకోవడం, వాటిని జాతీయ గుర్తింపు కలిగిన కట్టడాలుగా నిలబెట్టడం మన కనీస కర్తవ్యమని గమనించాలి.



ఇంటర్నేషనల్ కైన్సిల్ ఆఫ్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్ ఏర్పడి 60 ఏండ్లు పూరితి అవుతున్న శుభ గడియల్లో 2026 అంతర్జాతీయ స్మారక చిహ్నాలు-ప్రదేశాల దినోత్సవ ఇతివృత్తంగా "విపత్తులు, సంక్షోభాల నేపథ్యంలో వారసత్వ కట్టడాల పరిరక్షణ అత్యవసర చర్యలు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రకృతి సహజ విపత్తులు, మానవ సాయుధ సంక్షోభాలు, వాతావరణ ప్రతికూల మార్పులతో మన వారసత్వ కట్టడాల ఉనికి ప్రమాదపు అంచున నిలుస్తున్న వేళ ప్రభుత్వాలు, సంస్థలు, వృత్తి నిపుణ కళాకారులు, పౌర సమాజం, యువత చేయి చేయి కలిపి మన గత ఘన చరిత్రను కాపాడుకోవడం విధిగా జరగాలి.

### యునెస్కో గుర్తింపు పొందిన వారసత్వ కట్టడాలు, ప్రదేశాలు

ప్రపంచవ్యాప్తంగా యునెస్కో గుర్తింపు పొందిన వారసత్వ సంపదలు 1,092 ఉన్నాయి. వీటిలో అత్యధికంగా 845 సాంస్కృతిక, 209 సహజ, 38 మిశ్రమ కట్టడాలు లేదా ప్రదేశాలు ఉన్నాయి. ప్రపంచ దేశాల్లో అత్యధిక వారసత్వ కట్టడాల్లో ఇటలీలో 54, చైనాలో 53, స్పెయిన్‌లో 47, జర్మనీలో 44, ఫ్రాన్స్‌లో 44, ఇండియాలో 43 ఉన్నాయి. 2024లో భారతంలో 43వ యునెస్కో గుర్తింపు పొందిన కట్టడంగా అస్సాంలోని "మెయిడమ్ -అహోం రాజవంపు కట్టడం" జాబితాలో చేరింది. మన దేశంలోని యునెస్కో గుర్తింపు పొందిన 43 కట్టడాల్లో ముఖ్యమైనవిగా అజంతా గుహలు, ఎల్లోరా గుహలు, ఆగ్రా కోట, తాజ్‌మహల్, కోనార్క్ సూర్య దేవాలయం, మహాబలిపురం, కాజిరంగా నేషనల్ పార్క్, ఖజురాహో స్మారక చిహ్నం, ఫతేపూర్ సిక్రీ, కుతుబ్ మినార్, ఢిల్లీ ఎర్ర కోట, రామప్ప దేవాలయం, శాంతినికేతన్ లాంటివి ఉన్నాయి. మన పునాదులను కాపాడుకుంటూ, గత వైభవ చిహ్నాల నుంచి ప్రేరణ పొందుతూ, వాచి నుంచి విజ్ఞానాన్ని జుర్రుకుంటూ, పర్యాటక ప్రదేశాలుగా తలచి మానసిక ప్రశాంతతను పొందుతూ భాద్యతాయుతంగా కొనసాగుదాం. మన వారసత్వ మనుగడను మనమే సంరక్షించుకుందాం.



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# మహిళా శక్తికి పట్టం

మహిళలు
జనాభాలో సగం
అవకాశాల్లో సగం
అంటూ నినదించే
రాజకీయ పార్టీలకు
మహిళా రిజర్వేషన్స్
బిల్లు సవరణ చట్టం
గొప్ప సవాలైంది

శతాబ్దాల నిరీక్షణకు
తెరపడింది భారత
ప్రజాస్వామ్య చరిత్రలో
సువర్ణ అధ్యాయం
మొదలైంది

మహిళా మణుల శ్రమ ధైర్యం
ఆత్మస్థైర్యంలో నారి శక్తి కొత్త
శిఖరాలను తాకింది

డిజిటల్ యుగంలో
మహిళా శక్తిసామర్థ్యాలు
ఉవ్వెత్తున ఎగిసిపడి
జాతి ఖ్యాతి చాటుతోంది
వికసిత భారత్ లక్ష్య
సాధనలో
మహిళా రిజర్వేషన్
ఒక మైలు రాయి కావడం
నవ చరిత్రకు నాంది
పలకడమే



చట్టసభల గడప దాటి
నిర్ణయాధికార పీఠంపైకి
అడుగులేస్తుంది అబలకాదు
అజేయమైన నారీశక్తి

అమ్మల కన్నీటి గాథలు
ఇక ముగియాలి
స్త్రీని రెండవ శ్రేణి పౌరులుగా
గుర్తించే పురుషాధిక్య
సంస్కృతికి చరమ గీతం
పాడాలి

అక్కచెల్లెమ్మల గొంతుకలు
శాసనసభల్లో మోగాలి
ఓటు వేసే వేలికే కాదు
చట్టం చేసే చేయికి బలం

మహిళా రిజర్వేషన్స్
21 వ శతాబ్దపు అతి
పెద్ద నిర్ణయం
సామాజిక న్యాయం
నినాదమే కాదు
రాజకీయ సంస్కృతిలో
ఒక భాగం అని మహిళా
సాధికారిత నినాదమే కాధు
మా విధానమని రాజకీయ
పార్టీలు నిరూపించే తరుణం
ఆసన్నమైంది

నారీ శక్తి వందన్ అధినియం
ఆమోదంతొ సరికొత్త చరిత్రకు
పార్లమెంట్ వేదిక కానుంది
కొత్త పార్లమెంట్ భవన్లో తొలి
బిల్లునారీ శక్తి వందన్ అధినియం
ఆమోదించడం అభినందనీయం

మహిళా అంటే వంటగదికి
నాలుగు గోడలకు పరిమితం
కాదు శాసించే స్థాయికి
ఎదగడానికి రిజర్వేషన్స్
దిక్సూచిగా నిలుస్తాయి

మహిళా దేశ భవిష్యత్తును
దిశానిర్దేశనం చేసే మేధో
ప్రపంచానికి మార్గదర్శి
రిజర్వేషన్స్ 33% కాదు
నూరు శాతం ఆత్మగౌరవం

పురుషుల సరసన సమానంగా
నిలిచే సమ సమాజ సంకేతం
అణిచేతని ఎదిరించి
అసమానతలను అణిచి
అధికారంలో భాగస్వామిగా
నిలబడు ఓ మహిళా

ఓ మహిళానీవు చేసే
ప్రతి చట్టం రాబోయే తరాల
అభివృద్ధికి రహదారి
నువ్వు చేసే ప్రతి చట్టం
మానవాభ్యుదయానికి
దారిదీపమై నిలుస్తుంది
నారీశక్తి వందన్ అధినియం
ఆమోదం మహిళా లోకానికి
విజయకేతనమైనిలుస్తుంది
మహిళా మేధస్సుతో
నవ భారతం
సుసంపన్నం
అవుతుంది



నేదునూరి కనకయ్య
9440245771

# తెలంగాణ కీర్తి కిరీటంలో కోహినూర్

హైదరాబాద్ నగర హృదయంలో, మూసీ నది తీరాన అద్భుత సౌందర్యంతో అలరారుతున్న సిటీ కళాశాల నేడు తెలంగాణ విద్యా రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఎన్నో మేధావులను, రాజకీయ నాయకులను, శాస్త్రవేత్తలను తీర్చిదిద్దిన ఈ విద్యా సంస్థ, నిజంగా "తెలంగాణ కీర్తి కిరీటంలోని కోహినూర్ వజ్రం"గా అభివర్ణించబడటానికి తగినదే. సుమారు శతాబ్ద కాల చరిత్ర కలిగిన ఈ కళాశాల భవనం నిర్మాణం 1919లో



ప్రారంభమై, 1921లో పూర్తయింది. అప్పటి 7వ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ చొరవతో ఈ నిర్మాణం చేపట్టబడింది. బ్రిటిష్ ఆర్కిటెక్ట్ విన్సెంట్ జిరోమ్ రూపొందించిన ప్రణాళికతో ఇండో-పర్షియన్ శైలిలో నిర్మించబడిన ఈ భవనం 64 గదులతో, విశాలమైన ప్రాంగణంతో, సుమారు 16 ఎకరాల విస్తీర్ణంలో విరాజిల్లుతోంది. సుమారు 8 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడిన ఈ కళాశాల భవనం నేటికీ రాజభవనాన్ని తలపించేలా గొప్పగా నిలిచింది. 2021 నాటికి ఈ భవనం 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని చారిత్రక కట్టడంగా గుర్తింపు పొందింది. సిటీ కళాశాల కేవలం విద్యా కేంద్రం మాత్రమే కాదు, ఉద్యమాల చరిత్రను మోసుకెళ్లిన పవిత్ర స్థలం కూడా. వందే మాతరం ఉద్యమం నుండి ప్రారంభమై తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వరకు అనేక సామాజిక, రాజకీయ పోరాటాలకు ఇది వేదికైంది. సిటీ కాలేజీ కాల్పుల ఘటనలో 7 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం చరిత్రలో విషాద ఘట్టంగా నిలిచింది. వందే మాతరం ఉద్యమంలో పాల్గొన్న 70 మంది విద్యార్థులను బహిష్కరించిన సందర్భంలో, నాగపూర్ యూనివర్సిటీ వారిని ఆహ్వానించడం ఆ కాలపు సంఘీభావాన్ని తెలియజేస్తుంది. ఈ విధంగా సిటీ కళాశాల ఉద్యమాలకు ఊపిరిగా నిలిచింది.విద్యా పరంగా కూడా ఈ కళాశాల విశేష ప్రగతి సాధించింది. ప్రారంభంలో కేవలం 30 మంది విద్యార్థులతో ఉర్దూ మాధ్యమంలో ఇంటర్మీడియట్ ప్రారంభమైన ఈ విద్యాసంస్థ, కాలక్రమేణ 1967లో డిగ్రీ కళాశాలగా అభివృద్ధి చెందింది. బీఏ, బీకాం వంటి కోర్సులు ప్రారంభమయ్యాయి. 2000 సంవత్సరం నుంచి పీజీ కోర్సులు కూడా అందుబాటులోకి వచ్చాయి. 2004-2005లో స్వయం ప్రతిపత్తి పొందిన ఈ కళాశాల, నేడు రాష్ట్రంలోని అగ్రశ్రేణి విద్యా సంస్థలలో ఒకటిగా నిలిచింది.

ప్రస్తుతం ప్రతి సంవత్సరం 1500 నుంచి 2000 మంది విద్యార్థులు ఇక్కడి 50కి పైగా కోర్సుల్లో ప్రవేశం పొందుతున్నారు. మొత్తం విద్యార్థుల సంఖ్య 7,000కు పైగా ఉంది. డిగ్రీలో సుమారు 4,500 మంది, ఇంటర్మీడియట్‌లో 2,000 మంది, పీజీలో 500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ (NAAC) ద్వారా A++ గ్రేడ్ పొందిన ఈ కళాశాల తన ప్రతిష్ఠను మరింత పెంచుకుంది. విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు కూడా ఈ కళాశాలలో ఉన్నాయి. జిమ్, క్రీడా విభాగాలు, NCC, NSS వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తున్నాయి. సైన్స్ విద్యార్థుల కోసం ఆధునిక ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్‌లు అందుబాటులో ఉన్నాయి. విశాలమైన ఆడిటోరియం, సెమినార్ హాల్స్ విద్యా కార్యక్రమాలకు అనుకూలంగా ఉంటాయి. సుమారు 80,000 పుస్తకాలతో ఉన్న గ్రంథాలయం విద్యార్థులకు అపారమైన జ్ఞానాన్ని అందిస్తోంది. సిటీ కళాశాల సాంస్కృతిక వైభవం కూడా ప్రత్యేకమే. ప్రతి సంవత్సరం బోనాల పండుగ సందర్భంగా ఇక్కడి విద్యార్థులు ప్రత్యేకంగా బోనం సమర్పించడం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారికి జరిగే ఈ ఊరేగింపు నగరంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. అలాగే బంజారా సంస్కృతికి చెందిన తీజ్ పండుగను కూడా కళాశాలలో నిర్వహించడం విశేషం. ఇటీవల పాత భవనాన్ని తలపించేలా కొత్త భవనాన్ని నిర్మించారు. సుమారు 10.25 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబడిన ఈ భవనం మూడు అంతస్తులతో, 36 విశాల గదులతో రూపొందించబడింది. కొత్త క్యాంటీన్, పచ్చని చెట్లు, ఆహ్లాదకర వాతావరణం విద్యార్థులకు మరింత అనుకూలంగా మారాయి. ఈ కళాశాల నుంచి మర్రి చెన్నారెడ్డి, శివరాజ్ పాటిల్, మఖ్దూమ్ మొహియుద్దీన్ వంటి ప్రముఖులు వెలుగొందడం దీని గొప్పతనాన్ని చాటుతోంది. విద్య, ఉద్యమాలు, సంస్కృతి——ఈ మూడు రంగాలలోనూ సిటీ కళాశాల తన ప్రత్యేక ముద్రను వేస్తూ, తెలంగాణ గర్వకారణంగా నిలుస్తోంది.

సి అనిల్ ముదిరాజ్



# జాతీయం-అంతర్జాతీయం



## ఇండోనేషియా గగనతలంపై ట్రంప్ కన్ను



ఇరాన్‌ను కట్టడి చేసేందుకు ఇరాన్ చుట్టూ ఉన్న శ్రీలంక, భారత గగనతలంపై అనుమతికి అమెరికా చేసిన ప్రతిపాదనలు బెడిసికొట్టాయి. దీంతో తాజాగా ఇండోనేషియా గగనతలంపై పూర్తి స్థాయి ప్రవేశ హక్కులు కల్పించే కుట్రలకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్టయింది. ఏప్రిల్ 13న అమెరికా, ఇండోనేషియాలు ఒక కీలక రక్షణ ఒప్పందంపై సంతకం చేయడానికి ఒక రోజు ముందు, అమెరికా సైనిక విమానాలకు ఇండోనేషియా గగనతలంపై పూర్తి స్థాయి ప్రవేశం కల్పించే ఒక రహస్య ప్రణాళికకు సంబంధించిన వర్గీకృత పత్రం ఒకటి డియా సంస్థ ద్వారా లీక్ అయ్యింది. హార్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించడంతో ప్రపంచ చమురు సరఫరాలు తలకిందులైన తరుణంలో, అటువంటి ప్రవేశం అమెరికాకు మరో వాణిజ్య కీలకమైన మలక్కా జలసంధిపై నిఘా ఉంచేందుకు మరింత సామర్థ్యాన్ని ఇచ్చేది. తాజా నివేదిక ఇండోనేషియాలో కలకలం సృష్టించింది. అందువల్ల, రక్షణ ఒప్పందంపై సంతకం చేసినప్పటికీ, అమెరికా విమానాల గగనతల ప్రవేశాన్ని దాని పరిధి నుంచి మినహాయించారు. అమెరికాకు చెందిన ఈ వర్గీకృత పత్రం(సీక్రెట్ అగ్రిమెంట్)పై నివేదికను, కేంద్ర విదేశాంగ మాజీ మంత్రి ఎం.జె. అక్బర్ స్థాపించిన 'సండే గార్డియన్' అనే డియా సంస్థ ఏప్రిల్ 12న ప్రచురించింది. ఈ ప్రణాళికను ఫిబ్రవరిలో వైట్ హౌస్‌లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో, డొనాల్డ్ ట్రంప్‌ల మధ్య జరిగిన సమావేశంలో చర్చించారు. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, ఇండోనేషియా రక్షణ మంత్రి షాఫ్రీ షామ్సుద్దీన్‌ల మధ్య ఏప్రిల్ 13న జరగాల్సిన సమావేశంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరగాల్సి ఉంది. కానీ అది ముందుకు సాగలేదు.

## ప్రపంచ దేశాలకు ఇరాన్ శుభవార్త

- హార్మూజ్ జలసంధిని వాణిజ్య నౌకల కోసం తెరిచినట్లు ప్రకటించిన ఇరాన్
- లెబనాన్‌లో కాల్పుల విరమణ కొనసాగినంత కాలం ఈ నిర్ణయం అమలు
- నిర్ణీత మార్గంలోనే నౌకలు ప్రయాణించాలని స్పష్టం చేసిన ఇరాన్
- ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీ అధికారిక ప్రకటన

ఇటీవల కాలంలో చమురు, ఎల్పీజీ సంక్షోభంలో అల్లాడిపోతున్న ప్రపంచ దేశాలకు ఇరాన్ తియ్యని కబురు వినిపించింది. అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన హార్మూజ్ జలసంధి విషయంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. హార్మూజ్ ను పూర్తిగా తెరిచినట్టు వెల్లడించింది. లెబనాన్‌లో అమలవుతున్న కాల్పుల విరమణ కొనసాగినంత కాలం, ఈ జలసంధి గుండా అన్ని రకాల వాణిజ్య నౌకల రాకపోకలకు అనుమతి ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీ శుక్రవారం అధికారికంగా వెల్లడించారు."లెబనాన్‌లో కాల్పుల విరమణ ఒప్పందానికి అనుగుణంగా, ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ పోర్ట్స్ అండ్ మారిటైమ్ ఆర్గనైజేషన్ ఇప్పటికే ప్రకటించిన సమన్వయ మార్గంలో, మిగిలిన కాల్పుల విరమణ కాలానికి హార్మూజ్ జలసంధి గుండా అన్ని వాణిజ్య నౌకల ప్రయాణానికి మార్గం పూర్తిగా తెరిచి ఉంటుంది" అని మంత్రి తన ప్రకటనలో పేర్కొన్నారు.

### హార్మూజ్ ను పూర్తిగా తెరిచామంటూ ప్రకటన



అంతర్జాతీయ చమురు వాణిజ్యంలో హార్మూజ్ జలసంధి అత్యంత వ్యూహాత్మకమైనది. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ తాజా నిర్ణయం వాణిజ్య వర్గాలకు ఊరటనిస్తోంది. అయితే, నౌకలు తమ దేశ మారిటైమ్ సంస్థ నిర్దేశించిన మార్గంలోనే ప్రయాణించాలనే షరతును ఇరాన్ విధించింది. లెబనాన్‌లో శాంతియుత వాతావరణం కొనసాగేలా చూసే చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## ఇరాన్‌యూఎస్ రెండో దఫా చర్చలు



- టెహ్రాన్ చేరుకున్న పాక్ ఆర్మీ చీఫ్

అమెరికా, ఇరాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంపై ఇరాన్ నాయకత్వంతో చర్చల కోసం పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ బుధవారం టెహ్రాన్ చేరుకున్నారు. అంతర్గత వ్యవహారాల మంత్రి మొహిసిన్ నక్వీతో కూడిన ప్రతినిధి బృందంలో మునీర్ కూడా ఉన్నారని సైనిక మీడియా విభాగం ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ ఒక ప్రకటనలో తెలిపింది. మధ్యవర్తిత్వ ప్రయత్నాల్లో భాగంగా వారిపర్యటన టెహ్రాన్ చేరుకున్నారని, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి వారికి స్వాగతం పలికినట్లు ఆ ప్రకటన తెలిపింది. ఇరాన్ నాయకత్వానికి అమెరికా సందేశాన్ని అందించడం, తదుపరి దశ చర్చల కోసం వ్యూహాత్మక ప్రణాళికను రచించడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొంది. వారాంతంలో ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చలు ఎటువంటి పురోగతి లేకుండా ముగిసిన తర్వాత, పాకిస్తాన్ ద్వారా అమెరికా సందేశాల మార్పిడి కొనసాగిందని బుధవారం ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి ధృవీకరించారు. ఆదివారం ఇరాన్ ప్రతినిధి బృందం టెహ్రాన్ కు తిరిగి వచ్చినప్పటి నుండి, పాకిస్తాన్ నుండి పలు సందేశాలు అందాయని ఇరాన్ ప్రభుత్వ డియా ఇర్నా తెలిపింది. ఒక పక్షం మరో పక్షంపై ఆంక్షలు విధించడం ఆధారంగా చర్చలు జరిగితే, అవి చర్చలు కావు. ఉదాహరణకు లేదా బలవంతంగా రుద్దడం అవుతుందని అన్నారు. ఇరాన్ ఎప్పటికీ ఆ ఆంక్షలకు లొంగదని అన్నారు. అధికారిక పర్యటన కోసం ఇరాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ బుధవారం సౌదీ అరేబియా, ఖతార్, టర్కీ వెళ్లినట్లు ప్రభుత్వ డియా తెలిపింది.

## హార్మూజ్‌లో కూలిన అమెరికా నిఘా డ్రోన్



ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా 238 మిలియన్ డాలర్ల (రూ.2,222 కోట్ల) విలువైన నిఘా డ్రోన్‌ను నష్టపోయింది. ఏప్రిల్ 9న హార్మూజ్ జలసంధిలో ఈ ఘటన జరిగినట్టు ఇప్పటికే వార్తలు రాగా.. తాజాగా అమెరికా నేవీ ధ్రువీకరించింది. ఎంక్యూ4జ ట్రిటన్ పేరున్న దీనిపై ఎటువంటి దాడి జరగలేదని.. సాంకేతిక లోపంతో కూలిపోయినట్టు పేర్కొంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదని వెల్లడించింది.అంతర్జాతీయ గగనతలంలో హార్మూజ్ జలసంధిపై గస్తీలో ఉండగా ట్రిటన్.. అకస్మాత్తుగా ఎమర్జెన్సీ కోడ్‌ను రిలీజ్ చేసింది. ఆ తర్వాత 50వేల అడుగుల ఎత్తు నుంచి 10వేల అడుగుల ఎత్తుకు దిగొచ్చింది. అనంతరం కనిపించకుండా పోయింది. నేవీ సేఫ్టీ కమాండ్ దీనిని క్లాస్ ఏ ప్రమాదం గా వర్గీకరించింది. 2 మిలియన్ డాలర్లకుపైగా నష్టాన్ని, ఎయిర్‌క్రాఫ్ట్ పూర్తిగా ధ్వంసం కావడాన్ని దీనికింద పరిగణిస్తారు. తాజాగా ఈ ప్రమాదాన్ని ధ్రువీకరించిన అమెరికా.. ఏ ప్రాంతంలో జరిగిందో మాత్రం బయటపెట్టలేదు.ట్రిటన్.. అమెరికా నేవీ ఆయుధశక్తిలో ఈ అధునాతన మానవరహిత వైమానిక వ్యవస్థల్లో ఒకటి. అధిక ఎత్తులో, సుదూర మిషన్ల కోసం దీనిని తీర్చిదిద్దారు. వ్యూహాత్మక జల మార్గాల్లో మారిటైమ్ ట్రాఫిక్, మిలిటరీ కదలికలను పర్యవేక్షించడంలో ఇది కీలకం. ఇప్పుడు దీనిని కోల్పోవడం అనేది యూఎస్ నేవీకి గట్టి దెబ్బే అని చెప్తున్నారు. ఇక, అమెరికాఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించిన అనంతరం ఈ ఘటన జరగడం గమనార్హం.

## సమాఖ్యవాదంపై దాడి

- రాజ్యాంగ 131వ సవరణ బిల్లుపై సిపిఎం

న్యూఢిల్లీ: సమాఖ్య సూత్రాలను దెబ్బతీస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై సిపిఎం ఎంపి కె రాధాకృష్ణన్ లోక్‌సభలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఆయన రూల్ 72 కింద నోటీసు ఇచ్చారు. సభలో కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామిక వ్యతిరేక చర్యలను తీవ్రంగా విమర్శించారు. రాజ్యాంగ సవరణలు సమాఖ్యవాదం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం వంటి విలువలను నిలబెట్టాలన్నారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వాలు లేదా ఇతర పార్టీలతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండా కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టిందన్నారు. ఇది సహకార సమాఖ్యవాద స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. '2023 సెప్టెంబర్ 28న ఆమోదించిన 'నారీ శక్తి వందన అధినియమ్' (మహిళా రిజర్వేషన్ చట్టం)ను జనాభా లెక్కలు అమలు చేస్తామని ప్రభుత్వం హా ఇచ్చింది. కానీ, ఇంకా జనాభా లెక్కలు నిర్వహించడానికి కూడా సిద్ధంగా లేని ప్రభుత్వం, ఆ వాగ్దానాన్ని మరిచిపోయి కొత్త సవరణతో ముందుకు రావడం వింతగా ఉంది' అని విమర్శించారు. 'రాబోయే ఎన్నికలకు ముందు ఈ కొత్త బిల్లు ఒక రాజకీయ నాటకం. ప్రభుత్వం ప్రజాస్వామ్య సంస్కరణల కంటే రాజకీయ లబ్ధికే ప్రాధాన్యత ఇస్తోంది. రాష్ట్రాల అధికారాన్ని హస్తగతం చేసుకుని, కేంద్రంలో అధికారాన్ని కూడగట్టేందుకు ఇది ఒక ఎత్తుగడ. తగినంత చర్చలు లేకుండా ఇలాంటి కీలకమైన సవరణలను హడావిడిగా ఆమోదించడం ప్రజాస్వామ్య వ్యతిరేకం' అని అన్నారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులను, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని బలహీనపరిచే ఈ బిల్లును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. కొత్త సవరణలు తీసుకురావడానికి ముందు, ప్రస్తుతం ఆమోదించిన మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయడానికి జనాభా లెక్కల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి రాజ్యాంగ విరుద్ధమైన చర్యలను పార్లమెంటు లోపల, వెలుపల తీవ్రంగా వ్యతిరేకిస్తామని ఆయన పేర్కొన్నారు.



## డీలిమిటేషన్‌ను వెనక్కి తీసుకోవాలి

న్యూఢిల్లీ: డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) బిల్లును వెనక్కి తీసుకోవాలని లోక్‌సభలో ప్రతిపక్షాలు ముక్త కంఠంతో డిమాండ్ చేశాయి. ఉమహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో డీలిమిటేషన్ బిల్లును తీసుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేం అనుకూలం. కానీ డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణ, ఈశాన్య రాష్ట్రాలతో పాటు, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలు నష్టపోతు న్నాయి. పెంచిన సీట్ల సంఖ్యను ఎవరు నిర్ణయిస్తారు? ఏ ప్రాతిపదికన నిర్ణయిస్తారు? ఏ రాష్ట్రానికి ఎన్ని సీట్లు ? 2029 ఎన్నికల్లో గెలవడం కోసమే డీలిమిటేషన్ బిల్లును తీసుకొచ్చారు. అందుకే అసోం, జమ్మూ కాశ్మీర్‌లో వలే డీలిమిటేషన్ వంటి వక్ర మార్గాన్ని ఎంచుకున్నారు. ప్రజలు చాలా విజ్ఞాన వంతులు. మోసాన్ని తెలుసుకుంటారు'' అని ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి. ఉమహిళా రిజర్వేషన్ బిల్లు 2023లో ఆమోదం పొందింది. కానీ 2024 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లను అమలు చేయలేదు. హఠాత్తుగా ఇప్పుడు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న వేళ మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుతో హడావుడి చేస్తున్నారు. మోడీ



ప్రభుత్వం అసలు లక్ష్యం మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం కాదు. డీలిమిటేషన్ బిల్లు ఆమోదంతో తమకు నచ్చినట్టు లోక్‌సభ సీట్లు పెంచుకోవడమే. దేశ మహిళలను చీట్ చేస్తున్నారు. దాన్ని అంగీకరించం'' అని ప్రతిపక్షాలు మండిపడ్డాయి. గురువారం లోక్‌సభలో మహిళా రిజర్వేషన్లకు సంబంధించి రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు2026ను కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ప్రవేశపెట్టారు. డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) బిల్లు2026, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు2026లను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రవేశపెట్టారు.

## గులేరియా హత్యను నిరసిస్తూ హిమాచల్‌భవన్ వద్ద ధర్నా

న్యూఢిల్లీ : హిమాచల్‌ప్రదేశ్‌లో భారత విద్యార్థి సమాఖ్య (ఎస్‌ఎఫ్‌ఐ) నేత, బిబిఎ విద్యార్థిని సియా గులేరా (19) దారుణ హత్యను ఖండిస్తూ న్యూఢిల్లీలోని హిమాచల్‌భవన్ వద్ద ఎస్‌ఎఫ్‌ఐ, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో గురువారం నాడు ధర్నా చేపట్టారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు హిమాచల్‌ప్రదేశ్ భవన్‌కు ర్యాలీగా వెళ్తున్న ఎస్‌ఎఫ్‌ఐ, ఐద్వా నేతలను ఢిల్లీ పోలీసులు, ఆర్‌పిఎఫ్ బలగాలు అడ్డుకున్నాయి. ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత అధ్యక్షులు ఆదర్శ్ ఎం సాజీ,ఉపాధ్యక్షులు సుభాష్ జాఖర్, ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షులు సూరజ్ ఎలామన్, ఐద్వా అఖిల భారత సంయుక్త కార్యదర్శి ఆశా శర్మ, ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి కవితా శర్మతో సహా 40 మంది పైగా విద్యార్థి, మహిళా సంఘాల నేతలను పోలీసులు అరెస్టు చేసి..అక్కడి నుంచి బలవంతంగా తరలించారు. ఈ నెల 13న హిమాచల్‌ప్రదేశ్‌లో మండిలోని గోపాలపురంలో కళాశాలకు వెళ్తున్న సమయంలో పట్టపగలే సియా గులేరాను గుర్తు తెలియని దుండగులు మారణాయుధాలతో దాడి చేసి హత్య చేశారు. ఈ దాడిని ఖండిస్తూ హిమాచల్‌ప్రదేశ్ లో పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగానే 'జస్టిస్ ఫర్ సియా గులేరియా' నినాదంతో ఢిల్లీలో ఎస్‌ఎఫ్‌ఐ, ఐద్వా ఆధ్వర్యాన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గులేరియా హత్యపై సమగ్ర విచారణ చేపట్టి, దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే అరెస్టు చేసిన నిందితులు మత్తుపదార్థాలు తీసుకున్నట్లు తేలిందని, రాష్ట్రంలో డ్రగ్స్ మహమ్మారి ఎంతటి భయానకంగా ఉందో ఈ ఘటన తెలియజేస్తోందన్నారు. మహిళలకు భద్రత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. సియా గులేరియాకు న్యాయం జరగాలని, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా చూడాలని డిమాండ్ చేశారు.




## బాంబు పేలుళ్లకు భాజపా కుట్ర


- మమతా బెనర్జీ ఆరోపణలు



భాజపాపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ సంచలన ఆరోపణలు చేశారు. ఆ పార్టీ బాంబు పేలుళ్లకు కుట్ర పన్నుతుందన్నారు. ఎన్‌ఐఏను రంగంలోకి దింపి.. ఆ నిందను మరొకరిపై వేసేందుకు ప్రణాళికలు రచిస్తుందని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో దిన్హాటాలో జరిగిన ఓ ప్రచార సభలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పోలింగ్ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో.. బయటి వ్యక్తులను ఉపయోగించి బెంగాల్‌లో అల్లర్లు సృష్టించే అవకాశాలు ఉన్నాయని మమత ఆరోపించారు. ఈ క్రమంలోనే స్థానిక యువకులు కూడా అరెస్ట్ కావొచ్చన్నారు. 'ఎన్‌ఐఏను రంగంలోకి దించి.. బాంబు పేల్చడం.. తర్వాత ఆ నేరాన్ని వేరొకరిపై వేసేయడమే భాజపా (ఃఏఖ) ప్రణాళిక. వారు బయటి నుంచి కొంతమంది వ్యక్తులను తీసుకొస్తారు. పై (ప్రజలను ఉద్దేశిస్తూ) ఆరోపణలు చేసి.. యువకులను అరెస్టు చేస్తారు. ఇది కేవలం కొన్ని రోజుల వ్యవహారమే. ఓపికగా ఉండండి. ఘర్షణలకు దూరంగా ఉండండి. అల్లర్లు సృష్టించి.. ఓట్లు కొట్టేయాలని చూస్తారు. అవసరమైతే రాత్రి వేళల్లో కూడా వారిని నిశితంగా పర్యవేక్షించండి' అని మమత అన్నారు. అంతకుముందు జరిగిన మరో సభలో.. బెంగాల్ గుర్తింపును, రాజకీయ హక్కులను దెబ్బతీసేందుకు భాజపా ప్రయత్నిస్తోందని మమతా బెనర్జీ ఆరోపించారు. కాగా.. బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

## ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య కాల్పుల విరమణ


- మరోసారి గొప్పలు చెప్పకున్న ట్రంప్



ఇజ్రాయెల్, లెబనాన్ దేశాలు 10 రోజుల పాటు కాల్పుల విరమణకు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం వెల్లడించారు. గత కొన్ని వారాలుగా రెండు దేశాల సరిహద్దుల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్న క్రమంలో ఇది అరుదైన దౌత్య పురోగతిగా ఆయన అభివర్ణించారు. అటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో, ఇటు లెబనాన్ అధ్యక్షుడు జోసఫ్ ఆన్‌తో అద్భుతమైన సంభాషణలు జరిగినట్టు ట్రంప్ తెలిపారు. 'కాల్పుల విరమణ 5 పీఎం ఈఎస్‌టీకి ప్రారంభమవుతుంది' అని ఆయన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా 9 యుద్ధాలను పరిష్కరించడం నాకు దక్కిన గౌరవం. ఇది 10వది. దీనిని కూడా విజయవంతం చేద్దాం' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందానికి ముందు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, లెబనాన్ రాయబారులు వాషింగ్టన్‌లో సమావేశమయ్యారు. 1980ల తర్వాత ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష చర్చలు జరగడం ఇదే తొలిసారి. లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటివరకు 2,000 మందికి పైగా మరణించగా, పది లక్షల మందికి పైగా నిరాశ్రయులయ్యారు. కాగా, దక్షిణ లెబనాన్‌లో ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళంలో 642 మంది భారత సైనికులు కూడా సేవలందిస్తున్నారు. ఈ కాల్పుల విరమణను ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ స్వాగతించారు. ఇరు దేశాల మధ్య శాశ్వత శాంతి కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## సమాన, న్యాయబద్ధమైన పునర్విభజన జరగాలి

న్యూఢిల్లీ : ఒంటెద్దు పోకడతో కాకుండా అన్ని రాష్ట్రాలకూ, ప్రాంతాలకూ సమానమైన, న్యాయబద్ధమైన రీతిలోనే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఇదివరకే స్పష్టం చేసింది. విస్తృత సంప్రదింపుల ద్వారా ఏకాభిప్రాయంతో ఈ ప్రక్రియ చేపట్టాల్సివుంటుందని తేల్చి చెప్పింది. ఈ మేరకు పార్టీ 24వ అఖిల భారత మహాసభలో ఒక తీర్మానం కూడా చేసింది. ప్రస్తుతం పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్ బిల్లును ముడి పెట్టి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని సర్వత్రా వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో సిపిఎం 24వ మహాసభ తీర్మానాన్ని ఆకలింపు చేసుకోవడం ఎంతో అవసరం?నాటి తీర్మాన పాఠం ఇక్కడ అందిస్తున్నాం.. పార్లమెంట్‌లో ఏ రాష్ట్రానికైనా వుండే దామాషా ప్రాతినిధ్య వాటాను తగ్గించే లేదా కుదించే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను దేనినైనా సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఈ కీలకమైన అంశంపై స్థూలంగా ఏకాభిప్రాయాన్ని సాధించేందుకు అన్ని రాజకీయ పార్టీలతో, రాష్ట్ర ప్రభుత్వాలతో విస్తృతంగా చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని మహాసభ కోరుతోంది. పార్లమెంట్, రాష్ట్రాల శాసనసభల సీట్ల సంఖ్యపై గల స్తంభన వచ్చే ఏడాది చివరితో పూర్తి కానుండడంతో 2026 తర్వాత మొదటి జనగణన నిర్వహించిన అనంతరం తాజాగా నియోజకవర్గాల పునర్విభజన అవసరమవుతుంది. 1976లో ఎమర్జన్సీ సమయంలో తీసుకువచ్చిన 42వ రాజ్యాంగ సవరణ, జనాభా నియంత్రణ చర్యలను పెంపొందించేందుకు వీలుగా తొలుత సీట్ల కేటాయింపులను స్తంభింపచేసింది. ఈ స్తంభనను తర్వాత వాజ్‌పేయి ప్రభుత్వం 2026 వరకు పొడిగించింది. చారిత్రకంగా, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలు 1952, 1963, 1973ల్లో నిర్వహించారు. అయితే, 1976లో స్తంభన నేపథ్యంలో జనాభా ప్రాతిపదికన పున:పంపిణీపై నెలకొన్న ఆందోళనలను పరిష్కరించేందుకు తదనుగుణమైన సద్దుబాట్లు వాయిదా వేశారు.



## బేషరుతుగా మహిళా రిజర్వేషన్ల అమలు

న్యూఢిల్లీ : ఎలాంటి షరతులు లేకుండా మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని వివిధ జాతీయ మహిళా సంఘాలు డిమాండ్ చేశాయి. మహిళలకు రాజకీయ రిజర్వేషన్లనేవి 30 ఏళ్లకు పైగా సాగిన నిరంతర పోరాట ఫలితమని, వీటిని షరతులతో ఆలస్యం చేస్తూ నీరుగార్చడం గానీ, వాయిదా వేయడం గానీ సాధ్యం కాదని స్పష్టం చేశాయి. ఈ రిజర్వేషన్లపై విధించిన ఎలాంటి షరతులనైనా తిరస్కరిస్తున్నామని మహిళా సంఘాలు ప్రకటించాయి. ఈ మేరకు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో నారీ శక్తి వందన్ చట్టం (ఎన్‌ఎస్‌విఎ) సవరణలను తొందరపాటుతో, సరైన ప్రజాస్వామ్య పద్ధతులు పాటించకుండా రూపొందించడాన్ని సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అత్యంత ప్రాధాన్యత గల ఈ బిల్లును మహిళా సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో సహా సంబంధిత భాగస్వామ్యులను సంప్రదించకుండా ఆమోదించవద్దని, ఎటువంటి సంప్రదింపులు లేకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తుందని మహిళా సంఘాలు విమర్శించాయి. అలాగే, హడావిడిగా సీట్లను పెంచాలన్న ఏ ప్రతిపాదననూ తాము అంగీకరించమని, ఎందుకంటే పెంచిన సీట్లను ఎలా విభజిస్తారనే దానిపై స్పష్టత లేదని సంఘాలు పేర్కొన్నాయి. ఇటువంటి చర్యలు అధికార పార్టీల పితృస్వామ్య మనస్తత్వానికి స్పష్టమైన నిదర్శనమని విమర్శించాయి. ఇలాంటి చర్య మహిళా ప్రాతినిధ్యాన్ని తగ్గించడమే కాక, రిజర్వేషన్ల అమలును వాయిదా వేయడానికి వేసిన ఎత్తుగడని విమర్శించాయి. మహిళా రిజర్వేషన్‌కు జనాభా లెక్కలతో సంబంధం లేదని, కాబట్టి రిజర్వేషన్ల అమలును ఎప్పుడో జరగబోయే జనాభా లెక్కలతో ముడిపెట్టడం అనిశ్చితిని సృష్టించడానికి, నిరవధిక జాప్యాలకు దారితీస్తుందని సంఘాలు తెలిపాయి.



## డీల్‌కు ఇరాన్ నో అంటే దాడులకు మేం రెడీ




శాంతి ఒప్పందానికి ఇరాన్ అంగీకరించకపోతే మళ్లీ దాడులు మొదలుపెడతామని అమెరికా హెచ్చరించింది. తమ మిలిటరీ బలగాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించింది. గతం కంటే మరింత బలీయంగా పోరుకు సిద్ధంగా ఉన్నట్లు ఆ దేశ రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ పేర్కొన్నారు. ఈ మేరకు పెంటగాన్‌లో ఇరాన్ అంశంపై డియాతో మాట్లాడారు. అవసరమైతే ఇరాన్ పోర్టుల నుంచి నౌకల రాకపోకలు దీర్ఘకాలం అడ్డుకునేందుకు సిద్ధమన్నారు. ''ఒక సుసంపన్నమైన భవిష్యత్ కోసం, తమ దేశ పౌరుల కోసం ఇరాన్ ఒక మంచి నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నా. అలా కాకుండా అవివేకంగా వ్యవహరిస్తే మాత్రం నౌకల రాకపోకలు స్తంభింపజేస్తాం. ఇంధన మౌలిక సదుపాయాలపై, విద్యుత్ కేంద్రాలపై బాంబుల వర్షం కురిపిస్తాం'' అని హెచ్చరించారు. ఈ విరామ సమయంలో అమెరికా సంయుక్త దళాలు తమ పోరాటాన్ని తిరిగి కొనసాగించేందుకు సిద్ధంగా ఉన్నాయని జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డాన్ కేన్ పేర్కొన్నారు. ఇరాన్‌తో యుద్ధం త్వరలోనే ముగుస్తుందని.. అందుకు అత్యంత చేరువగా ఉన్నామని ట్రంప్ బుధవారం పేర్కొన్నారు. తమతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ఇరాన్ తీవ్రంగా ప్రయత్నిస్తోందని చెప్పారు. కాల్పుల విరమణ గడువు పొడిగింపునకు కాకుండా, శాశ్వత శాంతి ఒప్పందంవైపే తాము మొగ్గుచూపుతున్నామని అన్నారు. అమెరికాఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గడువు ఈ నెల 22తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదుర్చుకునేలా ఆ దేశంపై అమెరికా ఒత్తిడి పెంచుతున్నట్లు కనిపిస్తోంది.

## నోయిడాలో ఎంఎ బేబీ పర్యటన



న్యూఢిల్లీ : పోలీసులు అరెస్టు చేసిన, వారు చేతిలో దారుణంగా దెబ్బలు తిన్న నాయకుల, కార్మికుల కుటుంబాలను పరామర్శించేందుకు నోయిడాలో శుక్రవారం సిపిఎం ప్రధానకార్యదర్శి ఎంఎ బేబీ పర్యటించనున్నారు. నోయిడా, పరిసర ప్రాంతాల్లో మెరుగైన వేతనాలు, ఇతర డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న కార్మికులపై ఉత్తరప్రదేశ్, హర్యానా ప్రభుత్వాలు అరెస్టులు, లాఠీఛార్జీలు, నిర్బంధనాలు, దేశవ్యతిరేక ఆరోపణలతో తీవ్రస్థాయిలో అణిచివేతకు పాల్పడుతున్న సంగతి తెలిసిందే. గురువారం ముందుగా ఉదయం 9 గంటలకు సిపిఎం కేంద్ర కమిటీ కార్యాలయం ఎకె గోపాలన్ భవన్ నుంచి పార్టీ పార్లమెంట్ సభ్యులతో కలిసి ఎంఎ బేబీ బయలుదేరనున్నారు. నోయిడా సెక్టార్ 8లో బాన్స్‌బల్లి మార్కెట్ వద్ద నిర్బంధంలో ఉన్న నాయకుల కుటుంబాలతో బేబీ సమావేశం కానున్నారు. అనంతరం వీరితో కలిసి ఉదయం 11 గంటలకు జిల్లా మేజిస్ట్రేట్‌ను కలుస్తారు. ఈ కార్యక్రమం తరువాత పోలీసులు అరెస్టు చేసి, వారి దాడిలో గాయపడిన కార్మికుల కుటుంబాలను ఎంఎ బేబీ పరామర్శిస్తారు.

# కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## ఆసుపత్రిలో రోగులకు..
# మెరుగైన సేవలు అందించాలి



**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**గోదావరిఖని ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ**
**సీసీ రోడ్డు పనులు, పరిశుభ్రత, శానిటేషన్**
**పనితీరును మెరుగుపర్చాలని అధికారుల సూచన**
**అదనపు ఓపీ బ్లాక్ ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి**

**పెద్దపల్లి, (వుదయం ప్రతినిధి)** శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష (రామగుండం)గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి,ఆసుపత్రిలోని మెడికల్ ఓపీ, న్యూ బ్లాక్, ఐసీయూ బ్లాక్, ఎమర్జెన్సీ విభాగం, డ్యూటీ డాక్టర్స్ గదులను పరిశీలించి,రోగులకు అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకుని, అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆసుపత్రి ప్రాంగణంలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. శానిటేషన్ పనితీరును మెరుగుపర్చాలని సంబంధిత ఏజెన్సీకి సూచిస్తూ, తక్షణమే తనను కలవాలని ఆదేశించారు.రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బెడ్ స్ట్రెంగ్త్ పెంపు కోసం చర్యలు చేపట్టాలని, మెడిసిన్ విభాగానికి అదనంగా ఒక ఓపీ బ్లాక్ ఏర్పాటు చేయాలని సూచించారు. ల్యాబ్ యంత్రాలు, ఏసీ వంటి పరికరాల్లో ఎలాంటి లోపాలు వచ్చినా వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డాక్టర్ లు కృపా బాయి,రాజు,సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎండాకాలం.. జాగ్రత్తలు పాటించాలి
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల, వుదయం ప్రతినిధి:** ఎండాకాలం నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే జాగ్రత్తలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ అర్బన్ ఆరోగ్య వైద్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్లు, ఓపీ రిజిస్టర్ పరిశీలించి.. సూచనలు చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీల రిజిస్ట్రేషన్, టీకాలు, మందుల పంపిణీపై ఆరాతీశారు. పలువురు పేషెంట్లతో మాట్లాడి .. వారి అనారోగ్య సమస్యలను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు. పరిశీలనలో వైద్యురాలు రేణుక, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# మాణిక్ గూడ గ్రామ సంరక్షణకు చర్యలు



**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా మండలంలోని కుమ్రం భీం ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా మాణిక్ గూడ గ్రామానికి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె .హరిత అన్నారు.ఫిబ్రవరి నెలలో మాణిక్ గుడా గ్రామ సందర్శన సమయంలో జిల్లా కలెక్టర్ దృష్టికి గిరిజనులు పలు సమస్యలను తీసుకువెళ్లడంతో పాటు ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా తమ గ్రామానికి ఉందని వివరించారు.స్పందించిన కలెక్టర్ నివేదికలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడంతో రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. దాదాపు 46 లక్షల రూపాయలతో రక్షణ గోడకు శుక్రవారం కలెక్టర్ ఎమ్మెల్యే కోవలక్ష్మితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు ద్వారా గ్రామానికి ఎలాంటి నష్టం జరగకుండా శాశ్వత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముంపు ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ జిల్లా యంత్రాంగం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ గోడ పునర్నిర్మాణ పనుల ద్వారా గ్రామానికి తలెత్తుతున్న భూమి కోత సమస్య తీరడమే కాకుండా, భవిష్యత్తులో ప్రాజెక్టు ముంపు నుండి గ్రామస్తులకు పూర్తి రక్షణ లభిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ గుణవంతురావ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల
# ఉద్యోగుల ఆందోళన
**డిమాండ్ల సాధనకుం నల్ల బ్యాడ్జీలతో నిరసన**





**కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):** కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. తమ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కొత్త పిఆర్‌సి ని అమలు చేయాలని, పెండింగ్ డిఏలతో పాటుగా పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే అందజేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసనలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవడం లేదని, తమ డిమాండ్లను నెరవేర్చే వరకు నిరసన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పెండింగ్ బిల్లులు చాలా కాలంగా బకాయి ఉన్నాయని, ప్రభుత్వం తక్షణమే వీటిని విడుదల చేయాలి. కొత్త పిఆర్‌సి ని అమలు చేయకపోవడం వల్ల ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని, పదవి విరమణ గాంచిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను అందజేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తుందని ఇది చాలా అన్యాయమని అన్నారు. తమ డిమాండ్లను నెరవేర్చడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు ఆశిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే తమకు న్యాయం చేయాలని సిబ్బంది డిమాండ్ చేశారు.

## అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి)** అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు రాజ దేశ్పాండే గారి ఆదేశానుసారం ప్రతి అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్మల్లోని బస్టాండ్ సమీపంలో గల నాగ మాత దేవాలయ ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది.నేటి అన్నప్రసాద వితరణ దాతగా "పత్తి సువర్ణ శివప్రసాద్" దంపతులు వారి మాతృమూర్తి కీర్తిశేషులు పత్తి పార్వతి జ్ఞాపకార్థం నేడు అన్నప్రసాద వితరణ దాతలు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి హరిహర క్షేత్రం ఆలయ గురుస్వామి మూర్తి గురు స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమితి నిర్వాహకులు మాట్లాడుతూ అమావాస్య రోజున అన్న ప్రసాద వితరణ చేయడం పితృదేవతల్ని స్మరించడం లాంటిదని అన్న దాన ప్రభువు అయ్యప్ప స్వామిని సేవించడం పూర్వజన్మ సుకృతం అని ప్రతి ఒక్కరూ అమావాస్య రోజున అన్నదానం చేసి ఆ భగవంతుని కృపకు పాత్రులు కావాలని అన్నదానం మహాదానమని వారు తెలిపారు. ప్రచార సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటగిరి నందకిషోర్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు కోటగిరి గోపి, ప్రధాన కార్యదర్శి హరి వర్మ ,కోశాధికారి కందుల శేఖర్ ,ప్రచార కార్యదర్శి మంచిర్యాల శ్రావణ్ కుమార్, సలహా సభ్యులు శ్రీనివాసరావు, బెజ్జంకి బ్రహ్మేందర్ పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్



**జగిత్యాల (వుదయం ప్రతినిధి)** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా బుగ్గారం మండలం యశ్వంత్రావుపేట్ గ్రామాన్ని శుక్రవారం సందర్శించి నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించారు గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు అంగన్వాడీ భవనాల నిర్మాణ స్థితిని పరిశీలించి తగు సూచనలు అందించారు పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు అనంతరం బుగ్గారం మండల కేంద్రంలో పర్యటించి నిర్మాణంలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం మండల రెవెన్యూ కార్యాలయం గ్రామ పంచాయతీ భవన నిర్మాణం సమయపాలన పాటిస్తూ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు గ్రామ పంచాయతీ భవన నిర్మాణం మహిళా సంఘ భవన నిర్మాణ పనులను నిశితంగా పరిశీలించారు కాంట్రాక్టర్లు పనులను నిర్లక్ష్యం చేయకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు అధికారులు నిర్మాణంలో ఉన్న పనులు త్వరగా పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు నాణ్యత ప్రమాణాలు పాటించడం తప్పనిసరి అని అన్నారు ప్రజా అవసరాలకు అనుగుణంగా నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ డిఆర్డిఓ రఘువరన్ పిడి హౌసింగ్ ప్రసాద్ పంచాయతీ రాజ్ డిఈ గోపాల్ తహసిల్దార్ భూమేశ్వర్ ఎంపీడీవో వాసవి సర్పంచ్ లు, అధికారులు పాల్గొన్నారు

# పెండింగ్ సమస్యలపై నిరసన



**ఆసిఫాబాద్, (వుదయం ప్రతినిధి)** తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర కమిటీ ఏప్రిల్ 7న నిర్వహించిన విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో తీసుకున్న తీర్మానం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాలు, సెక్రటేరియట్, హెచ్ఓడీ కార్యాలయాలు, మండల , డివిజన్ కార్యాలయాలలో సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ముఖ్యమైన నాలుగు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. రెండవ పీఆర్‌సీ నివేదికను వెంటనే విడుదల చేసి 51 శాతం ఫిట్‌మెంట్‌తో జూన్ 2లోపు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.13 వేల కోట్ల బిల్లులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి రిటైర్ అయిన ఉద్యోగులు, పెన్షనర్లు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య కార్డుల అమలులో ఉన్న ఆలస్యాన్ని తొలగించి కొత్త ఈహెచ్ఎస్ విధానంతో మే నెల నుంచి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ ను పునరుద్ధరించాలని, ముఖ్యంగా 2004 సెప్టెంబర్ 1కు ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు వెంటనే ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన మరిన్ని 64 పెండింగ్ అంశాలను కూడా ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని కోరింది.ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం ఇండ్ల లో ..
# సదుపాయాలు కల్పిస్తాం
**-మున్సిపల్ చైర్ పర్సన్ గొడిశెల సంధ్యారాణి**



**మంచిర్యాల,రామకృష్ణాపూర్ ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి)**
మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మున్సిపల్ చైర్మన్ గోడిసెల సంధ్యారాణిరాజారమేష్ అన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో త్రాగు నీరు వసతి కొరకు చేస్తున్న పనులను వార్డు కౌన్సిలర్ సాంబయ్య తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చైర్మెన్ గా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా డబుల్ బెడ్రూమ్ ఇండ్లను సందర్శించిన సమయంలో లబ్దిదారులు అనేకమైన సమస్యలను తెలిపారని దానిలో భాగంగానే నీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. లబ్దిదారులు వెంటనే వారికి కేటాయించిన ఇండ్లలోకి రావాలని సూచించారు. అలాగే రానున్న రోజుల్లో డ్రైనేజితో పాటు ఇతర సమస్యలను పరిష్కారిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆమె వెంట మున్సిపల్ అధికారులు, బిఆర్ఎస్, సిపిఐ నాయకులు ఉన్నారు.

# ఎయిర్‌పోర్ట్ కల..
# సాకారం దిశగా ముందడుగు
**ఓఎల్ఎస్ జాయింట్ ఫీల్డ్ సర్వే పూర్తి**
**1540 ఎకరాల భూ సేకరణపై అధికారుల దృష్టి**



**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లాలో ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌తో పాటు విమానాశ్రయం ఏర్పాటు దిశగా కీలక ముందడుగు పడింది. కేంద్ర రక్షణ శాఖ, ఎయిర్ ఫోర్స్ అథారిటీ, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో కూడిన జాయింట్ బృందం శుక్రవారం ఓఎల్ఎస్ (అబ్స్టాకిల్ లిమిటేషన్ సర్ఫేస్) జాయింట్ ఫీల్డ్ సర్వే నిర్వహించి ప్రతిపాదిత ప్రాంతాలను పరిశీలించింది. ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సుమారు 1540 ఎకరాల భూమి అవసరమని అధికారులు వెల్లడించారు.తెలంగాణకు ఉత్తర ద్వారంగా భావించే ఆదిలాబాద్‌లో పూర్తిస్థాయి ఎయిర్ ఫోర్స్ స్టేషన్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇటీవల కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటు అవసరాన్ని గుర్తించి ప్రాథమిక ఆమోదం తెలిపినట్లు అధికారులు వివరించారు. ప్రతిపాదిత ప్రాజెక్టులో భాగంగా సుమారు 2.5 కిలోమీటర్ల పొడవైన రన్‌వే, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) టవర్, టర్మినల్ భవనం, ఆధునిక సౌకర్యాలతో కూడిన ఎయిర్ ఫోర్స్ స్టేషన్ నిర్మాణం చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. కేంద్ర రక్షణ శాఖ ఆధీనంలో ఇప్పటికే 369 ఎకరాల భూమి ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 450 ఎకరాల భూసేకరణకు సూత్రప్రాయంగా అంగీకరించినట్లు వెల్లడించారు. మిగిలిన భూమి అవసరాన్ని తీర్చేందుకు మూతపడిన సీసీఐ ఫ్యాక్టరీ పరిధిలోని భూములను కూడా పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. జాయింట్ ఓఎల్ఎస్ సర్వే అనంతరం 20 రోజుల్లో సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆ నివేదిక ఆధారంగా మాస్టర్ ప్లాన్ రూపకల్పన, భూసేకరణ ప్రక్రియ, నిర్మాణ పనులపై తదుపరి నిర్ణయాలు తీసుకోనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టు అమలైతే ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కొత్త దశ ప్రారంభమవుతుందని అన్నారు. భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందేలా ప్రజాభిప్రాయం తీసుకుని చర్యలు చేపడతామని తెలిపారు. నిర్మాణాల నష్టం తక్కువగా ఉండేలా ప్రణాళికలు రూపొందించేందుకు అధికారులతో చర్చలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.జాయింట్ సర్వేలో అధికారులు జేపీ సబర్వాల్, ఎస్.జీ. ఇగ్గా, రాజీవ్ శకుల్, స్వీటీ కాత్యాయని, కల్నల్ నటరాజ్, ఎస్కే రెడ్డి, ఆర్డీఓ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలి
**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి)** జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్దేశిత గడువుల్లోనే కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు కలుగకుండా కేంద్రాల వద్ద టెంట్లు, త్రాగునీరు, విశ్రాంతి సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. అలాగే, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయాలు లేకుండా తగినన్ని గన్నీ సంచులు, తూకపు యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వం అందించిన చెక్‌లిస్ట్ ప్రకారం అన్ని సామాగ్రి సమగ్రంగా ఉందో లేదో పరిశీలించి, పరికరాలు సక్రమంగా పనిచేసేలా ముందస్తు తనిఖీలు చేయాలని సూచించారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో నిబంధనలకు అనుగుణంగా రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని, ధాన్యం స్వీకరణలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, మార్క్‌ఫెడ్ ప్రతినిధులు మహేష్, మిలర్స్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**ధర్మపురి, (వుదయం ప్రతినిధి):** తెలంగాణ ప్రభుత్వం జూన్ 2వ తేదీ లోపు నూతన పీఆర్సీ ప్రకటించాలని, అలాగే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయా లని తపస్ డిమాండ్ చేసింది.శుక్రవా రం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దా ర్‌కు వినతిపత్రం సమ ర్పించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభు త్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభు త్వం జాప్యం చేయ కూడదని కోరారు. డీఏ లను వెంటనే విడుదల చేయా లని,ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేశారు. తపస్ జిల్లా బాధ్యులు బండి మహేష్, బక్కశెట్టి రవీందర్, కాశెట్టి రమేష్, శీలం రాజేష్,బండి ప్రవీణ్,మండల అధ్యక్షులు బుర పురెడ్డి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మారం పల్లి రాజేష్‌తో పాటు కాశెట్టి శ్రీనివాస్, కనపర్తి సంతోష్, నాయుడు,కాశెట్టి ,పోచన్న, చంద్ర హరి పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్ | మెదక్ ఉమ్మడి జిల్లాల వార్తలు



## తెలంగాణపై బీజేపీ విషం

- తేజస్వీ సూర్య వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నిప్పులు
- భారత్-పాక్ విభజనతో పోల్చడం మూర్ఖత్వం
- అమరవీరుల త్యాగాలను అవమానిస్తారా?
- బేషరతుగా క్షమాపణ చెప్పాలని సిద్దిపేట బిఆర్ఎస్ నేతల డిమాండ్

సిద్దిపేట, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై మరోసారి బీజేపీ తన నైజాన్ని చాటుకుందని, ఆ పార్టీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విభజనను ఇండియాపాకిస్థాన్ విభజనతో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డు బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనమల్ల రాములు, పట్టణ కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు జక్కుల రాజు మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం, వేలాది మంది బలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణను విద్వేషపూరిత విభజనతో పోల్చడం చరిత్రను అవమానించడమేనని మండిపడ్డారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో" అన్న అకుంఠిత దీక్షతో, విద్యార్థులు, ఉద్యోగుల పోరాటంతో సిద్ధించిన రాష్ట్రాన్ని కించపరచడం బీజేపీ అహంకారానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణను అవమానిస్తుంటే రాష్ట్ర బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారని, ప్రజలు ఓట్లేసింది ఇందుకేనా అని ప్రశ్నించారు. తేజస్వీ సూర్య తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ దిష్టిబొమ్మలను దహనం చేస్తామని, ఆ పార్టీ ఎంపీలను గ్రామాల్లో తిరగనివ్వబోమని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాకి గాంధీ, ఉప్పరి చిరుక్రాంతి, తండ రాజు, బత్తుల ఆకాష్, తమ్మడి రాజు, ఏనుగుల ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## రబీ సీజన్‌కు వరి కొనుగోలు ఏర్పాట్లు చేయాలి

**వరి కొనుగోలులో ఎక్కడైనా అధికారులు అలసత్వం ప్రదర్శించినా, నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవు**

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి):




శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐ.డి.ఓ.సీ భవనంలో సన్నాహక, వరి కొనుగోళ్లపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి, రాబోయే రబీ 2025-26 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సహకార అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా మార్కెటింగ్, రవాణా, లీగల్ మెట్రాలజీ అధికారులు, డీసీఓల సీఈఓలు, డీఆర్‌డీఓల ఏపీఎంలు, మండల వ్యవసాయ అధికారులు, వరి మరియు గన్నీ రవాణా కాంట్రాక్టర్లు, ఏఎంసీ కార్యదర్శులు, సివిల్ సప్లైస్ అధికారులు, బాయిల్డ్ మరియు రా రైస్ మిల్లుల ప్రతినిధులతో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ అమరేందర్, ఉన్నతాధికారులతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విస్తృతంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ......, ధాన్యం సేకరణ గరిష్ట స్థాయికి చేరుకున్న నేపథ్యంలో, నిల్వల వద్ద ఆలస్యం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అవసరమని, నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రబి సీజన్లో 1,87418 ఎకరాల్లో దాదాపుగా 1 లక్ష 20 వేల మంది రైతుల నుండి 4 లక్షల 44033 మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారని రైతులు తమ పంటకు న్యాయమైన ధర పొందేలా ప్రభుత్వం చేపట్టిన వరి కొనుగోలు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. వరికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించిన సాధారణ రకం ₹2,369/ క్వింటాల్, ఏగ్రేడ్ రకం ₹2,389/ క్వింటాల్ మద్దతు ధర ప్రకారం రైతులకు అందించాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అదనంగా క్వింటాలుకు ₹ 500 రూపాయలు చొప్పున రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రవాణా ప్రక్రియను వేగవంతం చేసేందుకు జిల్లా పరిపాలన కఠిన నిర్ణయాలు తీసుకుంటుందని, కాంట్రాక్టర్లు నిర్దేశించిన సంఖ్యలో వాహనాలను అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ఉందని, కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉన్న ధాన్యాన్ని తక్షణమే రైస్ మిల్లులకు తరలించే విధంగా ట్రాన్స్పోర్ట్ వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రతి సెక్టార్‌కు సుమారు 25 ప్రత్యేక లారీలను ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లకు జిల్లా కలెక్టర్ స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు. నిల్వ గిడ్డంగులు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా చూడాలని, ధాన్యం నాణ్యత కాపాడే చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ధాన్యాన్ని స్వీకరించి సమయానికి మిల్లింగ్ పూర్తి చేయాలని, రైతులు తమ పంటను విక్రయించిన తర్వాత చెల్లింపులు ఆలస్యం కాకుండా ఉండటానికి రవాణా వ్యవస్థ సమర్థవంతంగా పని చేయాలని అన్నారు. ఈ క్రమంలో, వాహనాల కొరత కారణంగా ధాన్యం తరలింపులో జాప్యం జరిగితే సంబంధిత ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైన లారీలు ఏర్పాటు చేయడంలో విఫలమైతే, ఆయా కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చే అవకాశం ఉందని, రవణ పరంగా ఇబ్బందులు తలెత్తితే సస్పెన్స్ చేస్తానని డీఎం సివిల్ సప్లై ను కలెక్టర్ హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, అవసరమైన సదుపాయాలన్నీ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం అధికారుల ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారుఅన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తేనే కొనుగోలు ప్రక్రియ విజయవంతమవుతుందని పేర్కొంటూ, ప్రతి అధికారి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం, ఆలస్యం చోటుచేసుకున్నా బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.



## ప్రతి వాహనదారుడు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి

- రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం
- ఎస్ఐ లవ కుమార్

వట్టిపల్లి, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) :

మండల కేంద్రమైన వట్టిపల్లి పోలీస్ స్టేషన్ వద్ద రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఈరోజు ఎస్సై లవ కుమార్ ఆధ్వర్యంలో రోడు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఎస్సై లవ కుమార్ అన్నారు .రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన వట్టిపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్పంచులు ప్రజాప్రతినిధులతో వాహనదారులతో సమావేశం నిర్వహించారు. రోడ్డు భద్రతా వారో త్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పి స్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకె ళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని చెప్పారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ప్రజా ప్రతినిధులు పోలీస్ సిబ్బంది వాహనదారులు ఉన్నారు.

## ప్రాణాలను కాపాడటం కేవలం పోలీసుల పని కాదు

- ప్రతి పౌరుడి బాధ్యత
- జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల ,ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):




జోగులాంబ గద్వాల్ జిల్లాలో రోడ్డు భద్రతపై అరుదైన చైతన్య తరంగం ఉద్ధృతమైంది. గద్వాల మండల కేంద్రంలోని వజ్రా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన “అరైవ్ అలైవ్” కార్యక్రమం కేవలం అవగాహన సమావేశం కాదు. ప్రాణాలను కాపాడే ప్రజా ఉద్యమంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న “99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక”లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు వేదికపై నుంచి ఇచ్చిన సందేశం సభను కదిలించింది — “నా గ్రామంలో యాక్సిడెంట్ వల్ల ఒక్క ప్రాణం కూడా పోకూడదు... ఇది ప్రతి సర్పంచ్ తీర్మానంగా మారాలి” అని గట్టిగా పిలుపునిచ్చారు.ఆయన మాటల్లో స్పష్టత, ఆవేదన, బాధ్యత స్పష్టంగా ప్రతిబింబించాయి. గ్రామాల్లో హెల్మెట్ వినియోగాన్ని కచ్చితంగా అమలు చేయాలని, చిన్న వయస్సులో ట్రాక్టర్లు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. “చిన్న నిర్లక్ష్యం పెద్ద విషాదానికి కారణమవుతుంది” అని హెచ్చరించారు. “గోల్డెన్ అవర్” ప్రాముఖ్యతను వివరిస్తూ — ప్రమాదం జరిగిన మొదటి గంటలోపు బాధితుడిని ఆసుపత్రికి చేర్చితే ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. బాధితులను ఆసుపత్రికి తరలించే వారికి ఎటువంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేసి ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న “క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీమ్” గురించి వివరిస్తూ — ప్రమాద బాధితుడిని ఆసుపత్రికి చేర్చిన వారికి ₹25,000 ప్రోత్సాహకం, బాధితుడి చికిత్సకు ₹1.5 లక్షల వరకు ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అత్యంత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఎస్పీ శ్రీనివాసరావు స్వయంగా వేదికపై సీపీఆర్ (CPR) ప్రదర్శించడం. ఒక ఉన్నతాధికారి స్వయంగా ప్రాణరక్షణ విధానాన్ని చూపించడం పాల్గొన్న వారిని ఆశ్చర్యానికి గురిచేయడంతో పాటు స్ఫూర్తినిచ్చింది. వైద్య నిపుణులు రాజు, షఫీ, అభినేష్‌ల బృందం ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన అత్యవసర చర్యలను ప్రాక్టికల్‌గా వివరించారు. శ్వాస మార్గాలను సరిచేయడం, రక్తస్రావాన్ని అదుపులో పెట్టడం, వెంటనే అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడం, సీపీఆర్ విధానం వంటి అంశాలను స్పష్టంగా తెలియజేశారు. సభలో పాల్గొన్న సర్పంచులు, యువత ఈ శిక్షణను ఆసక్తిగా స్వీకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వై. మొగులయ్య మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల పాత్ర అత్యంత కీలకమని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరు శ్రీను మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి అవగాహన పెంపొందితేనే నిజమైన మార్పు వస్తుందని సూచించారు. కార్యక్రమాన్ని సమన్వయం చేసిన ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, “అరైవ్ అలైవ్” కార్యక్రమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లి ప్రజల్లో ప్రాణ భద్రతపై స్థిరమైన అవగాహన కల్పించడమే లక్ష్యమని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనంపై పోలీస్ స్టేషన్‌కు ఎవరూ రావద్దని స్పష్టం చేశారు. గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిఎస్పీ వై. మొగులయ్య, సిఐ టంగుటూరు శ్రీను, గ్రామ సర్పంచులు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో కారు ధ్వంసం

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):

మెడికల్ కళాశాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో TS 31 T 1763బొలెరో వాహనాన్ని డి కొట్టి ఆ మార్గంలో వస్తున్న అవుట శ్రీనివాస్ కు చెందిన కారు ను కూడా డి కొట్టడం తో కారు పూర్తిగా ద్వంసమైనట్లు తెలిపారు.TS 31F 7903 నెంబర్ గల కారును ద్విచక్ర వాహనంపై మద్యం సేవించి వచ్చిన ముగ్గురు వ్యక్తులు ఢీకొనడంతో కారు పూర్తిగా ధ్వంసం అయిందని ముందుగా బుల్లోరా వాహనాన్నిడికొట్టి తర్వాత కారును ఢీకొట్టారు అని తెలిపారు పోలీసులకు ఫిర్యాదు చేసి ద్విచక్ర వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా 545 పాయింట్లు రావడం జరిగిందని వివరించారు గుడ్ల నర్వ గ్రామానికి చెందిన సురేందర్ ప్రమాదానికి కారణమని వివరించారు.

## ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్ల వినతి పత్రం అందజేత

మెదక్ , ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):



TGEJAC నిజాంపేట తహాసిల్దార్ శ్రీనివాస్ కు ఉద్యోగుల ఉపాధ్యాయ సమస్యల సాధన కొరకు మిమల్ని సమర్పించడం జరిగింది. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(TPUS) మండల శాఖ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ నరేష్, SGTU అధ్యక్ష కార్యదర్శి పరశురాములు దశరథం ఆయా ఉపాధ్యాయ సంఘం బాధ్యులు GPO లు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**

జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి.రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి. ప్రకటిత ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తక్షణమే అమలులోకి తెస్తూ, ఉద్యోగులందరికీ హెల్త్ కార్డ్స్ జారీ చేయాలి. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలి.2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి. పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి.గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఎల సమస్యలను పరిష్కరించాలి.ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి.ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలికావునా, ఇదే విషయాన్ని మీరు ప్రభుత్వ ఉన్నతాధికారుల, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారంతో పాటు న్యాయమైన డిమాండ్లను పరిష్కారం అయ్యేలా చేస్తారని ఆశిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు భాధ్యతగా వ్యవహరించాలి

- అదనపు డిజిపి స్వాతి లక్రా
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భాధ్యతగా వ్యవహరించాలని అదనపు డీజీపీ స్వాతి లక్రా తెలిపారు.

వికారాబాద్,(వుదయం ప్రతినిధి);



99 రోజుల పాటు నిర్వహించే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీసాయి దంత వైద్య కళాశాలలో "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రత, అత్యవసర సమయాల్లో సిపిఆర్ చేయడంపై లారీ, ఆటో డ్రైవర్ లు, అంగన్ వాడి, ఆశా వర్కర్లు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన అదనపు డీజీపీ స్వాతి లక్రా, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లాలో రోడ్డు భద్రత కమిటీలను వేయడం జరిగిందని, ప్రతినెల రోడ్డు భద్రతపై సమావేశాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడంతో రోడ్డు ప్రమాదాల జరుగుతున్నాయన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం పాలనపరంగా తమ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తు నాశనం కాకుండా మంచి సమాజ నిర్మాణానికి అందరి సహకారం అవసరమని అందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అన్నారు. సంపాదించే వ్యక్తి చనిపోతే కుటుంబం పూర్తిగా ఇబ్బందికి గురవుతుందని ఆమె తెలిపారు. ముఖ్యంగా వాహనం నడిపే సమయంలో స్పష్టమైన కంటి చూపు ఉండటం అత్యంత అవసరమని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని అందుకు ఉచిత శిబిరాలను ఏర్పాటుచేసి డ్రైవర్ లందరికీ కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళ అద్దాలను ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు.ముందుగా దంత వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన శాస్త్రీయ నృత్యాలు, డ్రగ్స్ తీసుకుంటే కలిగే అనర్థాలపై చేసిన నాటక ప్రదర్శనలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలపై తీసిన లఘు చిత్రం ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా అత్యవసర సమయాల్లో సేవలందించిన 108 సిబ్బంది పవన్ కుమార్, వైద్య రంగంలో ఉత్తమ సేవలందిస్తున్న డాక్టర్ సౌమ్య, డాక్టర్ రోహిత్, పోలీస్ కళాజాత బృందం అశోక్ లను అతిధులు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, వైస్ ప్రిన్సిపాల్ సంపత్ రెడ్డి, జిల్లా వివిధ శాఖల అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మామిడి రైతులు—కొనుగోలుదారుల ముఖాముఖి

వనపర్తి, ఏప్రిల్ 17 (ఉదయం ప్రతినిధి):



జిల్లాలోని మామిడి రైతుల వద్దకే కొనుగోలుదారులు వచ్చి, మంచి ధరకు మామిడి పండ్లను కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందని, ఈ అవకాశాలను మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో వనపర్తి జిల్లాలో మామిడి పంటకు కొనుగోలుదారులు-అమ్మకందారుల సమావేశం (Buyers & Sellers Meet) . ఈ కార్యక్రమాన్ని క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద హార్టికల్చర్ శాఖ ఆధ్వర్యంలో, ఆంధ్ర ప్రదేశ్ ఎగుమతుల అభివృద్ధి సంస్థ, ఎన్ హెచ్ బీ, ప్రసాద్ సీడ్స్ సంస్థల సమన్వయంతో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మామిడి రైతులు ఏర్పాటు చేసిన, వివిధ రకాల మామిడి పండ్ల వంగడాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి, వివిధ రకాల మామిడి పండ్ల ప్రత్యేకతను తెలుసుకోవడంతోపాటు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్లోని ఐదు జిల్లాల నుండి వచ్చిన రైతులు పాల్గొని తమ మామిడి ఉత్పత్తులను ప్రదర్శించారు. మొత్తం 140 మంది రైతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మామిడి రైతుల వద్దకే కొనుగోలుదారులు వచ్చి, మంచి ధరకు మామిడి పండ్లను కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందని, ఈ అవకాశాలను మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి కలెక్టర్ అభినందించారు. అన్ని మామిడి తోటల రైతులకు కవర్లను అందజేయడం గొప్ప విషయం అని ఇంకా ఎవరికైనా మామిడి కవర్లు ఇవ్వకపోతే వెంటనే అందజేయాలని సూచించారు. ఈ మీటింగ్ ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ లోని ఐదు జిల్లాల 140 మంది మామిడి రైతులు ఇక్కడికి వచ్చి తమ వద్ద ఉత్పత్తి అయ్యే వివిధ రకాల మామిడిపండ్ల వెరైటీలను కొనుగోలుదారుల ముందు ప్రదర్శించారని అధికారులు తెలిపారు. మొత్తం 9 మంది కొనుగోలుదారులు( ఎక్స్పోర్టర్స్ ) ఇందులో పాల్గొన్నట్లు తెలిపారు. 40 మంది రైతులు 250 టన్నుల మామిడిపండ్ల ఎగుమతులకు ఎక్స్పోర్టర్లతో ఒప్పందం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా, మామిడి పంట అమ్మకందారులు కొనుగోలుదారుల మార్కెటింగ్ సమావేశానికి సంబంధించిన బ్రోచర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో ఉద్యాన శాఖ జేడి బాబు, డిహెచ్ఎస్ఓ విజయభాస్కర్, ఏపీ ఎగుమతిదారుల అభివృద్ధి సంస్థ ఏపిఎం ఆర్బీ నాయుడు, ప్రసాద్ సీడ్స్ సీఈవో విజయభాస్కర్, శాస్త్రవేత్త వెంకటలక్ష్మి, రవి లక్ష్మి, ఏడీలు పద్మనాభం, జయరాజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## లే అవుట్ల విషయంలో అధికారులు జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నారాయణపేట, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):

లే ఆవుట్ల అనుమతుల విషయంలో అధికారులు జాగ్రత్తలు పాటించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు.ప్రభుత్వ నిబంధనలను అనుసరించి లే అవుట్ లకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లేఅవుట్ల అనుమతుల జారీ విషయంలో అధికారులు అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనుమతుల కోసం కమిటీ కి వచ్చిన జిల్లా కేంద్రానికి సంబంధించి నాలుగు లేఅవుట్ల దరఖాస్తుల పై అన్ని శాఖల అధికారుల క్లియరెన్స్ ను కలెక్టర్ అడిగారు. మిగతా రెండు లే అవుట్ల అనుమతులను కమిటీ నిరాకరించింది. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, , పంచాయతీరాజ్ ఈ ఈ బ్రహ్మానంద రెడ్డి, డిటిసిపిఓ కిరణ్, తహాసిల్దార్ అమరేంద్ర కృష్ణ,ఆర్ అండ్ బి, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాకు బానిసై లక్ష్యాలను వీడొద్దు





- ప్రొఫెసర్ అనిత అబ్రహం
- గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో "సోషల్ మీడియా - యువత"పై వెబినార్
- ముఖ్య వక్తగా నేషనల్ యూత్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు
- తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి

గజ్వేల్, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):

నేటి యువత సోషల్ మీడియాకు బానిసై తమ జీవిత లక్ష్యాలను నిర్లక్ష్యం చేస్తూ, సొంత ఉనికిని కోల్పోతున్నారని గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల సోషల్ సైన్సెస్ డిపార్ట్మెంట్ మరియు మహిళా సాధికారత విభాగం సంయుక్త ఆధ్వర్యంలో "సోషల్ మీడియా ట్రాన్స్‌ఫార్మింగ్ యూత్ కల్చర్" అనే అంశంపై శుక్రవారం రాష్ట్రస్థాయి వెబినార్ నిర్వహించారు.

**ఎంజాయ్‌మెంట్ కాదు.. విద్యకే ప్రాధాన్యత ఇవ్వాలి:**

ఈ వెబినార్‌కు ముఖ్య వక్తగా హాజరైన నేషనల్ యూత్ అవార్డు గ్రహీత, కాకతీయ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆకులపల్లి మధు మాట్లాడుతూ సోషల్ మీడియాలో విద్య, ఉద్యోగం, వినోదం అనే మూడు అంశాలు ఉన్నప్పటికీ, యువత కేవలం వినోదానికే ప్రాధాన్యత ఇస్తూ దారి తప్పుతున్నారని హెచ్చరించారు. దేశంలో 40 కోట్లకు పైగా ఉన్న యువతలో 50 శాతం మంది సోషల్ మీడియా ప్రభావంతో సోమరితనం, నిర్లక్ష్యానికి లోనవుతున్నారని, దీనివల్ల టెన్త్, ఇంటర్ స్థాయిలోనే విద్యాభ్యాసానికి స్వస్తి పలుకుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

**మానవ సంబంధాలను మరవొద్దు:**

వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మాయలో పడి యువత తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు పరిసరాలను మర్చిపోతున్నారని మధు పేర్కొన్నారు. ఎప్పుడైతే విద్యార్థులు తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ, సోషల్ మీడియాను పరిమితం చేసి లక్ష్యసాధన వైపు అడుగులు వేస్తారో, అప్పుడే వారి జీవితం సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడుతుందని సూచించారు. ఈ ఆన్లైన్ వెబినార్‌లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కమలా క్రిస్టియాన, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ఎం.ఎం.లక్ష్మి, వెబినార్ కన్వీనర్ డాక్టర్ బి. మురళీధర్, కోకన్వీనర్ బి. కస్తురిబాయ్, డాక్టర్ డి. సుజాత, డాక్టర్ పి. జయరాజులు పాల్గొన్నారు. సాంకేతికతను జ్ఞాన సముపార్జనకు వాడుకోవాలే తప్ప, అది మన జీవితాలను శాసించే స్థాయికి వెళ్లకూడదని, యువత సోషల్ మీడియా బంధనాల నుండి బయట పడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ వెబినార్ వేదికగా వక్తలు పిలుపునిచ్చారు.




## సిద్దిపేటలో గర్జించిన ఉద్యోగ లోకం

సిద్దిపేట, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి)

రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదురుచూస్తున్న రెండో పీఆర్సీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజెఎసి) సిద్దిపేట జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఏక మొత్తంగా రూ. 13,000 కోట్లు కేటాయించి పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేయాలి. ఉద్యోగులకు హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలి. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓ పి ఎస్) పునరుద్ధరించాలి.

**మే 5న రాష్ట్రవ్యాప్త ఆందోళన:**

ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకుంటే మే 5వ తేదీన రాష్ట్రంలోని 33 జిల్లాల కలెక్టరేట్ల వద్ద మహాధర్నా నిర్వహిస్తామని నేతలు హెచ్చరించారు. ఈ నిరసన ప్రదర్శనలో సుమారు 400 మందికి పైగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు నాగరాజు, రంగారావు, కిష్టయ్య, కాజా, శశిధర్ శర్మ, నరేందర్, సుశాంత్, దేవరాజ్, పొన్నమల్ల రాములు, రాజు రెడ్డి, జయశ్రీ తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు పోరాటమే మార్గమని, ప్రభుత్వం మొండివైఖరి వీడి సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో సమ్మెకు సైతం వెనుకాడబోమని టీజీ జేఏసీ నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## రైతు బజారు పునఃప్రారంభానికి చర్యలు

- మూతపడిన రైతు బజారును సందర్శన
- వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్



**సిద్దిపేట, ఏప్రిల్ 17 (వుదయం) :**

చిన్నకోడూరు మండల కేంద్రంలోని మూతపడిన రైతు బజారును ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ సందర్శించి, వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం మార్కెట్ కమిటీ నిధులతో నిర్మించిన రైతు బజారు కొంత కాలంగా ఉపయోగంలో లేకపోవడాన్ని గమనించిన చైర్మన్, పాలకవర్గ సభ్యులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. రైతులకు ఉపయోగపడే ఈ సదుపాయాన్ని తక్షణమే ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.రైతు బజారు సక్రమంగా పనిచేస్తే రైతులకు నేరుగా లాభం చేకూరుతుందని, మధ్యవర్తుల సమస్య తగ్గుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కన్నారెడ్డి, వార్డ్ సభ్యులు రఘు, ఏఎంసీ వైస్ చైర్మన్ బుస్సా రాజశేఖర్, డైరెక్టర్లు నముండ్ల వినోద్, ఎండి సలీమ్, ద్యావ కర్ణాకర్, అనుపాటి విజయ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, మశిరెడ్డి మహిపాల్ రెడ్డి, రాగుల అశోక్, సింగిరాల లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సందెబోయిన పర్శరాములు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ రాజేష్, గొట్టిపర్తి చందు, నక్కరాజు, సీసీలు కొమురయ్య, వైకుంఠం, సీఏలు, హమాలి సంఘం అధ్యక్షులు, రైతులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.


# వైద్య ఆరోగ్య శాఖలో ధర్నా సైరన్

- గజ్వేల్ ఆసుపత్రిలో ఉద్యోగుల నిరసన
- రెండో పీఆర్సీ, డీఏల చెల్లింపునకు డిమాండ్
- పాత పెన్షన్ విధానాన్ని (ఓ పి ఎస్) అమలు చేయాలి
- డివిజన్ అధ్యక్షులు డి. శ్రీనివాసచారి ఆధ్వర్యంలో ఒక్కరోజు ధర్నా

**గజ్వేల్, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):**

వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 1725 (INTUC) పిలుపు మేరకు గజ్వేల్ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో శుక్రవారం భారీ ధర్నా నిర్వహించారు. రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన దశల వారీ ఆందోళనలో భాగంగా, గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు డి. శ్రీనివాసచారి నేతృత్వంలో ఉద్యోగులు విధులకు ఆటంకం కలగకుండా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసచారి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి రెండో వేతన సవరణ సంఘం (పి ఆర్ సి) నివేదికను తక్షణమే అమలు చేయాలి. పెండింగ్‌లో ఉన్న 5 విడతల డీఏలను వెంటనే మంజూరు చేయాలి అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ మరియు టైం స్కేల్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి. 317 జీవో బాధితులకు ఉపశమనం కలిగిస్తూ కొత్త జీవో జారీ చేయాలి. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు కల్పించి, ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలి. ఉదయం హాజరు సమయంలో రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉద్యోగులు శాంతియుతంగా నిరసన తెలిపారు. ఎన్నో సార్లు విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే ఈ ఆందోళన చేపట్టాల్సి వచ్చింది. ఇప్పటికైనా డైరెక్టర్ ఆఫ్ హెల్త్, వైద్య విధాన పరిషత్ అధికారులు స్పందించి ఉద్యోగులకు మేలు చేయాలి అని శ్రీనివాసచారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ విమల, నర్సింగ్ సూపరింటెండెంట్ ఎఫ్సిబా, సువర్ణ, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు జగదాంబ, వకులాదేవి, నిర్మల, ఉమామహేశ్వరి, ఫార్మసీ ఆఫీసర్లు మోహన్ బండారి, స్వర్ణలత, శిరీష, రమాదేవి, నర్సింగ్ ఆఫీసర్లు షాహిని, రశ్మి, శోభ, రాజు, గౌతమి, హెడ్ నర్సులు విమల దేవి, నిర్మల, సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, ఈసీజీ టెక్నీషియన్ రాజు, ఆరోగ్యశ్రీ ఇన్చార్జి సురేందర్, సంతోష్, కనకయ్య మరియు అధిక సంఖ్యలో పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



## రెండవ పిఆర్సి ని అమలు చేయాల్సిందే

- ఉద్యోగ ఉపాధ్యాయుల డిమాండ్లు నెరవేర్చాలి
- యాలల్లో టీజీ ఈజేఏసీ ఆధ్వర్యంలో నిరసన

*** యాలాల ఏప్రిల్ 17(వుదయం):-**

ఉద్యోగ ఉపాధ్యాయులకు రెండవ పి ఆర్ సి ని అమలు చేసి డిఏ డిఆర్ లను అమలు చేయాలని పలువురు ఉపాధ్యాయ ఉద్యోగులు డిమాండ్ చేశారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రధానంగా రెండవ పిఆర్సి ని అమలు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా డి ఎ డి ఆర్ లను వెంటనే విడుదల చేయాలని అన్నారు కాంట్రాక్టు ఉద్యోగులకు రూపాయలు 13000 కనీస వేతనం అమలు చేయాలని చేయాలని పేర్కొన్నారు ఈహెచ్ఎస్ సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. సిపిఎస్ విధానం రద్దుచేసి ఓ పీ ఎస్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పి ఆర్ టి యు అధ్యక్షులు శ్రీ కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాములు మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ యాదగిరి నాయకులు మహేష్ కుమార్, పరమేష్ కుమార్, వెంకటయ్య, ప్రభాకర్ చారి, శివకుమార్, బాలు, రవి, సంగమేశ్వర్, లక్ష్మీనారాయణ, భ్రమరాంబ, రాణి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో చేయాల్సిన కార్యక్రమాలపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, వసతి గృహాల వార్డెన్లతో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని ఆయా సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలపై సంబంధిత వార్డెన్ లతో కలెక్టర్ చర్చించారు. ఆయా వసతి గృహాల్లో వసతికి మించి విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే అదనపు సౌకర్యాలు కల్పించేందుకు ప్రతిపాదనలు చేసి పంపాలన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, ఇతర నిధులతో సంక్షేమ వసతి గృహాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 20న మొదటి రోజు ఆయా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై జిల్లా స్థాయిలో సమావేశం నిర్వహించి లబ్ధిదారులకు అవగాహన కలిగించాలన్నారు. ఈనెల 21న వసతి గృహాలలో ఉండి వెళ్లిన విద్యార్థులకు మండల స్థాయిలో కెరీర్ గైడెన్స్ పై కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 22న ఆయా వసతి గృహాలలో నీటి వసతి, విద్యుత్, సీసీ కెమెరాలు, పెయింటింగ్, మరుగుదొడ్ల నిర్వహణ, తదితర మైనర్ రిపేర్ లను చేయించేందుకు వీలుగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. 23న పేరెంట్, టీచర్స్ మీటింగ్ ను మండల స్థాయిలో నిర్వహించాలన్నారు. ఈనెల 24న స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలపై ఇంటర్ చదివిన విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు ఏటీసీ వద్దకు తీసుకెళ్లి ఎంప్లాయిమెంట్ జనరేషన్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈనెల 25న ఉమ్మడి జిల్లా స్థాయిలో అచ్చంపేట వద్ద వసతి గృహాల విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తుండగా, గద్వాల కలెక్టరేట్లో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫుడ్ సేఫ్టీ, ఆరోగ్యంపై అవగాహన కలిగించాలన్నారు. ఈనెల 26న మండల స్థాయిలో పెద్ద గ్రామపంచాయతీలలో బడిబాట అవగాహన, ఇతర కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, డిడబ్ల్యుఓ సునంద, ఇతర అధికారులు, వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి రైతుకు పరిహారం

- ఆందోళన వద్దు
- కుంభం శివకుమార్ రెడ్డి

**నారాయణపేట ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి)**

నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూమి కోల్పోతున్న ప్రతి రైతుకు ప్రభుత్వం పరిహారం ఇస్తుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నారాయణపేట నియోజకవర్గం ఇంఛార్జి మాజీ డిసిసి అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు.దామరగిద్ద మండ లం కానుకుర్తి గ్రామంలో రైతులతో సమావేశమై ముచ్చటించారు. శివకుమార్ రెడ్డి హామీతో సంతృప్తి చెందిన రైతులు పనులు త్వరగా పూర్తి చేయడానికి సహకరిస్తామని తెలిపారు.

## "ఆరోగ్య లక్ష్మి" పథకం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- తిమ్మాపూర్ లో పోషణ మాసంపై అవగాహన
- గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యసలహా సూచనలు పాటించాలి
- బేటీ బచావో బేటీ పడావో కిట్లు పంపిణీ చేసిన సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్




**దుబ్బాక, ఏప్రిల్ 17 (వుదయం):**

చిన్నారుల ఆరోగ్యానికి పోషకాహారం అత్యంత అవసరమని, "ఆరోగ్య లక్ష్మి" పథకం ద్వారా అందించే ఆహారాన్ని తల్లులు, పిల్లలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని తిమ్మాపూర్ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ సూచించారు. ఏప్రిల్ 9 నుండి 23 వరకు నిర్వహిస్తున్న పోషణ పక్షం షెడ్యూల్‌లో భాగంగా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలోని రెండవ అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ స్థాయి పోషణ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ ముఖ్య అతిథిగా జిల్లా మహిళా సాధికారిత కేంద్రం కోఆర్డినేటర్ వాసవి, మండల్ కోఆర్డినేటర్ పద్మ, ఐసీడీఎస్ పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్యాంసన్, ఐసీడీఎస్ సెక్టార్ సూపర్వైసర్ స్వరూప, మెడికల్ ఆఫీసర్ దివ్యశ్రీ లతో కలిసి గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్, పాలకవర్గం సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.అనంతరం పోషణ మాసంపై గర్భిణీలకు , బాలింతలకు అవగాహన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ విజయ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ అంగన్వాడీ సేవల ద్వారా గ్రామ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ఇలాంటి కార్యక్రమాలు అవగాహన పెంపొందించడంలో కీలకమని తెలిపారు. అలాగే "బేటి బచావో బేటి పడావో" కార్యక్రమంలో భాగంగా గర్ల్ చైల్డ్ కిట్ల పంపిణీ ప్రారంభించడంపై ఆనందం వ్యక్తం చేశారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే "ఆరోగ్య లక్ష్మి" పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తదనంతరం మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ వాసవి, మాట్లాడుతూ ఆడపిల్లల ప్రాముఖ్యతపై వివరించి బాలింతలకు బేబీ కిట్లు పంపిణీ చేశారు. మెడికల్ ఆఫీసర్ దివ్యశ్రీ గర్భిణీలు, బాలింతలు పాటించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు.చివరగా పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్యాంసన్, ఐసీడీఎస్ సెక్టార్ సూపర్వైసర్ స్వరూప, మాట్లాడుతూ ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం, చిరుధాన్యాలు, ఆకుకూరలు వంటి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. గర్భధారణ నుండి బిడ్డ రెండేళ్ల వయస్సు వరకు ఉన్న 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమం ముగింపులో గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ విజయ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌తో పాటు పాలకవర్గ సభ్యులందరినీ అంగన్వాడీ సిబ్బంది శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తిమ్మాపూర్ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, లబ్ధిదారులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

- విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలి
- బి-స్మాట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి
- ప్రైమరీ విద్యార్థులకు పట్టాల పంపిణీ



**సిద్దిపేట, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):**

విద్యార్థులకు చిన్ననాటి నుండే నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ, వారిని మహనీయుల అడుగుజాడల్లో నడిపించాలని బిస్మాట్ (బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ హైస్కూల్‌లో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, ప్రైమరీ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా జగ్గు మల్లారెడ్డి మాట్లాడుతూ..కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రైమరీ విద్యార్థులకు ఉత్తీర్ణత పత్రాలను అందజేయడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు ఒక ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పురాణ ఇతిహాసాలను పరిచయం చేస్తూ, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు.చదువు నేర్పిన గురువులకు, విద్యనభ్యసించిన పాఠశాలకు విద్యార్థులు తమ ప్రతిభతో కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది ప్రాథమిక విద్యేనని, ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు వారిలో చదువు పట్ల మరింత ఆసక్తిని, ఉత్సాహాన్ని నింపుతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. విద్యార్థులు రంగురంగుల దుస్తుల్లో పట్టాలు అందుకుంటున్న దృశ్యాలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

**నారాయణపేట, ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి):**

ఈనెల 25న హైదరాబాద్ లో జరిగే తెలంగాణ జన జాగృతి పార్టీ ఆవిర్భావ సభ వాల్ పోస్టర్ ను నేడు నారాయణపేట జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు మాధవి, జిల్లా అధ్యక్షులు గవినోళ్ళ శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాటం చేయడానికి కవితక్క ఆధ్వర్యంలో ఈ పార్టీ ప్రారంభమవుతుంది అని ఇది సబ్బండ వర్గాల పార్టీ అని,ఇది తెలంగాణ ప్రజల కోసం ఏర్పడుతున్న పార్టీ కావున ఈనెల 25న పార్టీ ఆవిర్భావ సభకు నారాయణపేట జిల్లా నుండి వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి కవితక్క కు మన మద్దతు తెలుపుదాము అని కోరారు. పార్లమెంట్ లో తేజస్వి సూర్య మాటలను కవితక్క ఖండించింది అని కానీ తెలంగాణ లో ఉన్న నాయకులు బహిరంగంగా ఆయన మాటలు ఖండించలేకపోతున్నారని ఆమె విమర్శించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గవినోళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి పార్టీ ఆవిర్భావ సమావేశంకు జిల్లా నుండి పెద్దఎత్తున కార్యకర్తలను తరలిస్తామని అన్నారు.డీలిమిటేషన్ లో నూతనంగా ఏర్పడే పార్లమెంట్ స్థానాలలో నారాయణపేట జిల్లా కేంద్రంను పార్లమెంట్ స్థానంగా ప్రకటించి ఈప్రాంత అభివృద్ధి కి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలోనారాయణ పేట్ పట్టన జాగృతి అధ్యక్షులు చంద్రు ముదిరాజ్ మయూరి, మద్దూర్ మండలం అధ్యక్షులు శ్రీనివాస్, కొత్తపల్లి అధ్యక్షులు శివశంకర్ వివిధ మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం

# 'అరైవ్ అలైవ్' క్యాంపెయిన్

**పటాన్‌చెరు (పాశమైలారం):**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా 5వ రోజు కార్యక్రమంగా BDL భానూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పశమ్యలారం ఐడీఏలోని కిర్బీ ఇండస్ట్రీలో "అరైవ్ అలైవ్" క్యాంపెయిన్ కింద రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 900 మంది ఉద్యోగులు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు, వ్యక్తిగత భద్రతపై పోలీసులు వివరంగా సూచనలు ఇచ్చారు.

**అవగాహన కల్పించిన ముఖ్య అంశాలు:**

రక్షణాత్మక డ్రైవింగ్ (డిఫెన్సివ్ డ్రైవింగ్) హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతమద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలుసీటు బెల్ట్ వినియోగం అవసరంరాహ్‌వీర్ పథకం మార్గదర్శకాలుప్రమాద సమయంలో "గోల్డెన్ అవర్" ప్రాముఖ్యతప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంటలో సరైన వైద్యం అందితే ప్రాణాలను కాపాడుకోవచ్చని, అందుకే గోల్డెన్ అవర్ అత్యంత కీలకమని అధికారులు వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలనే బాధ్యతను గుర్తు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.



# వివో ఏల డిమాండ్ల సాధనకు కలిసి నడుద్దాం

- ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మాధవి




**నారాయణపేట, టౌన్ ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి):**

వి ఓ ఏ ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అందరం ఏకతాటిపైకి వచ్చి కలిసి నడుద్దామని వి ఓ ఏ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాధవి పిలుపు నిచ్చారు.శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో వివోఏ ల ఉద్యోగుల సంఘం జిల్లా కమిటి తో రాష్ట్ర కమిటీ ముఖాముఖి సమావేశం జిల్లా అధ్యక్షులు కృష్ణ అధ్యకతన ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథులు గా రాష్ట్ర అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివో ఏ ల రాష్ట్ర కమిటీ గత ప్రభుత్వం లో సాధించిన విషయాలు వివో ఏ లతో చర్చించినట్లు ఆమె తెలిపారు. వివోఏ లతో ముఖాముఖి లో వారి సమ స్యలు అడిగి తెలుసుకున్నారు. నారాయణపేట లో అన్ని మండలాల కమిటీలు ఏర్పాటు చేయాలి అన్నారు. జిల్లా కమిటీని పటిష్టం చేయాలి అన్నారు. ఇప్పుడు ఎస్ ఆర్ ఈ పి సీఈవో పరిధిలో పరిష్కరించిన అంశాలు ప్రభుత్వం నుండి ఇంకా సాధించాల్సిన అంశా లు చెబుతూ నూతనో తేజం నింపారు.వేతనాలు ప్రభుత్వం పెంచకుండా జాప్యం జరిగినచో రాష్ట్ర కమిటీ ఏ కార్యక్రమం చేసినా ఎలాంటి ఉద్యమం చేయడానికి అయినా సిద్ధంగా ఉండాలి అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తిరుపతి, రాష్ట్ర కోశాధికారి నరసిం హ , వర్కింగ్ ప్రెసిడెంట్ మొయినొద్దీన్ , జిల్లా కార్యదర్శి గోపాల్, గౌరవ అధ్యక్షులు నర్సిములు, కోశాధికారి నరేష్, 5 మండ లాల అధ్యక్షులు, కార్యదర్శులు నాయకులు దాదాపు 150 మంది వివో ఏ లు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామ పాలన కొనసాగాలి

- కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, ఏప్రిల్ 17 (వుదయం )**

పంచాయతీరాజ్ చట్టంలోని నిబంధనలకు లోబడి గ్రామ పాలన కొనసాగాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. ప్రతి సర్పంచ్ గ్రామానికి నాయకుడిగా వ్యవహరించాలని, సమ్మర్ యాక్షన్ ప్లాన్ ద్వారా గ్రామాల్లో త్రాగునీటి సమస్యలను పూర్తిగా నిర్మూలించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓలు, కంప్యూటర్ ఆపరేటర్లకు 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 15వ ఆర్థిక సంఘం నిధులను సమర్థవంతంగా వినియోగించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. జిల్లాలోని గ్రామపంచాయతీలను మోడల్‌గా తీర్చిదిద్దాలని, గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు లేని గ్రామాల్లో కొత్త భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌ల సమన్వయంతో గ్రామ పాలన సవ్యంగా సాగాలని, గ్రామాల్లో సమస్యలు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించిన నిధులను సక్రమంగా వినియోగించి ఇతర శాఖల అధికారులతో సమన్వయం కలిగి పని చేయాలని తెలిపారు.నిధుల వినియోగంలో ఎటువంటి అక్రమాలకు తావు లేదని, నిధులు దుర్వినియోగం చేసినట్లయితే సర్పంచ్‌లు, కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని హెచ్చరించారు. వేసవి కాలంలో త్రాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా సంపత్ కుమార్, గ్రిడ్ డీఈ నాగభూషణం, డీఎల్పీఓలు సాయి బాబు, తిరుపతి రెడ్డి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఉచిత మెడికల్ క్యాంప్‌కు ఆహ్వానం

**పటాన్‌చెరు (వుదయం ):**

శాంతినగర్ మరియు శ్రీనగర్ జంట కాలనీ వాసుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మురళీకృష్ణ బెండపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
సమయం: ఉదయం 9:30 గంటలకు,స్థలం: శ్రీనగర్ కాలనీ, ఇల్లు నం. 12200, చర్చి రోడ్ వద్ద ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించబడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని శ్రీమతి & శ్రీ సునీత కృష్ణ (హైకోర్టు ప్రముఖ న్యాయవాది) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.
హైదరాబాద్‌లో పేరుగాంచిన యశోద హాస్పిటల్ (మలక్‌పేట్)కు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు ఈ క్యాంప్‌లో పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించనున్నారు. సాధారణ పరీక్షలు, ఆరోగ్య సలహాలు, ప్రాథమిక వైద్యం అందుబాటులో ఉంటాయి.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కే. సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ ఎం. దేవేందర్ రాజు తదితరులు హాజరవుతారు.అలాగే గూడెం మధుసూదన్ రెడ్డి, బాయికాడి విజయకుమార్, మాదిరి పృథ్వీరాజ్, డాక్టర్ నర్ర బిక్షపతి, ఎం. నర్సింలు, మాణిక్య ప్రభు, ప్రభాకర్, నాగరాజు, బాసిరెడ్డి నరసింహారెడ్డి, హనుమంత్ రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీధర్ చారి, బసవేశ్వర్, ప్రేమ్ సాగర్, గీతా శేఖర్, గౌతం, శ్రీనివాస్, మహేష్, గోపాల కృష్ణ గౌడ్, అతియా సుల్తానా తదితరులు పాల్గొననున్నారు.ఈ ఉచిత వైద్య శిబిరాన్ని కాలనీవాసులు పెద్ద ఎత్తున వినియోగించుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




# మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్

**\సిద్దిపేట, ఏప్రిల్ 17( వుదయం ):**

రాష్ట్రంలో నిర్వహించిన కుల గణన నివేదిక ప్రకారం మాదిగల జనాభా శాతం 10 నుంచి 11 శాతం మధ్య ఉన్న నేపథ్యంలో, అదే మేరకు ఎస్సీ వర్గీకరణలో రిజర్వేషన్లు కేటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు ముక్కపల్లి రాజు మాదిగ మాట్లాడుతూ, కుల గణన నివేదికలో మాదిగల జనాభా 10.3%గా నమోదైందని తెలిపారు. ఈ నేపథ్యంలో కనీసం 10 నుంచి 11 శాతం రిజర్వేషన్లు కల్పించడం న్యాయసమ్మతమని పేర్కొన్నారు. మాదిగల జనాభా శాతానికి తగ్గట్టుగా రిజర్వేషన్లు ఇవ్వాలని గత కొన్నేళ్లుగా ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ చేస్తున్న డిమాండ్ ఇప్పుడు నిజమైందని అన్నారు. గతంలో 9% రిజర్వేషన్లను సమర్థించిన వారు మాదిగ జాతికి అన్యాయం చేశారని తీవ్రంగా విమర్శించారు.అన్ని రకాల ప్రభుత్వ నియామకాల్లో మాదిగలకు 11% వాటా కేటాయించాలని, అలాగే సంక్షేమ పథకాల ద్వారా వారి సామాజిక, ఆర్థిక స్థితిని మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు. కుల గణన నివేదిక ప్రకారం మాదిగలు భూమిలేని పేదలు, దినసరి కూలీల్లో కూడా అధికంగా ఉన్నారని, ఇది వారి వెనుకబాటుతనాన్ని సూచిస్తోందని పేర్కొన్నారు.అలాగే శాసన మండలి, లోక్‌సభ, రాజ్యసభలలో మాదిగలకు తగిన ప్రాతినిధ్యం లేకపోవడం అన్యాయమని విమర్శించారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశత జయంతి ఉత్సవాల కమిటీలో ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగను సభ్యుడిగా నియమించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.మాదిగలు మరింత సంఘటితంగా ముందుకు సాగి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొబ్బరినీరు తెగ తాగేస్తున్నారా?



దేశ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్న వేళ, దాహార్తిని తీర్చుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రకృతి సిద్ధమైన పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలో కొబ్బరి నీరు వేసవిలో అత్యంత ప్రాచుర్యం పొందిన సూపర్‌డ్రింక్ గా మారింది. సహజ ఎలక్ట్రోలైట్స్, శరీరానికి తక్షణ శక్తినిచ్చే గుణాలు ఉండటంతో ఫిట్‌నెస్ ప్రేమికుల నుండి సామాన్యుల వరకు అందరూ దీనిని అమృతంలా భావిస్తారు. చక్కెరతో కూడిన సాఫ్ట్ డ్రింక్స్‌కు ప్రత్యామ్నాయంగా ఇది అత్యుత్తమ ఎంపిక అనడంలో సందేహం లేదు. కొబ్బరి నీటిలో సుమారు 95 శాతం నీటితో పాటు పొటాషియం, సోడియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి చెమట ద్వారా కోల్పోయిన ద్రవాలను భర్తీ చేయడానికి సహాయపడతాయి. అయితే, అతిగా తాగడం వల్ల రక్తంలో పొటాషియం స్థాయిలు విపరీతంగా పెరిగి 'హైపర్‌కలేమియా' అనే పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల కండరాల బలహీనత, గుండె కొట్టుకోవడంలో వేగం తగ్గడం లేదా పెరగడం వంటి అసమానతలు తలెత్తుతాయి. తీవ్రమైన సందర్భాల్లో ఇది గుండెపోటుకు కూడా దారితీయవచ్చు. అందుకే కొబ్బరి నీటిని మితంగా తీసుకోవడం ప్రాణావసరం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, సాధారణ మంచి నీరే ప్రాథమిక హైడ్రేషన్ మూలంగా ఉండాలి తప్ప, కేవలం ఎలక్ట్రోలైట్ పానీయాలపైనే ఆధారపడకూడదు. అయితే, సహజ సిద్ధమైనది కదా అని అమితంగా కొబ్బరి నీరు తాగడం వల్ల ఊహించని ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరానికి అవసరమైన పోషకాలను కూడా మోతాదుకు మించి తీసుకుంటే అది విషంతో సమానమవుతుంది. కొబ్బరి నీటిలో ఉండే ఫర్మెంటబుల్ కార్బోహైడ్రేట్లు ఎక్కువగా తీసుకోవడం వల్ల జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం పడుతుంది. దీనివల్ల విరేచనాలు, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. కొన్నిసార్లు ఇది సహజ విసర్జన కారకంగా పనిచేసి డీహైడ్రేషన్ ను తగ్గించడానికి బదులు మరింత పెంచుతుంది. అలాగే శరీరంలో పొటాషియం పెరిగి సోడియం తగ్గడం వల్ల తలనొప్పి, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా రక్తపోటు (బిపి) కోసం మందులు వాడేవారిలో ఇది రక్తపోటును అకస్మాత్తుగా తగ్గించి ప్రమాదకరంగా మారుతుంది. ఏది తిన్నా, తాగినా శరీరంలోని సహజ సమతుల్యత దెబ్బతినకుండా చూసుకోవడమే అసలైన ఆరోగ్యం. అందరికీ కొబ్బరి నీరు ఒకేలా పని చేయదు. ముఖ్యంగా కిడ్నీ సమస్యలు ఉన్నవారు ఎంతో జాగ్రత్తగా ఉండాలి. మూత్రపిండాలు సరిగ్గా పనిచేయనప్పుడు శరీరంలోని అధిక పొటాషియాన్ని బయటకు పంపలేవు, ఇది ప్రాణాంతకంగా మారవచ్చు. అలాగే డయాబెటిస్ ఉన్నవారు, గుండె వ్యాధిగ్రస్తులు, చిన్నపిల్లలు ఇంకా వృద్ధులు వైద్యుల సలహా మేరకే దీనిని తీసుకోవాలి. తీవ్రమైన డీహైడ్రేషన్ లేదా వడదెబ్బ తగిలిన పరిస్థితుల్లో కొబ్బరి నీటి కంటే ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ మాత్రమే సమర్థవంతంగా పనిచేస్తుంది. కేవలం నేచురల్ డ్రింక్ అనే ముద్రతో దీనిని లీటర్ల కొద్దీ తాగడం వల్ల ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువ. సాధారణంగా ఆరోగ్యవంతులు రోజుకు ఒకటి లేదా రెండు గ్లాసుల కొబ్బరి నీరు తాగడం సురక్షితమని నిపుణులు సూచిస్తున్నారు. ఎండలో తిరిగినప్పుడు లేదా వ్యాయామం చేసినప్పుడు కలిగే అలసటను ఇది తక్షణమే తగ్గిస్తుంది. అయితే, తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో తాగకుండా గమనించుకోవాలి. వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను బట్టి మోతాదును నియంత్రించుకోవడం ఉత్తమం. మితంగా తీసుకుంటే కొబ్బరి నీరు నిజంగానే ఒక అద్భుతమైన వేసవి పానీయం. సరైన అవగాహనతో, సమతుల్యత పాటిస్తూ ఈ వేసవిని ఆరోగ్యంగా గడపండి.

# చక్కని ఆరోగ్యం

## కడుపుబ్బరం.. తగ్గాలంటే..!

కొన్ని రకాల పదార్థాలు తీసుకున్నప్పుడు కడుపుబ్బరంగా అనిపిస్తుంది. చాలా అసౌకర్యంగా ఉంటుంది. మలబద్ధకం, గ్యాస్ట్రిక్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నప్పుడు, కొన్నిసార్లు నెలసరి సమయంలో కూడా ఇలా అనిపించడం సహజం. అయితే కొన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందచ్చంటున్నారు నిపుణులు. తక్కువ ఆహారం ఎక్కువసార్లు తినడం వల్ల కడుపుబ్బరం రాకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు నిపుణులు. శరీరంలో సోడియం స్థాయులు పెరిగినా, డీహైడ్రేషన్‌కి గురైనా, టీ–కాఫీలు ఎక్కువగా తాగినా కడుపుబ్బరం బారిన పడే అవకాశాలెక్కువట. కాబట్టి తగినన్ని నీళ్లు తాగడం (గోరువెచ్చటి నీళ్లైతే మరీ మంచిది), వంటకాల్లో ఉప్పు తగ్గించడం మంచిదంటున్నారు నిపుణులు. కొన్ని రకాల శీతల పానీయాలు తాగినప్పుడు కూడా కడుపు ఉబ్బరానికి గురవుతుంది. కాబట్టి వీటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఒకవేళ తాగాలనిపిస్తే మితంగా తీసుకోవాలంటున్నారు. కొంతమంది పాస్తా, వైట్ బ్రెడ్ వంటివి



తీసుకున్నప్పుడు కూడా కడుపుబ్బరానికి గురవుతుంటారు. కాబట్టి ఈ పదార్థాల్ని మితంగా తీసుకోవడం మంచిది అని సూచిస్తున్నారు నిపుణులు. స్మూతీస్, పండ్ల రసాలు తాగేటప్పుడు స్ట్రా ఉపయోగించకుండా.. నేరుగా గ్లాస్‌తోనే తాగడం మంచిదంటున్నారు నిపుణులు. తద్వారా గాలి కడుపులోకి చేరదు.. ఫలితంగా ఉబ్బరం రాకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు. కడుపుబ్బరం నుంచి ఉపశమనం పొందడానికి ఈ చిట్కాలు కొంతవరకు ఉపయోగిస్తాయి. అయితే ఈ సమస్య ఎప్పుడో ఒకసారి కాకుండా పదే పదే తలెత్తితే మాత్రం అశ్రద్ధ చేయకుండా డాక్టర్‌ని సంప్రదించడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. తద్వారా ఇతర అనారోగ్యాల బారిన పడే ప్రమాదం తప్పుతుందంటున్నారు.

## పచ్చిఉల్లితో లెక్కలేనన్ని లాభాలు..



ఆహారంలో ఉల్లిపాయలను చేర్చుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఉల్లిపాయల వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కిచెన్‌లో ఏ వంట చేయాలన్నా ఉల్లిపాయలు తప్పక అవసరం అవుతాయి. పోపులో ఉల్లిపాయ లేకపోతే ఆ కూర రుచిగా ఉండదు. కానీ ఈ ఉల్లిపాయ ఉపయోగం కేవలం వంటల రుచిని పెంచడానికి మాత్రమే పరిమితం కాదు.. ఆహారంలో ఉల్లిపాయలను చేర్చుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఉల్లిపాయల వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కిచెన్‌లో ఏ వంట చేయాలన్నా ఉల్లిపాయలు తప్పక అవసరం అవుతాయి. పోపులో ఉల్లిపాయ లేకపోతే ఆ కూర రుచిగా ఉండదు. కానీ ఈ ఉల్లిపాయ ఉపయోగం కేవలం వంటల రుచిని పెంచడానికి మాత్రమే పరిమితం కాదు. ఎండు ఉల్లిపాయని రోజూ గ్రాము చొప్పున తీసుకుంటే ఎముకల్లో ఖనిజ సాంద్రత పెరుగుతుంది. గొంతునొప్పి ఉంటే ఉల్లిపాయలో బెల్లం కలిపి తింటే ఉపశమనం కలుగుతుంది. జీర్ణ సమస్యలు ఉన్నవాళ్లు నాలుగు టీస్పూన్ల ఉల్లిరసంలో చిటికెడు ఇంగువ, నల్లఉప్పు కలిపి రోజుకి రెండుమూడుసార్లు మూడునెలల పాటు తాగితే నులిపురుగుల బాధ ఉండదనీ చెబుతారు గృహవైద్య నిపుణులు. తెల్ల ఉల్లిపాయ ముక్కల్ని నీళ్లలో వేసి మరిగించి తాగితే మూత్రంలో మంట తగ్గడంతోపాటు మూత్రపిండాలూ ఆరోగ్యంగా ఉంటాయి. కలరా వ్యాధితో బాధపడే రోగికి ఉల్లిరసాన్ని తరచూ పట్టిస్తే మంచిదట. పచ్చి ఉల్లిపాయని తింటే నెలసరి సమస్యలూ తగ్గుతాయి. ఉల్లిపాయలో విటమిన్ సి ఉంటుంది. ఉల్లిపాయలో విటమిన్ బి6 కూడా ఉంటుంది. అందుకే ఆహారంలో ఉల్లిపాయలను తప్పక చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఉల్లిపాయలో వివిధ రకాలు ఖనిజాలు కూడా ఉంటాయి. ఉల్లిలో యాంటీఆక్సిడెంట్లు, సల్ఫర్, పొటాషియం, ఫైబర్ కూడా అధికంగా ఉంటాయి. అందుకే ఉల్లిపాయలను ఆహారంలో చాలా ముఖ్యమైన భాగంగా పరిగణిస్తారు. ఆహారంలో ఉల్లిపాయలు ఉండటం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఉల్లి రక్తపోటును అదుపులోనూ ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. ఉల్లిపాయలు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఉల్లిలో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఉల్లిపాయలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా సహాయపడతాయి. కానీ ఉల్లిన ఎల్లప్పుడు ఆహారంలో మితంగానే తీసుకోవాలి.

## ఎండల్లో.. డీహైడ్రేషన్‌కి గురి కాకుండా..!



వేసవిలో అధిక వేడికి శరీరంలోని శక్తి ఇట్టే ఆవిరైపోతుంది. దాంతో డీహైడ్రేషన్‌కు గురవుతుంటాం. ఇలా జరగకుండా ఉండడం కోసం చాలామంది వివిధ జ్యూస్‌లు తాగుతుంటారు. ఈ క్రమంలో శరీరంలో తగినంత నీటి శాతం ఉండేలా చేయడమే కాకుండా, వ్యాధినిరోధక శక్తిని సైతం పెంచే పుదీనా షర్బత్‌ని ప్రయత్నించవచ్చంటున్నారు నిపుణులు.

కావాల్సిన పదార్థాలు.. పుదీనా ఆకులు – ఒక కప్పు నిమ్మకాయ రసం, తేనె – తగినంత, వేయించిన జీలకర్ర పొడి – 1/2 టేబుల్ స్పూన్

పైన పేర్కొన్న పదార్థాలన్నీ కలిపి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే దీనికి నీటిని చేర్చుతూ పలుచటి మిశ్రమంలా చేసుకోవాలి. ఇప్పుడు దీన్ని గాజు గ్లాసుల్లోకి తీసుకొని ఐస్ ముక్కల్ని చేర్చుకుంటే సరి! ఇలా చిటికెలో చల్లటి నిమ్మ–పుదీనా షర్బత్ రడీ అవుతుంది. ఈ షర్బత్‌లో వాడే నిమ్మ, పుదీనా ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇక తేనె రుచికే కాదు.. ఆరోగ్యాన్ని అందించడంలోనూ మిన్నే! ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు బీపీని అదుపు చేయడానికి, గుండె ఆరోగ్యానికి ఎంతో అవసరం. జీలకర్ర జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి అజీర్తి వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.

## ఎర్రఅరటి పండ్లు ఎప్పుడైనా తిన్నారా?

శరీరానికి తక్షణ శక్తిని ఇవ్వడమే కాకుండా, తీపి తినాలనే కోరికను తగ్గించడంలో కూడా అరటిపండు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇప్పటివరకు మనం పసుపు రంగు అరటి పండ్లు లేదా పచ్చి అరటిపండ్లు తిని ఉంటాం. కానీ ఎర్ర అరటి పండ్లు ఎప్పుడైనా తిన్నారా?



అరటిపండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరానికి తక్షణ శక్తిని ఇవ్వడమే కాకుండా, తీపి తినాలనే కోరికను తగ్గించడంలో కూడా అరటిపండు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇప్పటివరకు మనం పసుపు రంగు అరటి పండ్లు లేదా పచ్చి అరటి పండ్లు తిని ఉంటాం. కానీ ఎర్ర అరటిపండ్లు ఎప్పుడైనా తిన్నారా? ఇవి కూడా ఎక్కువ పోషకమైనవని నిపుణులు చెబుతున్నారు. ఎర్ర అరటిపండ్లను ప్రధానంగా ఆస్ట్రేలియా, వెస్ట్ ఇండీస్, మెక్సికో, యునైటెడ్ స్టేట్స్ దేశాల్లో పండిస్తారు. అయితే ఇప్పుడు వీటి సాగు భారతదేశంలో కూడా ప్రారంభమైంది. దీంతో క్రమంగా అన్ని మార్కెట్లలోకి అందుబాటులోకి వస్తున్నాయి. ఎర్ర అరటిపండ్లలో కెరోటినాయిడ్లు, విటమిన్ సి, ఆంథోసయనిన్‌ల వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ మూలకాలు శరీరంలోని కణాల నష్టం నుండి కాపాడి, ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఎర్ర అరటిపండ్లలో విటమిన్ ఎ, కెరోటినాయిడ్లు అధికంగా ఉండటం వల్ల అవి కంటి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల దృష్టి మెరుగుపడుతుంది. ఈ అరటిపండ్లలో మెగ్నీషియం, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. దీనివల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. ఇది జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది. మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇది పేగులలో వాపును తగ్గించడం ద్వారా జీర్ణ వ్యవస్థను బలపరుస్తుంది. ఎర్ర అరటిపండ్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటిలో ఉండే విటమిన్ సి, బీటా–కెరోటిన్ శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి కాపాడతాయి.

## ఇలా స్నానం చేస్తే అలసట మాయం!

వేసవిలో ఉక్కపోత, చెమట.. కారణంగా రోజు ముగిసే సరికి తీవ్రంగా అలసిపోతుంటాం. దీన్ని దూరం చేసుకొని తిరిగి ఉత్సాహంగా ఉండాలంటే స్నానం చేసేటప్పుడు కొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు నిపుణులు. ఒక కప్పులో పచ్చిపాలు, కొద్దిగా తేనె తీసుకొని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని స్నానం చేసే నీటిలో కలుపుకోవాలి. కావాలనుకుంటే కొన్ని తాజా గులాబీ రేకల్ని కూడా ఈ నీటికి జత చేయచ్చు. ఈ నీటితో స్నానం చేయడం వల్ల చర్మం తిరిగి తాజాగా మారడంతో పాటు, ప్రకాశవంతంగా మారుతుందంటున్నారు నిపుణులు.

సీ సాల్ట్, బేకింగ్ సోడా కొద్దికొద్దిగా తీసుకొని స్నానం చేసే నీటిలో వేసి బాగా కలపాలి. ఈ నీటితో స్నానం చేయడం వల్ల చర్మం తిరిగి తాజాగా మారుతుందట.

కీరాదోస గుజ్జుతో.. ముందుగా కీరాదోస తొక్క చెక్కేసి ముక్కలుగా కోసుకోవాలి. వాటిని మిక్సీలో వేసి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. దీనిని ఒక మెత్తని వస్త్రంలో వేసి దాని నుంచి వచ్చే రసాన్ని స్నానానికి సిద్ధం చేసుకున్న బకెట్ నీళ్లలో పిండుకోవాలి. తర్వాత ఒక మగ్గు నీళ్లు తీసుకొని అందులో రెండు కప్పుల ఎప్సం సాల్ట్, పెప్పర్‌మింట్ టీ బ్యాగ్స్ వేసి బాగా మరిగించాలి. ఆ నీళ్లు సగం అయ్యే వరకు మరిగించి వాటిని కూడా బకెట్ నీటిలో కలుపుకోవాలి. ఈ నీటితో స్నానం చేస్తే అలసిన చర్మం తిరిగి తాజాగా మారడమే కాదు.. కొత్త ఉత్సాహం వస్తుందట. ఆసక్తి ఉన్నవారు నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్‌ను కూడా కలుపుకోవచ్చు అంటున్నారు నిపుణులు. వృత్తి ఉద్యోగాల రీత్యా రోజూ కుదరని పక్షంలో కనీసం వీలైనప్పుడైనా ఇలా చేయడం



మంచిదని సూచిస్తున్నారు. ఐదారు బ్లాక్ లేదా గ్రీన్ టీ బ్యాగ్స్‌ను లీటర్ నీటిలో వేసి ఆ నీళ్లు సగం అయ్యేంత వరకు మరిగించాలి. ఈ మిశ్రమాన్ని కూడా స్నానం చేసే నీళ్లలో కలుపుకోవచ్చు.

రోజ్ ఆయిల్, ఓట్స్, వివిధ రకాల ఎసెన్షియల్ ఆయిల్స్, బాత్ సాల్ట్స్.. మొదలైనవి స్నానం చేసే నీటిలో కలుపుకొని కూడా ఎండ కారణంగా అలసిన చర్మానికి తిరిగి సాంత్వన చేకూర్చచ్చు. ఈ చిట్కాలతో పాటు తగినన్ని నీళ్లు తాగడం, విశ్రాంతి తీసుకోవడంతో పాటు చర్మ సంరక్షణ జాగ్రత్తలు పాటించడం అవసరమని చెబుతున్నారు నిపుణులు.

# ఆహారపు అలవాట్లు ఆరోగ్యాన్ని శాసిస్తాయా!

ఆధునిక జీవనశైలిలో ఫాస్ట్ ఫుడ్ సంస్కృతి పెరిగిపోయిన తర్వాత రకరకాల ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యాన్ని శాసిస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఒక హాట్ డాగ్ తింటే మనిషి ఆయుష్షు 36 నిమిషాలు తగ్గుతుందనే వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా చక్కర్లు కొడుతోంది. వినడానికి ఇది కొంచెం ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ మిచిగాన్ విశ్వవిద్యాలయ పరిశోధకులు చేసిన ఒక లోతైన అధ్యయనం ఈ సంచలన విషయాలను వెల్లడించింది. మన నోటికి రుచిగా అనిపించే జంక్?ఫుడ్? మన శరీరంలోని అంతర్గత వ్యవస్థను ఎలా దెబ్బతీస్తాయో తాజా పరిశోధన స్పష్టం చేస్తోంది. కేవలం భయపుట్టించడం కోసమే కాకుండా మనం తీసుకునే ఆహారం పట్ల అవగాహన పెంచడానికి ఈ గణాంకాలు ఎంతగానో తోడ్పడతాయి. నేచర్ ఫుడ్ పత్రికలో ప్రచురితమైన ఈ పరిశోధన ప్రకారం హాట్ డాగ్స్, బేకన్ ఇంకా సాసేజ్ వంటి ప్రాసెస్ చేసిన మాంసాలు ఆరోగ్యానికి అత్యంత హానికరమని తేలింది. వీటి తయారీలో రుచి కోసం ఇంకా ఎక్కువ కాలం నిల్వ ఉండటం కోసం సోడియం అంటే ఉప్పును, రకరకాల కొవ్వులను ఇంకా కొన్ని రకాల రసాయనాలను అధిక మొత్తంలో ఉపయోగిస్తారు. ఇవి రక్తపోటును పెంచడమే కాకుండా మధుమేహం గుండె జబ్బులు, క్యాన్సర్ ఇంకా వంటి ప్రాణాంతక వ్యాధుల ముప్పును వేగవంతం చేస్తాయి. ఒక హాట్ డాగ్ తిన్నప్పుడు శరీరానికి జరిగే నష్టాన్ని నిమిషాల్లో లెక్కిస్తే అది 36 నిమిషాల ఆయుష్షుతో సమానమని పరిశోధకులు అంచనా వేశారు. అంటే మనం తీసుకునే ప్రతి ఒక్క జంక్ ఫుడ్ ఐటమ్ మన జీవిత కాలాన్ని కొంచెం కొంచెంగా హరిస్తోందని దీని అర్థం. 36 నిమిషాలు అనేది వినడానికి భయంకరంగా ఉన్నప్పటికీ అప్పుడప్పుడు ఒక హాట్ డాగ్ తిన్నంత మాత్రాన ఆయుష్షు తగ్గిపోదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కానీ ఇలాంటి ప్రాసెస్ చేసిన ఆహారాలు తినడం అలవాటుగా మారితే మాత్రం దీర్ఘకాలంలో కోలుకోలేని నష్టం జరుగుతుంది. ఒకవేళ హాట్ డాగ్ వంటి ఆహారం తీసుకున్నప్పుడు దానితో పాటు పండ్లు ఇంకా ఆకుకూరలు వంటి పీచు పదార్థం ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే కొంతవరకు ఆ ప్రభావాన్ని తగ్గించవచ్చు. పీచు పదార్థం శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. మనంప్రతిరోజూ తీసుకునే ఆహారంలో పోషకాలు సమృద్ధిగా ఉండేలా చూసుకోవడమే ఆరోగ్యకరమైన జీవితానికి అసలైన రహస్యం. ఈ అధ్యయనం మనల్ని భయపెట్టడానికి కాదు కానీ మన ప్లేట్ లో మనం ఏం వేసుకుంటున్నామో గమనించమని గుర్తు చేస్తోంది. కేవలం ఒక్క పూట భోజనం కంటే మనం నిరంతరం పాటించే ఆహారపు అలవాట్లే మన ఆయుష్షును నిర్ణయిస్తాయి. ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉంటూ ప్రకృతి సిద్ధంగా లభించే కూరగాయలు ఇంకా పండ్లకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల కోల్పోయిన ఆయుష్షును మళ్ళీ తిరిగి పొందవచ్చు. ఆరోగ్యం అనేది మనం తీసుకునే నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుంది కాబట్టి రుచి కంటే ఆరోగ్యానికే మొదటి స్థానం ఇవ్వాలి. సోషల్ మీడియాలో వచ్చే ఇటువంటి వార్తలను చూసి కంగారు పడకుండా మన జీవనశైలిని మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెట్టాలి. అప్పుడే మనం నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించగలం. మన ప్రాణం మన చేతుల్లోనే ఉందనే సత్యాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలి.



## ఏ నూనె ఆరోగ్యానికి మంచిది?

మన వంటకాల్లో నూనె వాడకం రుచిని పెంచినప్పటికీ, అది మోతాదు మించితే ఆరోగ్యానికి ముప్పుగా మారుతుంది. ఐసీఎంఆర్ మార్గదర్శకాల ప్రకారం ఒక వ్యక్తి రోజుకు 20 మిల్లీలీటర్లకు మించి నూనె వాడకూడదు. ముఖ్యంగా మరిగించిన నూనెను పదే పదే వాడటం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రిఫైన్డ్ నూనెల కంటే గానుగ నూనెలు శ్రేయస్కరమని, విభిన్న రకాల నూనెలను మారుస్తూ వాడటం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వారు సూచిస్తున్నారు. సరైన మోతాదు, నాణ్యమైన నూనె ఎంపికే ఆరోగ్యానికి రక్షణ కవచం. మన భారతీయ వంటకాల్లో నూనె అనేది విడదీయలేని భాగం. ఉదయం టిఫిన్ నుండి రాత్రి భోజనం వరకు ప్రతి దశలోనూ నూనెను విరివిగా ఉపయోగిస్తాం. అయితే, రుచి కోసం మనం వాడుతున్న అధిక నూనె మన ప్రాణాల దకు తెచ్చే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మారుతున్న జీవనశైలి కారణంగా దేశంలో ఒక్కో వ్యక్తి ఏడాదికి సగటున 23.5 లీటర్ల నూనెను వాడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఐసీఎంఆర్ మార్గదర్శకాలు భారతీయ వైద్య పరిశోధనా మండలి ప్రకారం, ఒక ఆరోగ్యవంతుడైన వ్యక్తి రోజుకు 20 మిల్లీలీటర్లకు మించి నూనె వాడకూడదు. అంటే దాదాపు నాలుగు టేబుల్ స్పూన్లు మాత్రమే. ఒకవేళ కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటే, నెలకు నూనె వినియోగం గరిష్ఠంగా 4 లీటర్లకు మించకుండా చూసుకోవాలి. నూనె పూర్తిగా మానేయడం కూడా మంచిది కాదు,



ఎందుకంటే విటమిన్ ఎ, డి, ఇ, కె వంటి పోషకాలను శరీరం గ్రహించాలన్నా, శారీరక శ్రమకు అవసరమైన శక్తి లభించాలన్నా సరైన మోతాదులో కొవ్వు అవసరం. కానీ, మోతాదు మించితే మాత్రం రక్తనాళాల్లో పూడికలు, ఊబకాయం, అధిక రక్తపోటు వంటి గుండె జబ్బులకు దారి తీస్తుంది. మరిగించిన నూనె మళ్లీ వాడటం ప్రాణాంతకమా? మనం చేసే అతిపెద్ద తప్పు ఏమిటంటే.. ఒకసారి డీప్ ఫ్రై చేసిన నూనెను మళ్లీ మళ్లీ వేడి చేసి వాడటం. ఇలా పదే పదే మరిగించిన నూనెలో విషపూరిత రసాయనాలు ఏర్పడతాయి. ఇది కాలేయం దెబ్బతినడానికి క్యాన్సర్ వంటి వ్యాధుల ముప్పు పెరగడానికి కారణమవుతుందని ప్రముఖ పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు. నూనె రంగు మారినా, జిగురుగా తయారైనా లేదా దుర్వాసన వచ్చినా దానిని వెంటనే పారేయడం ఉత్తమం. వేడి చేసినప్పుడు పొగ వస్తున్న నూనెను వాడటం వల్ల శరీరంలో ఆక్సీకరణ ప్రక్రియ పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. రిఫైన్డ్ ఆయిల్ వర్సెస్ కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్.. ఏది మేలు? నూనె నాణ్యత విషయంలో కోల్డ్ ప్రెస్డ్ (గానుగ) నూనెలు అత్యుత్తమమని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే వీటిలో రసాయనాలు ఉండవు, సహజ సిద్ధమైన యాంటీ ఆక్సిడెంట్లు, ఒమేగా–3 కొవ్వు ఆమ్లాలు అలాగే ఉంటాయి. రిఫైన్డ్ ఆయిల్ తయారీలో గింజలను అధిక వేడికి గురి చేయడం వల్ల అందులోని పోషక విలువలు తగ్గిపోతాయి.

## ఈ సంకేతాలను నిర్లక్ష్యం చేయకండి!



రక్తపోటు అకస్మాత్తుగా 200 దాటితే అది ప్రాణాంతకమైన 'హైపర్‌టెన్సివ్ క్రైసిస్' కావచ్చు. ఈ స్థితిలో గుండె, మెదడు, మూత్రపిండాలు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. సాధారణంగా రక్తపోటు 120/80 ఎఎ ఉంటే దానిని ఆరోగ్యకరమైన స్థాయిగా పరిగణిస్తారు. కానీ ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, ఒత్తిడి కారణంగా చాలా మందిలో బీపీ స్థాయిలు అదుపు తప్పుతున్నాయి. ఒకవేళ రక్తపోటు అకస్మాత్తుగా 200 దాటితే, వైద్య పరిభాషలో దీనిని 'హైపర్‌టెన్సివ్ క్రైసిస్' అని పిలుస్తారు. ఇది అత్యంత ప్రమాదకరమైన స్థితి. ఈ సమయంలో శరీరంలోని కీలక అవయవాలైన గుండె, మెదడు, మూత్రపిండాలకు తక్షణమే నష్టం జరిగే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మెదడు గుండెపై తీవ్ర ప్రభావం అధిక రక్తపోటు నేరుగా మెదడులోని రక్తనాళాలపై ఒత్తిడిని పెంచుతుంది. బీపీ 200 దాటినప్పుడు మెదడులోని సున్నితమైన రక్తనాళాలు చిట్లిపోయే ప్రమాదం ఉంది, ఇది తక్షణమే పక్షవాతానికి దారితీస్తుంది. బాధితులు ఈ సమయంలో తీవ్రమైన తలనొప్పి, కళ్ళు తిరగడం, దృష్టి మసకబారడం లేదా స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలను ఎదుర్కొంటారు. అదేవిధంగా, రక్తాన్ని పంప్ చేయడానికి గుండెపై విపరీతమైన భారం పడుతుంది. ఇది గుండె కండరాలను బలహీనపరిచి, అకస్మాత్తుగా గుండె పోటు వచ్చేలా చేస్తుంది. సకాలంలో స్పందించకపోతే ఈ నష్టం శాశ్వతంగా మిగిలిపోయే అవకాశం ఉంది. అవయవాల వైఫల్యం.. అధిక రక్తపోటు కేవలం గుండె, మెదడుకే పరిమితం కాదు. ఇది మూత్ర పిండాలలోని చిన్న రక్తనాళాలను దెబ్బతీస్తుంది, దీనివల్ల కిడ్నీలు ఫిల్ట్రేషన్ పక్రియను నిలిపివేసి మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తాయి. అలాగే కళ్ళలోని నరాలు దెబ్బతినడం వల్ల అకస్మాత్తుగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. అందుకే అధిక రక్తపోటును 'సైలెంట్ కిల్లర్' అని పిలుస్తారు. బయటకు ఎలాంటి తీవ్రమైన లక్షణాలు కనిపించకపోయినా, లోపల అవయవాలు క్షీణిస్తూ ఉండవచ్చు. ముఖ్యంగా బీపీ 200 దాటినప్పుడు శరీరం ఇచ్చే ప్రతి హెచ్చరికను గమనించడం ముఖ్యం. అత్యవసర సమ యంలో ఏం చేయాలి? ఒకవేళ ఇంట్లో ఎవరికైనా రక్తపోటు 200 లేదా అంత కంటే ఎక్కువ నమోదైతే, వెంటనే సపంలోని ఆసుపత్రికి తరలించాలి. సొంతంగా మందు లు వేసుకోవడం లేదా ఇంటి చిట్కాలు పాటించడం వంటి పొరపాట్లు అస్సలు చేయవద్దు. బాధితుడిని ప్రశాంతంగా ఉంచడానికి ప్రయత్నించండి ఎక్కువ కదలికలు లేకుండా చూడండి.

# వృదయం సినిమా

MOVIE TIME!

## హృదయాన్ని హత్తుకునే 'బ్యాండ్ మేళం'

వైవిధ్యమైన కంటెంట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోన్న టాప్ ఓటీటీ మాధ్యమం జీ5 త్వరలోనే మరో క్రేజీ మూవీతో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమైంది. ఆ సినిమాయే 'బ్యాండ్ మేళం'. ఏప్రిల్ 24 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది. కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై కావ్య కోన, శ్రావ్య కోన నిర్మించిన ఈ చిత్రానికి సతీష్ జవ్వాజి దర్శకుడు. కోర్ట్ చిత్రంతో మెప్పించిన హర్ష్ రోషన్, శ్రీదేవి అపల్ల జంట ఈ సినిమాలో హీరో హీరోయిన్లుగా నటించారు.




## నిఖిల్, భరత్ కృష్ణమాచారి, పిక్సెల్ స్టూడియో, రవి బస్రూర్ అత్యంత ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'స్వయంభూ' నుంచి అద్భుతమైన కనువిందు చేసే ఫస్ట్ సింగిల్ 'రా రా ధీవర' రిలీజ్



నిఖిల్ సిద్ధార్థ తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'స్వయంభూ'తో రాబోతున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో, పిక్సెల్ స్టూడియోస్ భువన్, శ్రీకర్‌ల నిర్మాణంలో, టాగోర్ మధు సమర్పణలో భారీ పీరియడ్ యాక్షన్ చిత్రంగా రూపొందుతోంది. ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ లో విడుదలైన ఫస్ట్ సింగిల్ 'రా రా ధీవర' అంచనాలను భారీగా పెంచింది. రవి బస్రూర్ సంగీతం అందించడంతో ఇప్పటికే భారీ అంచనాలు ఉండగా, ఆయన ఆ అంచనాలను మించి అదిరిపోయే సంగీతాన్ని అందించారు. పవర్ ఫుల్ డ్రమ్స్, ఆర్కెస్ట్రా లేయర్స్‌తో పాట ఒక యోధుడి నినాదంలా అనిపిస్తుంది. సంతోష్ వెంకీ వోకల్స్ పవర్‌ను మరింత పెంచగా, రామజోగయ్య శాస్త్రి సాహిత్యం ధైర్యం, సంకల్పం, యోధుని ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఈ పాటలో నిఖిల్ తన కెరీర్‌లోనే అత్యంత ఇంటెన్స్ అవతార్‌లో కనిపిస్తున్నారు. రఫ్ అండ్ టఫ్ లుక్, యుద్ధానికి సిద్ధమైన బాడీ లాంగ్వేజ్, ఖడ్గాలతో చేసే యాక్షన్ ఫైట్స్.. కఠిన సాధనను చూపిస్తున్నాయి. ఆయన చేసిన ట్రాన్స్‌ఫార్మేషన్ ప్రత్యేకంగా నిలుస్తోంది. హై ఎనర్జీ డ్యాన్స్ మూమెంట్స్‌తో కూడా ఆకట్టుకుంటారు. నభా నటేశ్ ఈ పాటలో కనిపిస్తూ విజువల్ మరింత ఆకర్షణ తెచ్చారు. సినిమా గ్రాండియర్ ప్రతి ఫ్రేమ్‌లో స్పష్టంగా కనిపిస్తుంది. కేకే సెంథిల్ కుమార్ అద్భుతమైన విజువల్స్‌తో భారీ సెట్లు, యుద్ధభూములు, యోధుల గుంపులను అద్భుతంగా చూపించారు. దర్శకుడు భరత్ కృష్ణమాచారి తన విజన్‌ను భారీ స్థాయిలో ప్రజెంట్ చేశారు. యాక్షన్ సన్నివేశాలు, స్టేజింగ్,యు స్క్రీన్‌పై కనిపించే ఎనర్జీ అన్నీ ప్రత్యేకంగా నిలుస్తాయి. విజే బిన్నీ మాస్టర్ కొరియోగ్రఫీ వార్ డ్యాన్స్ రిథమ్‌తో కలిపి 'రా రా ధీవర'ను ఒక గొప్ప వేడుకగా నిలుస్తోంది. ప్రొడక్షన్ డిజైనర్స్ ఎం. ప్రభాహరణ్, రవీంద్ర రూపొందించిన సెట్స్, పీరియడ్ డిటైలింగ్ సినిమాకు మరింత వైభవాన్ని తీసుకువచ్చాయి. ప్రతి అంశం కలిపి ఒక భారీ ప్రపంచాన్ని సృష్టించాయి. ఈ మ్యూజికల్ లాంచ్‌తో 'స్వయంభూ' సినిమా పై అంచనాలు మరింత పెరిగాయి. ఇప్పటికే టీజర్‌తో ఆసక్తిని రేకెత్తించిన ఈ చిత్రం, ఇప్పుడు ఈ పాటతో మరింత హైప్ క్రియేట్ చేసింది. 'స్వయంభూ' పాన్ ఇండియా స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది.

## జూన్ 26న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున సినిమా విడుదల

అఖిల్ అక్కినేని హీరోగా అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్ఎల్‌పి, సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్స్‌పై రూపొందుతోన్న చిత్రం 'లెనిన్' నుంచి సెకండ్ సాంగ్ 'ఎట్టా ఎట్టా' రిలీజ్ యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని లేటెస్ట్ మూవీ 'లెనిన్' శరవేగంగా రూపొందుతోంది. ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన తొలి సాంగ్ 'వారేవా వారేవా..'కు ప్రేక్షకుల నుంచి చాలా మంచి స్పందన వచ్చింది. తమన్ సంగీత సారథ్యంలో విడుదలైన ఈ సాంగ్‌తో మూవీ ప్రమోషన్స్ షురూ అయ్యాయి. తాజాగా ఈ సినిమా నుంచి 'ఎట్టా ఎట్టా..' అనే సాంగ్ రెండో పాటగా విడుదలైంది. చక్కటి మ్యూజిక్ ట్రాక్‌తో ఈ పాటకు సూపర్బ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ జోష్‌తో నిండిన డాన్స్ మెలోడీ క్యాచీ బీట్స్, ఎనర్జీతో మెప్పిస్తోంది. అఖిల్, భాగ్యశ్రీ బోర్సే మధ్య ఉండే కెమిస్ట్రీ ఈ పాటకు హైలైట్. అఖిల్ తన మాస్ స్టెప్స్‌తో అదరగొడుతుంటే, భాగ్యశ్రీ తన చార్మ్‌తో స్క్రీన్‌పై మెప్పిస్తోంది. ఈ ఇద్దరి జోడీని స్క్రీన్‌పై చూస్తుంటే చాలా ఎనర్జిటిక్‌గా ఉంది. తనదైన సిగ్నేచర్ హుక్స్, బీట్స్‌తో సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాస్ మెలోడీని అద్భుతంగా కంపోజ్ చేశారు. సింగర్ శ్రీకృష్ణతో కలిసి తమన్ ఈ పాటను పాడటం విశేషం. భాస్కరభట్ల ట్యూన్‌కు తగ్గట్టు చక్కటి సాహిత్యాన్ని అందించారు. ప్రతీ పదం వినసొంపుగా లోకల్ టచ్‌తో రొమాంటిక్ స్టైల్లో ఉన్నట్లు అనిపిస్తోంది. 'లెనిన్' సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా బలమైన భావోద్వేగాలు, ఆకట్టుకునే కథతో పూర్తి ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటోంది. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న ఈ చిత్రం జూన్ 26న థియేటర్లలో విడుదల కానుంది. ప్రేక్షకులకు మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేలా మేకర్స్ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్ఎల్‌పి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్' బ్యానర్స్‌పై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

**నటీనటులు:**

అఖిల్ అక్కినేని, భాగ్యశ్రీ బోర్సే తదితరులు

సాంకేతిక వర్గం:

రచన, దర్శకత్వం: మురళీ కిశోర్ అబ్బూరు

నిర్మాతలు: అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగ వంశీ

బ్యానర్స్: మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్ఎల్‌పి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్


సమర్పణ: అన్నపూర్ణ స్టూడియోస్

సంగీతం: తమన్

సినిమాటోగ్రఫీ: లియోన్ బ్రిట్టో

ఎడిటర్: నవీన్ నూలి

ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్ల



## తస్సాదియ్యా' విడుదల.. మే 15న మూవీ గ్రాండ్ రిలీజ్



సమంత యాక్షన్ కామెడీ ఫ్యామిలీ డ్రామా 'మా ఇంటి బంగారం' నుంచి ఫస్ట్ సింగిల్ 'తస్సాదియ్యా' విడుదల.. మే 15న మూవీ గ్రాండ్ రిలీజ్ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద సమంత, రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. సమంత హీరోయిన్‌గా నందినీ రెడ్డి తెరకెక్కించిన ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'మా ఇంటి బంగారం' టీజర్ ఇప్పటికే అందరిలోనూ బజ్‌ను క్రియేట్ చేసింది. ఇక తాజాగా ఈ సినిమా నుంచి అదిరిపోయే అప్డేట్‌ను వదిలారు. పెళ్లి వేడుకల్లో మార్మోగిపోయేలా ఈ ఫస్ట్ సింగిల్ 'తస్సాదియ్యా'ని మేకర్స్ రూపొందించారు. 'తస్సాదియ్యా' అంటూ సాగే ఈ పాటకు రెహమాన్ సాహిత్యాన్ని అందించగా.. చిన్మయి శ్రీపాద, పుణ్య సెల్వ ఆలపించారు. ఇక సంతోష్ నారాయణన్ బాణీ ఎంతో క్యాచీగా ఉంది. ఇక ఇందులో సమంత కనిపించిన తీరు, ఎనర్జిటిక్ స్టెప్పులు, క్లాసీ కొరియోగ్రఫీ అన్నీ కూడా పాటను విజువల్ ట్రీట్‌గా మార్చేసింది. 'ఓ బేబీ' తరువాత నందినీ రెడ్డి, సమంత కలిసి చేస్తున్న చిత్రం కావడంతో సహజంగానే ఆడియెన్స్‌లో అంచనాలు ఏర్పడతాయి. ఇక రాజ్ నిడిమోరు స్టోరీ, స్క్రీన్ ప్లేని అందిస్తుండటంతో మరింతగా హైప్ ఏర్పడింది. ఈ సినిమాలో దిగ్నాథ్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్ని పోషించారు. శ్రీ ముఖి, గౌతమి, ఆనంద్, లక్ష్మీ, శ్రీనివాస్ గవిరెడ్డి, మంజూష తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపిస్తారు. చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా ఫ్యామిలీ అంతా కలిసి చూసే చిత్రంగా 'మా ఇంటి బంగారం' రాబోతోంది. ఈ సినిమాని సమ్మర్ కానుకగా మే 15న విడుదల చేయబోతోన్నారు.

నటీనటులు : సమంత, దిగ్నాథ్, గుల్షన్ దేవయ్య, శ్రీ ముఖి, గౌతమి, ఆనంద్, లక్ష్మీ, శ్రీనివాస్ గవిరెడ్డి, మంజూష తదితరులు

సాంకేతిక బృందం

బ్యానర్ : ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్

నిర్మాతలు : సమంత, రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు

స్టోరీ, స్క్రీన్ ప్లే : రాజ్ నిడిమోరు, వసంత్ మరిన్‌గంటి, సీతా మీనన్

దర్శకత్వం : నందినీ రెడ్డి

కెమెరామెన్ : ఓం ప్రకాష్

సంగీతం : సంతోష్ నారాయణన్

యాక్షన్ : లీ విట్టేకర్, ఏజాజ్ గులాబ్

ఎడిటింగ్ : ధర్మేంద్ర కాకరాల

ప్రొడక్షన్ డిజైన్ : ఉల్లాస్ హైదుర్

పీఆర్వో : వంశీ కాకా

## ఏప్రిల్ 24న 'ఓ అందాల రాక్షసి' సినిమా రీ-రిలీజ్



మల్టీ టాలెంటెడ్ షెరాజ్ మెహదీ దర్శకత్వంలో తానే హీరోగా నటించిన చిత్రం 'ఓ అందాల రాక్షసి'. గతంలో విడుదలైన ఈ సినిమా హిట్ టాక్ తెచ్చుకుంది. ఇప్పుడు ప్రేక్షకుల అభ్యర్థన మేరకు ఈ చిత్రాన్ని ఏప్రిల్ 24న రీ-రిలీజ్ చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించి, అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా దర్శకుడు షెరాజ్ మెహదీ మాట్లాడుతూ, "అమ్మాయిలకు మోసాలు జరగకూడదనే ఉద్దేశంతో ఈ సబ్జెక్టు ఎంచుకున్నాను. ఈ సినిమా గ్లామర్‌పై ఆధారపడినది కాదు. మంచి కథా వస్తువుతో రూపొందిన వుమెన్ ఓరియెంటెడ్ చిత్రం. సమాజంలో అమాయక మహిళలు ఎలా మోసపోతున్నారో చూపించడంతో పాటు, అలాంటి మోసాలకు పాల్పడేవారికి తగిన శిక్ష తప్పదనే సందేశాన్ని కూడా అందిస్తున్నాం. గతంలో ఈ సినిమాను మిస్ అయిన వారు, మళ్లీ చూడాలనుకునే వారు రీ-రిలీజ్ సందర్భంగా థియేటర్లకు వచ్చి చూడాలని కోరుతున్నాను" అని తెలిపారు. ఈ చిత్రం కన్నడలో 'ఓ సుందర రాక్షసి' పేరుతో విడుదలై అక్కడ కూడా మంచి ఆదరణ పొందింది. చిత్రంలో విహాన్వి హెగాడే, కృతి వర్మ, నేహా దేశపాండే, తమ్మారెడ్డి భరద్వాజ్, సుమన్ తల్వార్, షెరాజ్ మెహదీ, నేహా దేశ్‌పాండే, అనంత్ బాబు, ప్రియా తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి షెరాజ్ మెహదీ సంగీతాన్ని కూడా అందించడం విశేషం. అమ్మాయిలపై వేధింపులు, అత్యాచారాలకు పాల్పడేవారికి ఎలాంటి శిక్షలు ఉండాలి? మహిళల జోలికి వస్తే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది? అనే సామాజిక అంశాల నేపథ్యంలో ఈ చిత్రాన్ని షెరాజ్ మెహదీ ప్రభావవంతంగా తెరకెక్కించారు. ఈ చిత్రంలో షెరాజ్ మెహదీ హీరోగా నటించగా, విహాన్వి హెగ్డే, కృతి వర్మలు హీరోయిన్లుగా నటించారు. స్కై ఈజ్ ది లిమిట్ బ్యానర్‌పై సురీందర్ కౌర్ నిర్మాతగా, తేజిందర్ కౌర్ సహ నిర్మాతగా, షేర్ సమర్పణలో ఈ చిత్రం నిర్మితమైంది.

**నటీనటులు:** షెరాజ్ మెహదీ, విహాన్వి హెగాడే, కృతి వర్మ, నేహా దేశపాండే, తమ్మారెడ్డి భరద్వాజ్, సుమన్ తల్వార్, అనంత్ బాబు, షెరాజ్ మెహదీ, విహాన్వి హెగ్డే, కృతి వర్మ, నేహా దేశ్‌పాండే, అనంత్ బాబు, ప్రియా తదితరులు.

## తండ్రి కొడుకుల ఎమోషన్స్ తో 'రిచ్ కిడ్' ఏప్రిల్ 23న థియేటర్స్ లో విడుదల !!!



శ్రీ మంజునాథ సినిమాస్ బ్యానర్ పై జి మంజునాద్ రెడ్డి నిర్మాతగా మరియు హీరోగా ఏప్రిల్ 23న ప్రేక్షకుల ముందుకు వస్తోన్న సినిమా రిచ్ కిడ్. షఫీ ఉల్లాహ్ , అనిల్ దేరంగుల దర్శకత్వంలో వస్తోన్న రిచ్ కిడ్ సినిమా ఒక ఫాదర్ అండ్ సన్ ఏమోషన్ కథాంశంతో రూపొందించబబింది, ఇదివరకు తండ్రి కొడుకుల మధ్య నడిచే కథలతో చాలా సినిమాలు వచ్చినా వాటికి భిన్నంగా సరికొత్త స్క్రీన్ ప్లే తో రిచ్ కిడ్ సినిమా రాబోతోంది, ఎమోషన్స్ తో పాటు హాస్యం, సంగీతం ఈ సినిమాలో హైలెట్ గా నిలుస్తాయి. అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ సినిమా అలరిస్తుంది, కుటుంబం మొత్తం కలిసి రిచ్ కిడ్ సినిమాను ఎంజాయ్ చేయవచ్చు, డైరెక్టర్స్ షఫీ ఉల్లాహ్ , అనిల్ దేరంగుల ఈ సినిమాను తీర్చిదిద్దిన విధానం గొప్పగా ఉంటుంది, నిర్మాత మంజునాథ్ రెడ్డి సినిమాను ఎక్కడ రాజీ పడకుండా గుడ్ ప్రొడక్షన్ వాల్యూస్ తో ఈ సినిమాను నిర్మించారు. హీరో గా మంజు హీరోయిన్ గా సుప్రియ మార్ల నటించిన ఈ సినిమాలో రాజశేఖర్ అనింగి, చెల్లి స్వప్న, సుమన్ శెట్టి, పింగ్ పాంగ్ సూర్య, బలగం సంజయ్, జబర్దస్త్ దుర్గా రావ్ తదితరులు నటించారు.

## 'పరమపద సోపానం' ట్రైలర్ ను లాంచ్ చేసిన యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో శ్రీవిష్ణు..ఏప్రిల్ 24న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల



వైవిధ్యమైన సినిమాలతో హీరోగా మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నారు అర్జున్ అంబటి. అతను హీరోగా తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'పరమపద సోపానం'. స్టార్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ శిష్యుడు నాగ శివ ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే అందిస్తూ దర్శకత్వం వహించారు. 'గణపర్తి శ్వేత' సమర్పణలో 'స్వయంభూ క్రియేషన్స్' బ్యానర్‌పై గణపర్తి నారాయణరావు ఈ చిత్రాన్ని నిర్మించారు. తేలప్రోలు ప్రసన్న మరో నిర్మాత కాగా... పులగం సుప్రియ కూడా సహ నిర్మాతగా వ్యవహరించారు. జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ ఈ చిత్రంలో కథా నాయికగా నటించింది. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించేలా ఒక గ్రిప్పింగ్ కథాంశంతో ఈ సినిమా రూపొందింది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఏప్రిల్ 24న థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. మాస్ మహారాజ్ రవితేజ 'ఈగల్' సినిమాతో తన మ్యూజిక్ పవర్‌ను చూపించిన దేవ్ జాండ్, ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఇప్పటికే విడుదలైన 'చిన్ని చిన్ని తప్పులేవో', 'భూమ్ భూమ్' వంటి పాటలకు యూట్యూబ్‌లో విశేష స్పందన లభించింది. టీజర్ కూడా ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచింది.విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్ర బృందం ప్రమోషన్స్ వేగవంతం చేసింది. ఈ సందర్భంగా ట్రైలర్ ని కూడా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. 'కింగ్ ఆఫ్ కంటెంట్' శ్రీవిష్ణు 'పరమపద సోపానం' ట్రైలర్ ను లాంచ్ చేశారు. అనంతరం శ్రీవిష్ణు మాట్లాడుతూ.. "ఇప్పుడే 'పరమపద సోపానం' ట్రైలర్ చూశాను. చాలా ఇంట్రెస్టింగ్ గా గ్రిప్పింగ్ గా ఉంది. మంచి థ్రిల్లర్ సినిమా చూడబోతున్నాం అనే ఎక్సయిట్మెంట్ క్రియేట్ చేసింది. అర్జున్ అంబటి ఈ సినిమాతో పెద్ద సక్సెస్ అందుకోవాలని ఆశిస్తున్నాను. దర్శకుడు నాగ శివ కూడా నాకు చాలా కాలం నుండి తెలుసు. టాలెంటెడ్ డైరెక్టర్, మంచి హార్డ్ వర్కర్. ఈ సినిమాతో ఆయన కూడా మంచి సక్సెస్ అందుకోవాలని ఆశిస్తున్నాను.'పరమపద సోపానం' సినిమాకి పనిచేసిన వారందరికీ నా బెస్ట్ విషెస్" అని చెప్పుకొచ్చారు. ఇక 'పరమపద సోపానం' ట్రైలర్ విషయానికి వస్తే.. ఆద్యంతం ఆసక్తిని రేకెత్తించేలా ఉంది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో పాటు ఓ సోషల్ ఎలిమెంట్ ను కూడా దర్శకుడు నాగ శివ ఈ సినిమాలో ప్రస్తావించబోతున్నట్టు స్పష్టమవుతుంది. హీరో అర్జున్ అంబటి కటౌట్ ని యాక్షన్ ఎపిసోడ్స్ కి వాడిన తీరు, రొమాంటిక్ సన్నివేశాలు, బీచ్ సీక్వెన్స్..లు వంటివి చూస్తుంటే తన గురువు పూరీ జగన్నాథ్ మార్కు 'మాస్ అండ్ క్లాస్' శైలిని దర్శకుడు నాగ శివ ఒంటబట్టించుకున్నారని స్పష్టమవుతోంది. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే విధంగా 'పరమపద సోపానం' ఏప్రిల్ 24కి ముస్తభవుతోంది అనే హోప్స్ ని కూడా ట్రైలర్ ఇచ్చింది అని చెప్పుకోవచ్చు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda,RTC X Roads, Hyderabad - 500020, Telangana.
Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.